అలుపెరగని పోరాటం... తనను తాను రక్షించుకుంటూ....
తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ఒకే కుటుంబం... ఒకే లక్ష్యం...
ఒకే గమ్యంతో... కరోనా బాధితుల ప్రాణాలు కాపాడుతున్న
ఫ్రంట్ లైన్ వారియర్స్‌కు
వందనం.. అభివందనం

# డాక్టర్స్ కు సెల్యూట్

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ADVT Feature

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

పేజీలు : 24 | జులై 01, 2026 | ప్రత్యేక అనుబంధం





# వైద్యానికి లోటు లేదు

## ప్రభుత్వ పరంగా అవగాహన సదస్సులు

- వానకాలం నేపథ్యంలో డ్రై డే కార్యక్రమాలు
- కొన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో సిబ్బంది కొరత
- నిబంధనలు పాటించని ఐవీఎఫ్ కేంద్రాలపై చర్యలు
- ల్యాబ్ ల ఫీజులు ఒకేలా ఉండేలా ప్రభుత్వం దష్టి
- ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



ఖమ్మం జిల్లాలో వైద్యానికి లోటు లేదని.. ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో కావాల్సినన్ని ఆసుపత్రులు, వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు పేర్కొన్నారు. వివిధ వ్యాధులు, నియంత్రణ చర్యలపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కస్తూరిబా విద్యాలయాలు, గురుకుల పాఠశాలలోని బాలికలకు మెన్సెస్ సమస్యలపై వివరిస్తున్నామన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ డీఎంహెచ్ వో 'నవతెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

తరవాయి 2 లో....

వర్షాకాలంలో...

# వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు

## - భద్రాద్రి కొత్తగూడెం డీఎంహెచ్ఓ డా.తుకారం రాథోడ్



**నవతెలంగాణ-పాల్వంచ**

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఎప్పటికప్పుడు వైద్యులను అప్రమత్తం చేస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మెరుగైన సేవలతో ప్రజల ఆదరాభిమానాలు చురగుఒటుందని అనేక విషయాల్లో వైద్య సౌకర్యాలు మెరుగైనట్లు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. డాక్టర్ల పనితీరుతో రాష్ట్రస్థాయిలో అవార్డులు వచ్చాయని చెప్పారు. వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్స్ డే జిల్లా వైద్య అధికారులు ప్రైవేట్ వైద్యులకు డాక్టర్స్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు.

తరవాయి 3 లో....

# మార్క్సిజం... మానవత్వం

## వైద్య సేవలో బీవీకే, సీపీఐ (ఎం) ఖమ్మం టూ టౌన్ కమిటీ

- వివిధ ట్రస్టులు, దాతల సహకారంతో వైద్యం
- రూ.100 కే నెలకు సరిపడా మందులు
- వేలాది మందికి లభిస్తున్న ఉచిత వైద్య సేవలు
- స్పెషలిస్ట్ డాక్టర్లతో జబ్బుల పై అవగాహన, టెస్ట్‌లు

" పోరాటానికి ప్రతీకగా నిలిచే మార్క్సిస్టులు నిరుపేదలకు ఆసరా అవుతున్నారు. వైద్య శిబిరాలు నిర్వహించి వేలాది మందికి కొండంత అండగా నిలుస్తున్నారు. ఖమ్మం జిల్లా మార్క్సిస్టు యోధులు డాక్టర్ యలమంచిలి రాధాకష్ణమూర్తి, బోడేపూడి వెంకటేశ్వరరావు, తమ్మినేని సుబ్బయ్య, నూతక్కి గంగాధర్, తదితరుల పేర్లతో నెలకొల్పిన ట్రస్టుల ఆధ్వర్యంలో చేపడుతున్న హెల్త్ క్యాంపులకు విశేష ఆదరణ లభిస్తుంది."

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

తరవాయి 4 లో....






# వైద్యానికి లోటు లేదు

**మొదటి తరవాయి..**

### ప్రభుత్వ రంగ వైద్యసేవలు

ఖమ్మం జిల్లాలో 26 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఐదు ప్రాథమికోన్నత ఆరోగ్య కేంద్రాలు, 224 సబ్ సెంటర్లు ( 161 ఆమ్ సెంటర్లు), మిగిలిన 63 కేంద్రాలను కూడా ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కేంద్రాలు (పల్లె దవఖానలు)గా మారుస్తున్నాం. కాకా 9 బస్తీ దవఖానాలు ఉన్నాయి. ప్రభుత్వపరంగా పల్లె, బస్తీ ప్రజల ఆరోగ్యాలను నిరంతరం వీటి ద్వారా పర్యవేక్షిస్తున్నాం.

### సీజనల్ వ్యాధులపై అవగాహన

సీజనల్ వ్యాధులపై నిరంతరం ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రస్తుతం వానాకాలం ప్రారంభమైన దష్ట్యా జూన్ నుంచి నవంబర్ వరకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్స్, మండల హెల్త్ ఆఫీసర్స్ ద్వారా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి మంగళ, శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని చేపడుతున్నాం. దోమల నివారణ, లార్వా తొలగింపు తదితర కార్యక్రమాలు చేపడుతున్నాం. దీనిలో భాగంగా వాడిపడవేసిన కొబ్బరి బోండాల తొలగింపు, టైర్లు, తరతర పాత వస్తువుల్లో నీరు నిల్వ ఉండకుండా చూడటం వంటి చర్యలు నిర్వహిస్తున్నాం. కొబ్బరి నూనే, యాంటి లార్వా మందులు, టీమాఫాస్, మెలాథియాన్ వంటి మందులను అందుబాటులో ఉంచాము. మురుగునీరు తొలగింపు కోసం ఎంపీడీవో, ఎంఈవో, తదితరులతో ఏర్పాటుచేసిన మండల టాస్కోఫర్స్ బందంతో కలిసి దోమలు, లార్వా నియంత్రణ చర్యలు చేపడుతున్నాం. జిల్లాస్థాయిలో కలెక్టర్ నేతత్వంలో ట్రాస్క్ ఫోర్స్ మీటింగ్ ఇప్పటికే పూర్తయింది. మండల స్థాయిలోనూ మీటింగ్ లు నిర్వహించాం. దీనిలో అంగన్ వాడీ, మెప్మా, ఐకేపీ సిబ్బంది సైతం భాగస్వాములు అవుతున్నారు.

### సిబ్బంది కొరత

కొన్ని ఆస్పత్రుల్లో సిబ్బంది కొరత ఉన్న మాట వాస్తవం. బస్తీ దవఖానాల్లో మూడు డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పోస్టులను నింపటం కోసం కూడా ఇప్పటికే ఆర్డర్స్ వచ్చాయి. త్వరలోనే నోటిఫికేషన్ ఇస్తాం. కొన్నిచోట్ల స్టాఫ్ నర్స్ పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. ఇంకా ఒకరిద్దరూ రిజైన్ చేసే అవకాశం ఉన్న దష్ట్యా... ఆ తర్వాత సంబంధిత పోస్టులు భర్తీ చేస్తాం.

### ప్రయివేటు ఆస్పత్రుల గురించి...

జిల్లాలో మొత్తం 582 ప్రైవేట్ హాస్పిటల్స్ ఉన్నాయి. వీటిలో 108 స్కాన్ సెంటర్స్ పోగా మిగిలినవి వైద్యశాలలు. ప్రైవేట్ హాస్పిటల్స్ స్థాపించేందుకు ముందు ప్రొవిజనల్ రిజిస్ట్రేషన్ కోసం అప్లై చేసుకోవాలి. ఈ క్రమంలో వారికి ఐదు సంవత్సరాల లీజ్ ఉందా.. లేదా?, అర్హత కలిగిన డాక్టర్లు ఉన్నారా? లేదా? బయో మెడికల్ వేస్టేజ్ నిర్వహణ సౌకర్యం, ల్యాబ్ సదుపాయం, టీఎస్ఎంసీ మెడికల్ కౌన్సెల్ లో ఎంట్రి, రిజిస్ట్రేషన్ వ్యాలిడిటీ ఉందా? లేదా? పరిశీలించి ఏడాది కాలానికి అనుమతి ఇస్తాం. ఆ ఏడాదిలోపు సంబంధిత ఆసుపత్రి యాజమాన్యం పర్మినెంట్ రిజిస్ట్రేషన్ కోసం అప్లై చేయాల్సి ఉంటుంది. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ప్రైవేట్ ఆస్పత్రులను కచ్చితంగా సీజ్ చేస్తాం. బయో మెడికల్ వేస్ట్ కచ్చితంగా మెయింటెన్ చేయాలి. మున్సిపల్ చెత్తలో కలిపి వేయటానికి వీల్లేదు. ఒకవేళ దీనిని ఎవరైనా ఉల్లంఘిస్తే పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చర్యలు తీసుకునే ప్రమాదం ఉంది.

### నిబంధనలు పాటించని సంతాన సాఫల్య కేంద్రాలపై చర్యలు

నిబంధనలు పాటించని సంతాన సాఫల్య కేంద్రాలపై చర్యలు తీసుకుంటాం. జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు కేవలం పర్యవేక్షణ అనుమతి మాత్రమే ఉంది. ఐవీఎఫ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వంటివి రాష్ట్రస్థాయి నుంచే జరుగుతాయి. ఖమ్మం లో అనుమతి ఉన్న సంతానసాఫల్య కేంద్రాలు కొన్ని మాత్రమే ఉన్నా ... కొన్ని అనుమతి లేకుండా బోర్డులు పెడుతున్నాయి. ప్రసూతి వైద్యశాలలు సైతం సంతాన సాఫల్య కేంద్రాలుగా బోర్డులు పెడుతుండడం సరికాదు. ఇటువంటి వాటిపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

### ఆస్పత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్ల ఫీజులపై...

ఆస్పత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్ల ఫీజుల నియంత్రణపై ప్రభుత్వం వైపు నుంచి వైద్య ఆరోగ్య శాఖకు ఎటువంటి స్పష్టమైన ఆదేశాలు లేవు. దీనివల్ల 'ఈ పరీక్షకు ఇంతే ఫీజు తీసుకోవాలి' అనే స్పష్టత లోపించింది. కాబట్టే ఒక్కో సెంటర్లో ఒక్కో తీరుగా ఫీజులు ఉంటున్నాయి. ఒకే పరీక్షకు భిన్నంగా ఫీజు ఉంది. ఎక్కడ ఏమి టెస్టులు చేస్తున్నారు? దానికి ఎంత ఛార్జ్ చేస్తున్నారో..! నాలుగు నెలల క్రితం హెల్త్ మినిస్టర్ డేటా తెప్పించుకున్నారు. కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకునే దిశగా సాగుతున్నారు. దానిని బట్టి భవిష్యత్తులో ఏమైనా నిర్ణయం వెల్లడవుతుందేమో చూడాలి.

# జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **మండల వైద్యురాలు వేముల స్రవంతి**

**నవతెలంగాణ-బోనకల్**



వర్షాకాల ప్రభావంతో దోమల ఉధృతి పెరిగి డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున ప్రజలు జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి వేముల స్రవంతి సూచించారు. మండల పరిధిలో శనివారం ఆమె మాట్లాడుతూ దోమలు నిల్వ నీటిలో, ఇంటి పరిసరాల్లో పేరుకుపోయిన పాత వస్తువులలో పెరిగి వ్యాధులను వ్యాప్తి చేస్తాయని తెలిపారు. పాడైన డబ్బాలు, టైర్లు, పాత్రల్లో నిల్వ నీరు ఉండకుండా చూసుకోవాలని సూచించారు. డెంగ్యూ జ్వరానికి సంబంధించి సాధారణంగా తీవ్రమైన ఒళ్లునొప్పులు, నీరసం, దద్దుర్లు వంటి లక్షణాలు కనిపిస్తాయని, కొన్ని సందర్భాల్లో రక్తనాళాలు ప్రభావితమై ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆమె తెలిపారు. చికిత్సను ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. చికెన్ గున్యా వ్యాధి 'ఏడిస్' దోమల ద్వారా వ్యాపిస్తుందని, ఈ దోమలు సంక్రమించిన వ్యక్తి నుండి ఆరోగ్యవంతులకు వ్యాధిని వ్యాప్తి చేస్తాయని చెప్పారు. చలిజ్వరం, తలనొప్పి, వాంతులు, కీళ్ల నొప్పులు, చర్మంపై దద్దుర్లు వంటి లక్షణాలు కనిపిస్తాయని వివరించారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నిల్వ నీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఈ వ్యాధులను నివారించవచ్చని ఆమె సూచించారు.












అనుదినం... జనస్వరం నవతెలంగాణ Advt Spl. Feature ప్రత్యేక అనుబంధం 01 బుధవారం, జూలై 2026




# వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు

మొదటి తరవాయి...

ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడం ప్రతి వైద్య అధికారి ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేసి ప్రజల ఆరోగ్య సూచికలను మెరుగుపరచేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. గర్భిణీలకు నాణ్యమైన గర్భధారణ పూర్వ సేవలు అందిస్తున్నామని, అధిక ప్రమాద గర్భిణీలను గుర్తించి నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. సాధారణ ప్రసవాల శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని చెప్పారు. మరిగిన ఫలితాలు కూడా వస్తున్నాయన్నారు. మాతృ మరణాలు, శిశు మరణాలు తగ్గించేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి జననం తర్వాత వెంటనే తల్లిపాలు ఇవ్వడాన్ని తో చేస్తున్నామన్నారు. రక్తహీనత నివారణకు చర్యలు చేపట్టామని, సికిల్ సెల్ అనీమియా స్క్రీనింగ్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ జీవనశైలి వ్యాధులు అయిన మధుమేహం, రక్తపోటు, ఊబకాయం నియంత్రణకు స్క్రీనింగ్ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. క్షయవ్యాధి కుష్ఠ వ్యాధి, డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధుల నివారణకు చర్యలు ఇప్పటికే చేపట్టామని ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించి దోమల నివారణ చర్యలను కట్టుదిట్టం చేస్తామన్నారు. యాంటీ లార్వల్ ఆపరేషన్లు నిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించి హెచ్‌పీవీ టీకా, పల్స్ పోలియో, స్టాప్ డయేరియా కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నాం. ఆరోగ్య కేంద్రాల్లో రికార్డులు, రిజిస్టర్లు, నివేదికలను సక్రమంగా ఉండేలా చూస్తున్నామన్నారు. ప్రజలకు ఆరోగ్య విద్య అందించేందుకు ఐఈసీ, బీసీసీ కార్యక్రమాలను విస్తతంగా నిర్వహించి అత్యవసర వైద్య సేవలు అందించేందుకు అన్ని ఆరోగ్య కేంద్రాలు సిద్ధంగా ఉంచుతున్నామన్నారు. అదేవిధంగా, వైద్య అధికారులు తమ పరిధిలోని గ్రామాలను తరచుగా సందర్శించి ఆరోగ్య కార్యక్రమాల అమలును పర్యవేక్షించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోని యూనియన్ నాయకులతో సమావేశం నిర్వహించి సిబ్బంది తక్కువగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో భర్తీపై ప్రణాళికను తయారు చేసి అమలు చేశామన్నారు.

# రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని నిర్లక్ష్యం చేయొద్దు

- **ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ ఆలనే ప్రవీణ్ కుమార్ సూచనలు**

**నవతెలంగాణ-గాంధీచౌక్**

రక్తం గడ్డకట్టడం లేదా చిక్కబడడం వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం పెరుగుతుందని అక్షర గుండె ఆస్పత్రి ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ ఆలనే ప్రవీణ్ కుమార్ తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడుతూ గుండె ఆరోగ్యానికి సంబంధించిన పలు సూచనలు చేశారు. సాధారణంగా రక్తం సరైన సాంద్రతతో ఉండడం వల్ల రక్తనాళాల ద్వారా గుండెకు రక్తప్రసరణ సజావుగా జరుగుతుందని తెలిపారు. రక్తం అధికంగా చిక్కబడితే లేదా రక్తనాళాల్లో గడ్డలు ఏర్పడితే రక్తప్రసరణకు ఆటంకం ఏర్పడి గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. అధిక రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్ వంటి సమస్యలు ఉన్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుండె సంబంధిత సమస్యలను ముందుగానే గుర్తించేందుకు క్రమం తప్పకుండా ఈసీజీ, 2డీ ఎకో వంటి పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. ప్రత్యేకించి మధుమేహ వ్యాధిగ్రస్తులు గుండె ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కనీసం సంవత్సరానికి ఒకసారి పూర్తి గుండె పరీక్షలు చేయించుకోవడం ద్వారా



ప్రమాదాలను ముందుగానే గుర్తించి నివారించవచ్చని డాక్టర్ ఆలనే ప్రవీణ్ కుమార్ సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, సమతుల్య ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, వైద్యుల సూచనల మేరకు చికిత్స తీసుకోవడం ద్వారా గుండెను ఆరోగ్యంగా కాపాడుకోవచ్చన్నారు.












అనుదినం... జనస్వరం
Advt Spl. Feature
నవతెలంగాణ
ప్రత్యేక అనుబంధం | 01 బుధవారం, జూలై 2026

# మార్క్సిజం... మానవత్వం

## మొదటి తరవాయి....

ఆరోగ్యం అంటే జబ్బు లేకపోవడమే కాదు ‘ శారీరక, మానసిక , సామాజిక, సాంస్కృతిక స్వస్థత ‘ అని డబ్ల్యూహెచ్ వో నిర్వచించింది. ఏ దేశ ప్రజల ఆరోగ్య బాధ్యత ఆయా ప్రభుత్వాల దేనని 1990లో ఐక్యరాజ్యసమితి చెప్పింది. మన దేశంలో 1998 నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా ప్రభుత్వ వైద్య విధానాన్ని ప్రైవేటీకరించే దిశగా చట్టాలు చేశాయి. ఫలితంగా వైద్యం కొనలేని సరుకుగా మారింది. పెరిగిన మందుల ధరలు, ఆరోగ్య టెస్టులు, పౌష్టికాహార లోపం వంటివి సామాన్య మానవునికి అందని స్థాయికి చేరుకున్నాయి. ఈ క్రమంలో ఖమ్మంలోని బోడేపూడి విజ్ఞాన కేంద్రాన్ని





2018లో స్థాపించారు. విజయవాడలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ గోపాలం శివ నారాయణ, కోమలి సలహాతో బోడేపూడి విజ్ఞాన కేంద్రం జనరిక్ మెడిసిన్స్ తెప్పించింది. రూ. 100 కే బీపీ, షుగర్ కి చెందిన ఇన్సులిన్ వంటి మందులను రోగులకు అందజేస్తోంది. స్థానిక డాక్టర్ల సహాయంతో వైద్య సేవలు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లు, సీపీఐ(ఎం) కార్యకర్తలు సుమారు 35 మంది వాలంటీర్ సేవల సహాయంతో ఇది పనిచేస్తుంది. బీవీకే, సీపీఐ (ఎం) టూ టౌన్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి నెల మొదటి శనివారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. బీవీకే మేనేజర్ వై. శ్రీనివాసరావు, సీపీఐ (ఎం) ఖమ్మం నియోజకవర్గం కార్యదర్శి వై. విక్రమ్ దీనిని పర్యవేక్షిస్తున్నారు. స్థానిక మంచి కంటి భవన్లో కొనసాగే ఈ వైద్య శిబిరానికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి సుమారు 500 మంది వరకు వచ్చి వైద్య సేవలు పొందుతున్నారు. బీపీ, షుగర్ చెకప్ కోసం వచ్చే డాక్టర్లతో పాటు ప్రతీ నెల ప్రత్యేక వైద్య నిపుణుల చేత వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన సేవలు కూడా ఇక్కడ లభిస్తున్నాయి. థైరాయిడ్, కంటి పరీక్షలు, ఈఎన్టీ, దంత పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారు. ఉదయం బీపీ, షుగర్ టెస్టులు ఆయు హాస్పిటల్ వారి సహకారంతో సాధారణ రేట్లకే లభిస్తున్నాయి. ఈ క్యాంపుకు మూడు జిల్లాలలోని 12 మండలాలు, 52 గ్రామాల నుంచి పేషెంట్లు హాజరవుతున్నారు. వీరికి బీవీకే తరపున అల్పాహారం, రూ.30లకే రక్త పరీక్ష, రూ.100 కే నెలకు సరిపడా మందులు ఇస్తున్నారు.

### ఎందరో డాక్టర్ల సహకారం

ఈ మెడికల్ క్యాంపు నిర్వహణ కోసం ఖమ్మంలోని ప్రముఖ డాక్టర్లు పలువురు సహకరిస్తున్నారు. డాక్టర్లు చీకటి భారవి, రావెళ్ల రంజిత్, కొల్లు అనుదీప్, జెట్ల రంగారావు, పిల్లలమర్రి సుబ్బారావు తదితరులు రెగ్యులర్ వైద్య సేవలు అందిస్తున్నారు. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ప్రత్యేకంగా గైనకాలజిస్ట్ తో పాటు హైదరాబాద్ కాంటినెంటల్ హాస్పటల్ నుండి వచ్చిన డాక్టర్ రవిచంద్ర సర్వైకల్ క్యాన్సర్, రొమ్ము పరీక్షలు చేశారు. సన్ డయాగ్నస్టిక్ సెంటర్ వారి సహకారంతో ఉచితంగా 70 మంది మహిళలకు మమ్మోగ్రఫీ టెస్టులు నిర్వహించారు. డాక్టర్ మల్లు అరుణ్ రెడ్డి ఆర్థోపెడిక్ పరీక్షలు చేశారు. రెండో దశ కరోనా సమయంలో మే 12, 2021 లో ఐసోలేషన్ సెంటర్ ను నెలకొల్పారు. రెండు నెలలకు పైగా దీనిని నిర్వహించారు. దీనిద్వారా 203 మంది పేషెంట్లు లబ్ది పొందారు. ప్రైవేట్ హాస్పిటల్స్ లో ఉన్న పేషంట్లకు, ఇండ్ల వద్ద క్వారంటైన్ లో ఉన్న వారికి భోజనాలు సమకూర్చారు.





### బీవీకే వైద్య శిబిరం ప్రేరణతో...

బీవీకే వైద్య శిబిరం స్ఫూర్తితో ఖమ్మం త్రీ టౌన్ లో వైఆర్‌కే నెల నెలా వైద్య శిబిరం, నేలకొండపల్లిలో నూతక్కి గంగాధర్ ట్రస్ట్ పేరుతో శిబిరం, వైరా, మధిరలో బోడేపూడి వైద్య శిబిరాలు, ఖమ్మం రూరల్ మండలంలో తమ్మినేని సుబ్బయ్య వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.

### బీవీకేకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ కతజ్ఞతలు

**- వై. శ్రీనివాసరావు, జనరల్ మేనేజర్, బీవీకే**



బీవీకే, సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో నడుస్తున్న మెడికల్ క్యాంపునకు సహకరిస్తున్న డాక్టర్లు, వాలంటీర్లు, కరోనా సమయంలో ఐసోలేషన్ సెంటర్ ఏర్పాటు, నిర్వహణ కు సహకరించిన ప్రగతిశీల వాదులు, అభ్యుదయ శక్తులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులకు బీవీకే తరపున కతజ్ఞతలు. డాక్టర్స్ డే సందర్భంగా వైద్యశిబిరాలకు హాజరై సహకరిస్తున్న వైద్యులకు శుభాకాంక్షలు.




వైరాలోని బోడేపూడి కళానిలయం..



### సుందరయ్య స్ఫూర్తితో...

**- నున్నా నాగేశ్వరరావు, సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి**



ప్రజలందరికీ వైద్యం అందుబాటులో ఉండాలని పోరాటాలు చేస్తున్నాం. అయినప్పటికీ ప్రభుత్వ వైద్య సేవలు మెరుగుపడట్లేదు. ఈ క్రమంలోనే పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో మార్క్సిస్టు పార్టీ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం. నెలకు సుమారు రూ. లక్షకు పైగా ఖర్చు వస్తున్నా రిటైర్డ్ ఉద్యోగులు, వామపక్ష అభిమానులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, అన్నింటికీ మించి వామపక్ష భావజాలం ఉన్న డాక్టర్ల సహకారంతో ఈ శిబిరాలు కొనసాగుతున్నాయి. రూ. మూడు వేలకు పైగా విలువ చేసే షుగర్, బీపీ మందులను రూ.100 కే అందిస్తున్నాం. అల్పాహార సౌకర్యం కూడా కల్పించాం. అడపాదడపా స్పెషలిస్ట్ డాక్టర్లను పిలిపించి రూ. వేల విలువచేసే టెస్టులు ఉచితంగా చేయిస్తున్నాం. ఖమ్మం జిల్లాకు ప్రభుత్వ మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల మంజూరయ్యాయంటే అదీ సీపీఐ (ఎం) పోరాట ఫలితం. జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా డాక్టర్స్ అందరికీ మా పార్టీ తరపున శుభాకాంక్షలు.









# వర్షాకాలంలో పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

**అవని హాస్పిటల్ చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ జి. వంశీకష్ణ**

**నవతెలంగాణ - ఖమ్మం**

వర్షాకాలంలో పిల్లల ఆరోగ్య పరిరక్షణ విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఖమ్మంలోని అవని హాస్పిటల్ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జి. వంశీకష్ణ, డాక్టర్ ఎన్. సిందూర, డాక్టర్ గోల్ ఎండి దినిష్ సూచించారు. డాక్టర్స్ డే సందర్భంగా వారు నవతెలంగాణతో మాట్లాడారు. వర్షాకాలంలో ఇంటి పరిసరాల్లో నీరు నిల్వకుండా చూడాలని, నీటిని నిల్వ చేసే పాత్రలకు తప్పనిసరిగా మూతలు వేయాలని సూచించారు. ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గులు ఉండే ఈ కాలంలో పిల్లలకు పూర్తి కాటన్ దుస్తులు వేయాలని, వారి శరీర ఉష్ణోగ్రతను ఎప్పటికప్పుడు గమనించాలని తెలిపారు. బయటి ఆహారానికి దూరంగా ఉంచి, కాచి వడపోసిన నీటినే తాగించాలని, వేడి ఆహార పదార్థాలనే ఇవ్వాలని సూచించారు. దగ్గు, జలుబు, జ్వరం వంటి లక్షణాలు కనిపించినా, పిల్లల్లో నలత అనిపించినా వెంటనే వైద్యుడిని సంప్రదించాలని పేర్కొన్నారు.





దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నుంచి రక్షణ కోసం దోమల నివారణ చర్యలు తీసుకోవాలని, పిల్లలను రద్దీ ప్రాంతాలకు తీసుకెళ్లకుండా ఉండాలని సూచించారు. పిల్లలు ఆడుకునే బొమ్మలు, వారి చేతులు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. అవని హాస్పిటల్‌లో నవజాత శిశువులు, చిన్నారులకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని వారు తెలిపారు. ముఖ్యంగా 113 పడకల ఎన్ఐసీయూ సేవలు, తక్కువ బరువుతో పుట్టిన శిశువుల ప్రత్యేక సంరక్షణ, హెచ్ఎఫ్ఓవీ ఆధునిక వెంటిలేటర్ వ్యవస్థలు, నియోనేటల్ హెచ్ఐఈ కోసం పూర్తి శరీర సర్వో కంట్రోల్ కూలింగ్ సదుపాయం, అత్యవసర పిల్లల శస్త్రచికిత్సలకు విజిటింగ్ కన్సల్టెంట్లు అందుబాటులో ఉంటారని వివరించారు. అలాగే ఐసోలేషన్ యూనిట్‌తో కూడిన మల్టీ డిసిప్లినరీ పీఐసీయూ, పీడియాట్రిక్ ఇంటెన్సివిస్టుల బందం, ఇన్‌హౌస్ పీడియాట్రీషియన్ల సేవలు, ఆధునిక వెంటిలేషన్ సౌకర్యాలు అందుబాటులో ఉండటం ద్వారా చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు.

## మహిళా ఆరోగ్య సమస్యలను

# నిర్లక్ష్యం చేయొద్దు

**అవని హాస్పిటల్ స్త్రీ, ప్రసూతి శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ ఆంధ్రజ్యోతి, డాక్టర్ కోట కావ్య**

**నవతెలంగాణ - ఖమ్మం**

మహిళలు తమ ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, లక్షణాలు కనిపించిన వెంటనే నిపుణులైన మహిళా వైద్యులను సంప్రదించి తగిన చికిత్స పొందాలని ఖమ్మంలోని అవని హాస్పిటల్ ప్రముఖ స్త్రీ, ప్రసూతి శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ ఆంధ్రజ్యోతి, డాక్టర్ కోట కావ్య సూచించారు. డాక్టర్స్ డే సందర్భంగా వారు నవతెలంగాణతో మాట్లాడారు. రుతుక్రమ సమస్యలు, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రసవానంతర కాలంలో బాలింతల ఆరోగ్యం, శిశువుల సంరక్షణ వంటి అంశాలపై ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ సమయంలో వైద్యుల సలహాలు, సూచనలు తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. అవని హాస్పిటల్‌లో హైరిస్క్ గర్భిణులకు ప్రత్యేక వైద్య సేవలు, అధిక సంఖ్యలో సాధారణ ప్రసవాలు, అవసరమైన సందర్భాల్లో మాత్రమే కనిష్ఠ స్థాయిలో సిజేరియన్ ప్రసవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా మహిళల ఆరోగ్యానికి సంబంధించిన అన్ని రకాల ఆధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని




పేర్కొన్నారు. డయాగ్నస్టిక్ లాపరోస్కోపీ, హిస్టెరోస్కోపీ, ట్యూబల్ బ్లాక్ సమస్యలకు ట్యూబల్ రీకాన్యులేషన్, సంతానలేమి నిర్ధారణ పరీక్షలు, ఎల్ఏవీహెచ్ (లావ్స్) హిస్టరెక్టమీ, లాపరోస్కోపిక్ హిస్టరెక్టమీ, వెజైనల్ హిస్టరెక్టమీ, అబ్డామినల్ హిస్టరెక్టమీ, ఇన్ఫర్టిలిటీ చికిత్సలు, అల్ట్రాసౌండ్, ఫాలిక్యులర్ మానిటరింగ్ వంటి అత్యాధునిక వైద్య సౌకర్యాలు అవని హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నాయని వివరించారు. మహిళలు ఆరోగ్య సమస్యలను దాచిపెట్టకుండా ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించడం ద్వారా అనేక సమస్యలకు సకాలంలో పరిష్కారం లభిస్తుందని వారు సూచించారు.

## జర్మన్ మేడ్ పరికరాలతో అత్యాధునిక లేజర్ చికిత్సలు

**బుగ్గవీటి ఈఎన్టీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రాహుల్, డాక్టర్ హరిప్రసాద్**

**నవతెలంగాణ - ఖమ్మం**




జర్మన్ మేడ్ అత్యాధునిక పరికరాలతో అన్ని రకాల లేజర్ చికిత్సలు అందిస్తున్న ఈఎన్టీ ఆస్పత్రిగా బుగ్గవీటి ఈఎన్టీ హాస్పిటల్ ప్రత్యేక గుర్తింపు పొందిందని ఆస్పత్రి వైద్యులు డాక్టర్ రాహుల్, డాక్టర్ హరిప్రసాద్ తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా వారు నవతెలంగాణతో మాట్లాడారు. దివంగత డాక్టర్ బుగ్గవీటి నర్సింహారావు స్థాపించిన ఈ ఆస్పత్రి గత 30 ఏళ్లుగా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తూ వస్తోందన్నారు. తక్కువ ఫీజుతో చికిత్స అందించడంతో పాటు పేద రోగులకు ఉచిత వైద్య సేవలు కూడా అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఆయన ఆశయాలను కొనసాగిస్తూ అత్యాధునిక వైద్య సాంకేతికతతో సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, మహబూబాబాద్, నల్లగొండ జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని కష్ణా, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో రోగులు చికిత్స కోసం వస్తున్నారని తెలిపారు. ఆస్పత్రిలో జర్మన్ మేడ్ పరికరాలతో పాటు స్టార్జ్ ఎండోస్కోపీ సిస్టమ్, జీస్ మైక్రోస్కోప్, ఆధునిక లేజర్ ఎక్విప్‌మెంట్‌తో అత్యాధునిక ఈఎన్టీ శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఖమ్మం జిల్లాలో పూర్తి స్థాయి ఆధునిక ఈఎన్టీ పరికరాలతో సేవలందిస్తున్న ప్రత్యేక ఆస్పత్రిగా బుగ్గవీటి ఈఎన్టీ హాస్పిటల్ నిలిచిందని పేర్కొన్నారు. థైరాయిడ్ సమస్యలు, ఉమ్మిగ్రంథి వ్యాధులు, తల-మెడ క్యాన్సర్ కణితులు, చెవిలో చీము, ముక్కులో మాంసం పెరగడం, స్వరపేటికపై గడ్డలు, చిన్నారులు చెవి లేదా ముక్కులో వస్తువులు పెట్టుకోవడం, గొంతులో చేప ముళ్లు లేదా ఇతర వస్తువులు ఇరుక్కోవడం వంటి సమస్యలకు ఎండోస్కోపిక్ శస్త్రచికిత్సల ద్వారా సమర్థవంతమైన చికిత్స అందిస్తున్నామని తెలిపారు.







c
m
y
k

# వాత్సల్య హాస్పిటల్‌లో అత్యాధునిక వైద్య సేవలు

## పిల్లలు, పెద్దలకు 24 గంటల వైద్య సేవలు



**నవతెలంగాణ-ఖమ్మం**

ఖమ్మంలోని వాత్సల్య పిల్లల హాస్పిటల్‌లో చిన్నారులతో పాటు పెద్దలకు కూడా అత్యాధునిక వైద్య సేవలు 24 గంటల పాటు అందుబాటులో ఉన్నాయని ఆస్పత్రి వైద్యులు తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా వారు నవతెలంగాణతో మాట్లాడారు.

**పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం : డాక్టర్ రాజ్‌కుమార్**

వర్షాకాలంలో దోమల ఉధృతి పెరగడంతో డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధులు ఎక్కువగా వ్యాపించే ప్రమాదం ఉందని డాక్టర్ రాజ్‌కుమార్ తెలిపారు. డెంగ్యూ సోకినప్పుడు జ్వరం తగ్గకపోవడం, ఒళ్లునొప్పులు, నీరసం, కొన్నిసార్లు చర్మంపై దద్దుర్లు, రక్తస్రావం వంటి లక్షణాలు కనిపిస్తాయని చెప్పారు. ఇంటి పరిసరాల్లో, పాడైన డబ్బాలు, టైర్లు, ఇతర వస్తువుల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నవజాత శిశువులకు, పుట్టిన వెంటనే ఏడవని శిశువులకు, ఉమ్మనీరు తాగిన పిల్లలకు ప్రత్యేక చికిత్స అందిస్తున్నామని తెలిపారు. నెలలు నిండక ముందే పుట్టిన పిల్లలు, తక్కువ బరువుతో జన్మించిన శిశువులకు ఆధునిక ఇన్‌ఫాంట్ వార్మర్లతో చికిత్స, పుట్టుకామెర్లకు ఫోటోథెరపీ, అవసరమైతే రక్తమార్పిడి సౌకర్యం అందుబాటులో ఉందన్నారు. అన్ని రకాల టీకాలు, పిల్లల నరాలు, ఊపిరితిత్తులు, మూత్రపిండాల వ్యాధులు, వాంతులు, విరేచనాలు, ఫిట్స్, దగ్గు, న్యూమోనియా, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, ఉబ్బసం తదితర వ్యాధులకు ప్రత్యేక చికిత్స అందిస్తున్నామని తెలిపారు.

**విషప్రయోగం, పాముకాటు కేసులకు ప్రత్యేక వైద్యం : డాక్టర్ కన్నీటి సతీష్ నారాయణ చౌదరి**

విషప్రయోగం (పాయిజనింగ్), పాముకాటు కేసుల చికిత్సలో ప్రత్యేక నైపుణ్యంతో సేవలు అందిస్తున్నామని డాక్టర్ కన్నీటి సతీష్ నారాయణ చౌదరి తెలిపారు. నూతన డయాలసిస్ యంత్రాలతో మూత్రపిండాల చికిత్సలు, ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి అత్యవసర వైద్యం, అనుభవజ్ఞులైన నర్సింగ్ సిబ్బందితో 24 గంటల సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

**అన్ని విభాగాల్లో నిపుణుల సేవలు : డాక్టర్ అభిలాష్ రెడ్డి**

ఆస్పత్రిలో అత్యవసర వైద్యం, క్రిటికల్ కేర్, యూరాలజీ, జనరల్ మెడిసిన్, మధుమేహ చికిత్స, పల్మనాలజీ, ఆర్థోపెడిక్స్, జనరల్ సర్జరీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ తదితర విభాగాల్లో నిపుణులైన వైద్యులు 24 గంటలపాటు సేవలు అందిస్తున్నారని డాక్టర్ అభిలాష్ రెడ్డి తెలిపారు. ఆధునిక వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్య బందంతో అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన చికిత్స అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

# వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## ఎమ్ఎన్ఆర్ ఎమర్జెన్సీ న్యూరో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఎం. నాగేశ్వరరావు

**నవతెలంగాణ-ఖమ్మం**



వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఖమ్మంలోని ఎమ్.ఎన్.ఆర్ ఎమర్జెన్సీ న్యూరో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఎం. నాగేశ్వరరావు సూచించారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. వర్షాకాలంలో చికున్‌గున్యా, డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల ప్రమాదం అధికంగా ఉంటుందని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జ్వరం రెండు మూడు రోజులకుపైగా కొనసాగినా, తీవ్రత ఎక్కువగా ఉన్నా వెంటనే వైద్యులను సంప్రదించాలని పేర్కొన్నారు. వర్షాకాలంలో తేమ, వాతావరణ మార్పుల కారణంగా ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యలు తీవ్రమయ్యే అవకాశముందని తెలిపారు. అలాగే సూర్యరశ్మి తక్కువగా అందడం వల్ల శరీరంలో విటమిన్--డి స్థాయిలు తగ్గి రోగనిరోధక శక్తి బలహీనపడే అవకాశం ఉందని, దీనివల్ల ఇతర అనారోగ్య సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంటుందని వివరించారు. ఎమ్.ఎన్.ఆర్ ఎమర్జెన్సీ న్యూరో హాస్పిటల్‌లో అన్ని రకాల మెడికల్ ఎమర్జెన్సీలు, అత్యవసర శస్త్రచికిత్సలు 24 గంటలపాటు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అలాగే స్త్రీ, ప్రసూతి సంబంధిత వైద్య సేవలు కూడా నిరంతరం అందిస్తున్నామని చెప్పారు. అదనంగా తలనొప్పి, మైగ్రేన్, ఫిట్స్, మూర్ఛ, పక్షవాతం, ముఖం వంకర కావడం, మెదడు వాపు, మతిమరుపు, చేతులు, కాళ్ల తిమ్మిర్లు, వణుకు, మెడ, నడుము, వెన్నునొప్పులు, కండరాల బలహీనత, తలతిరుగుడు, బీపీ, షుగర్, కొలెస్ట్రాల్ తదితర వ్యాధులకు నిపుణులైన వైద్యుల ద్వారా 24 గంటలపాటు చికిత్స అందుబాటులో ఉంటుందని డాక్టర్ నాగేశ్వరరావు తెలిపారు.

# అత్యాధునిక సదుపాయాలతో ప్రజలకు జాగృత్ హాస్పిటల్ వైద్య సేవలు


## జాగృత్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రాజశేఖర్ గౌడ్

**నవతెలంగాణ - ఖమ్మం**



జిల్లాలోనే అత్యా ధునిక వైద్య సదుపాయాలతో అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని ఖమ్మంలోని జాగృత్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రాజశేఖర్ గౌడ్ తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా వైద్య లందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. తమ ఆస్పత్రిలో అత్యవసర వైద్య సేవలు 24 గంటలపాటు అందుబాటులో ఉంటాయని, ఎమర్జెన్సీ కేసులు, ఎంఎల్‌సీ కేసులు, పాముకాటు, తేలుకాటు, విషప్రయోగం (పాయిజనింగ్), రోడ్డు ప్రమాదాల కేసులకు వెంటనే చికిత్స అందించేందుకు నిపుణులైన వైద్యులు అన్ని వేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు. ఆస్పత్రిలో ఐసీయూ, ఏఎంసీయూ, ఈసీజీ, 2డీ ఎకో, ప్రత్యేక గదులు, ఇన్‌ఫ్యూషన్ పంపులు, వెంటిలేటర్ సౌకర్యం, మల్టీ పారా మానిటర్లు, సెంట్రల్ ఆక్సిజన్ వ్యవస్థ, అత్యాధునిక ఆపరేషన్ థియేటర్, 24 గంటల ల్యాబ్, ఫార్మసీ వంటి ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. అదనంగా న్యూరో ఫిజీషియన్, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, కిడ్నీ వ్యాధుల నిపుణులు తదితర స్పెషలిస్టుల సేవలు కూడా ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అనుభవజ్ఞులైన వైద్య బందంతో అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన, నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని డాక్టర్ రాజశేఖర్ గౌడ్ పేర్కొన్నారు.




## దంత వైద్య చికిత్సలో 'కొండూరి' డెంటల్ క్లినిక్ మేటి

**నవతెలంగాణ-సత్తుపల్లి**



నగరాల్లోని కార్పొరేట్ డెంటల్ ఆసుపత్రులకు ధీటుగా సత్తుపల్లిలోని బస్టాండ్ సర్కిల్, అయ్యగారిపేట రోడ్డులో అధునాతన యంత్ర పరికరాలతో అప్‌గ్రేడ్ అయిన కొండూరి డెంటల్ క్లినిక్ అండ్ ఇంప్లాంట్ సెంటర్ పట్టణంలో మేటిగా నిలిచింది. ఈ ఆసుపత్రి డెంటల్ వైద్య ప్రత్యేక నిపుణులు డాక్టర్ రామ్‌హరీశ్ కొండూరి పట్టణంలో మంచి దంత వైద్యుడిగా పేరుగాంచారు. డాక్టర్స్‌డే సందర్భంగా డాక్టర్ రామ్‌హరీశ్ 'నవతెలంగాణ' ప్రతినిధితో దంత సమస్యలు- పరిష్కారాలు అంశంపై ముచ్చటించారు. క్వాలిటీ అడ్వాన్స్‌డ్ దంత వైద్య చికిత్సలో రామ్‌హరీశ్‌ది ప్రత్యేక స్థానంగా పట్టణంలో నిలించిదనే చెప్పాలి. రక్తస్రావం జరక్కుండా, నొప్పి రాకుండా చిగుళ్లకు సంబంధించి చికిత్స చేయడంలో ఈ డాక్టర్ దిట్ట. పళ్లు గోరుపోవడం, వేడి, చల్లని పదార్థాలు తినే క్రమంలో దంతాలు జుమ్మనడం, లాగడం, గారపట్టిన పళ్లను యధావిధిగా చేయడం లాంటి ప్రత్యేక చికిత్స కొండూరి డెంటల్ క్లినిక్ అండ్ ఇంప్లాంట్ సెంటర్ అందుబాటులో ఉంది. రోటరీ ఎండోడాంటిక్స్ ద్వారా అడ్వాన్స్‌డ్ రూట్ కెనాల్ చికిత్స, రంగు మారిన పళ్లు, దంతాలు లేని వారికి ఫిక్స్‌డ్ పింగాణిపళ్లను అమర్చడం ఈ డాక్టర్ ప్రత్యేకత. పళ్లు అరగదీయకుండా ఫిక్స్‌డ్‌గా పళ్లు అమర్చే ఇంప్లాంట్ సౌకర్యం ఈ ఆసుపత్రిలో ఉంది. ఈ ఆసుపత్రిలో అందుబాటులో ఈ క్రింది దంత సమస్యలకు చికిత్స అందుబాటులో ఉందని దంత వైద్యులు రామ్‌హరీశ్ తెలిపారు.



# శ్రీ లక్ష్మీ మాధవ్‌లో అత్యాధునిక వైద్య సేవలు

**న్యూరో, ఛెస్ట్ అండ్ జనరల్ హాస్పిటల్ వైద్యులు**

**డాక్టర్ వరికూటి సుబ్బారావు, డాక్టర్ విమల అంబటి**

**నవతెలంగాణ - ఖమ్మం**

ఖమ్మంలోని శ్రీ లక్ష్మీ మాధవ్ న్యూరో, ఛెస్ట్ అండ్ జనరల్ హాస్పిటల్‌లో అత్యాధునిక వైద్య సదుపాయాలతో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ఆస్పత్రి వైద్యులు డాక్టర్ వరికూటి సుబ్బారావు, డాక్టర్ విమల అంబటి తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా వారు నవతెలంగాణతో మాట్లాడారు.

**న్యూరో, ప్రమాద చికిత్సలకు ప్రత్యేక సేవలు : డాక్టర్ వరికూటి సుబ్బారావు**

అన్ని రకాల ప్రమాదాల కేసులకు 24 గంటలపాటు అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్ వరికూటి సుబ్బారావు తెలిపారు. తలనొప్పి, మైగ్రేన్, మెడనొప్పి, వెన్నునొప్పి, సయాటిక, తలకు గాయాలు, మెడ, వెన్నెముక గాయాలు, మెదడు కణితులు, వెన్నుపాము కణితులు, నరాల బలహీనత, చేతులు, కాళ్ల తిమ్మిర్లు, మూర్ఛ, పక్షవాతం, తలతిరుగుడు, వాంతులు, మెదడు, వెన్నుపాము సంబంధిత వ్యాధులకు ఆధునిక వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. హెడ్ ట్రామా, బ్రెయిన్ ట్యూమర్ సర్జరీలు, లామినెక్టమీ, డిస్కెక్టమీ, స్పైన్ ఫిక్సేషన్, ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీలు తమ ఆస్పత్రి ప్రత్యేకత అని పేర్కొన్నారు.





**ఛెస్ట్, జనరల్ మెడిసిన్ సేవలు : డాక్టర్ విమల అంబటి**

ఆస్తమా, అలర్జీలు, క్షయవ్యాధి (టీబీ), హెచ్ఐవీ, బీపీ, మధుమేహం, జ్వరం, శ్వాసకోశ సంబంధిత వ్యాధులకు సమగ్ర వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్ విమల అంబటి తెలిపారు. దగ్గుతో రక్తం పడటం, బ్రాంకైటిస్, ఈసినోఫిలియా, ఊపిరితిత్తుల్లో నీరు లేదా చీము చేరడం, న్యూమోనియా, ఊపిరితిత్తుల క్యాన్సర్, సీవోపీడీ, ఛాతినొప్పి, గురక సమస్యలు తదితర శ్వాసకోశ వ్యాధులకు నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నామని పేర్కొన్నారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు, ఆధునిక సాంకేతిక పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్య బందంతో మెరుగైన చికిత్స అందించడమే తమ లక్ష్యమని డాక్టర్ వరికూటి సుబ్బారావు, డాక్టర్ విమల అంబటి తెలిపారు.

# రోగనిరోధక శక్తికి విటమిన్-డి అత్యంత కీలకం

**విటమిన్-డి లోపాన్ని నిర్లక్ష్యం చేయొద్దు**

**డాక్టర్ గోర్కే**

**నవతెలంగాణ-ఖమ్మం**



రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడంలో విటమిన్-డి కీలక పాత్ర పోషిస్తుందని ప్రముఖ వైద్యులు డాక్టర్ గోర్కే తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడుతూ విటమిన్-డి ప్రాముఖ్యత, లోపం వల్ల కలిగే సమస్యలపై అవగాహన కల్పించారు. తగినంత సూర్యరశ్మి అందకపోవడం, విటమిన్-డి ఉన్న ఆహారం తక్కువగా తీసుకోవడం లేదా శరీరం విటమిన్-డిని సరిగా గ్రహించలేకపోవడం వల్ల విటమిన్-డి లోపం ఏర్పడుతుందని తెలిపారు. విటమిన్-డి మన నాడీ వ్యవస్థ, అస్థిపంజర వ్యవస్థ, రోగనిరోధక వ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి ఎంతో అవసరమని చెప్పారు. చిన్నపిల్లల్లో విటమిన్-డి లోపం వల్ల వచ్చే వ్యాధిని రికెట్స్ అంటారని, దీని కారణంగా కాళ్లు వంకరగా మారడం, పుర్రె ఎముకలు సరిగా ఎదగకపోవడం, ఎముకల వైకల్యాలు, తరచూ ఎముకలు విరగడం, ఎదుగుదల మందగించడం, కండరాల బలహీనత, ఎముకలు, కండరాల్లో నొప్పులు వంటి సమస్యలు తలెత్తుతాయని వివరించారు. పెద్దవారిలో విటమిన్-డి లోపం వల్ల ఆస్టియోమలేసియా అనే వ్యాధి వచ్చే అవకాశం ఉందన్నారు. దీని కారణంగా కాల్షియం శోషణ తగ్గి ఎముకలు బలహీనపడడం, సులభంగా విరగడం, కండరాలు, కీళ్లు, ఎముకల్లో నొప్పులు, దంతాలు బలహీనపడడం, రోగనిరోధక శక్తి తగ్గిపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయని తెలిపారు.



అలసట, నీరసం, ఒళ్లు నొప్పులు, నిద్రలేమి, కండరాల బలహీనత, దీర్ఘకాలిక వెన్నునొప్పి, కాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, అధికంగా జుట్టు ఊడిపోవడం, శరీరంలో వాపు వంటి లక్షణాలు కూడా విటమిన్-డి లోపానికి సంకేతాలు కావచ్చని పేర్కొన్నారు. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా రక్తపరీక్ష ద్వారా విటమిన్-డి స్థాయిని పరీక్షించుకోవాలని సూచించారు. పరీక్ష ఫలితాల ఆధారంగా వైద్యుల సలహా మేరకు ఇంజెక్షన్లు లేదా మందుల ద్వారా లోపాన్ని సరిచేసుకోవచ్చన్నారు.

**పాటించాల్సిన జాగ్రత్తలు**

విటమిన్-డి స్థాయిని తెలుసుకునేందుకు అవసరమైతే రక్తపరీక్ష చేయించుకోవాలి. వైద్యుల సూచనల మేరకు మాత్రమే విటమిన్-డి మందులు లేదా ఇంజెక్షన్లు తీసుకోవాలి. విటమిన్-డి అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడంతో పాటు ప్రతిరోజూ కొంత సమయం సూర్యరశ్మిలో గడపాలి. పై లక్షణాలు కనిపిస్తే స్వయంగా మందులు వాడకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని డాక్టర్ గోర్కే సూచించారు.

## చిన్నారుల ఆరోగ్యం పట్ల

# నిర్లక్ష్యం చేయొద్దు

**- ఎస్‌వి పిల్లల హాస్పిటల్ ప్రముఖ పీడియాట్రిషన్ డాక్టర్ బి.వెంకటేశ్వర్లు**

**నవతెలంగాణ- ఖమ్మం**



వర్షాకాలంలో చిన్నారుల ఆరోగ్యం విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, పిల్లలు మారం చేస్తున్నారని ఐస్‌క్రీమ్‌లు, చాక్లెట్లు, ఇతర జంక్‌ఫుడ్‌ను అధికంగా ఇవ్వడం వల్ల వారు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని ఖమ్మంలోని ఎస్‌వి పిల్లల హాస్పిటల్ ప్రముఖ పీడియాట్రిషన్ డాక్టర్ బి.వెంకటేశ్వర్లు సూచించారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులతో పాటు విషజ్వరాలు కూడా ఎక్కువగా ప్రబలే అవకాశం ఉంటుందని తెలిపారు. చిన్నారుల్లో రోగనిరోధక శక్తిని పెంపొందించే పోషకాహారాన్ని అందించడం ఎంతో అవసరమని చెప్పారు. హిమోగ్లోబిన్ పెరిగేలా బెల్లం, పల్లీపట్టి, మినప రవ్వ లడ్డూలు వంటి పోషకాహారాన్ని అలవాటు చేసి, జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉంచాలని సూచించారు. చిన్నారులకు జలుబు, దగ్గు వచ్చినప్పుడు వారి రోగనిరోధక శక్తి తగ్గిపోతుందని, పూర్తిగా కోలుకోవడానికి కొంత సమయం పడుతుందని పేర్కొన్నారు. అందువల్ల అలాంటి సమయంలో నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సూచనలు పాటించాలని అన్నారు. వర్షాకాలంలో చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ కాచి వడబోసిన లేదా గోరువెచ్చని నీటినే తాగాలని సూచించారు. ఈ అలవాటును వర్షాకాలానికే పరిమితం కాకుండా నిత్యజీవితంలో భాగం చేసుకుంటే అనేక అంటువ్యాధులకు దూరంగా ఉండవచ్చని తెలిపారు. నవజాత శిశువుల తల్లులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు శిశువుల సంరక్షణ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్నారుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ చూపినప్పుడే సీజనల్ వ్యాధుల బారిన పడకుండా వారిని కాపాడవచ్చని డాక్టర్ బి.వెంకటేశ్వర్లు సూచించారు.

## సీజనల్ వ్యాధులు పట్ల

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


**డాక్టర్ బత్తినేని రంగారావు**

**నవ తెలంగాణ-ఖమ్మంరూరల్**



వర్షాకాలం ప్రారంభమవుతున్నందున సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం రూరల్ మండలంలోని తల్లంపాడు గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ బత్తినేని రంగారావు ప్రజలకు సూచించారు. ఎల్లప్పుడూ చేతులను శుభ్రం చేసుకోవాలని, వేడి వంటకాలను తినాలని,గోరువెచ్చని నీటిని తాగాలని తెలిపారు. మాస్కు ధరించడం ద్వారా సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు.ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు చిన్న చిన్న జాగ్రత్తలు పాటిస్తే సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండొచ్చన్నారు. పోషకాలు కలిగిన ఆహారం భుజించాలని తెలిపారు. ప్రభుత్వం వైద్య రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలే వారి ఆరోగ్యాల పట్ల శ్రద్ధ వహిస్తూ ఆరోగ్య భారత్ దిశగా కృషి చేయాలని కోరారు.



అనుదినం... జనస్వరం Advt Spl. Feature
నవతెలంగాణ
ప్రత్యేక అనుబంధం | 01 బుధవారం, జూలై 2026

## వ్యాధుల పట్ల చిన్నారుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు

**సన్‌రైజ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ యాలమూడి గౌతమ్ సూచనలు**

**నవతెలంగాణ-ఖమ్మం**



వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల బారిన చిన్నారులు త్వరగా పడే అవకాశం ఉన్నందున వారి ఆరోగ్యం విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సన్‌రైజ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ యాలమూడి గౌతమ్ సూచించారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్య సంరక్షణపై పలు సూచనలు చేశారు. చిన్నపిల్లల రోగనిరోధక శక్తి పూర్తిగా అభివద్ధి చెందకపోవడం వల్ల వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, టైఫాయిడ్, వైరల్ ఫ్లూ, విరేచనాలు, వాంతులు వంటి వ్యాధులు త్వరగా సోకే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు, జీర్ణాశయ సంబంధిత సమస్యలు కూడా ఎక్కువగా కనిపిస్తాయని పేర్కొన్నారు. పిల్లలు ఆడుకునే సమయంలో వివిధ వస్తువులను తాకడం వల్ల చేతులకు బ్యాక్టీరియా, వైరస్‌లు చేరే అవకాశం ఉంటుందని, అందువల్ల బయట నుంచి ఇంటికి వచ్చిన ప్రతిసారీ చేతులు, కాళ్లు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం అలవాటు చేయాలని సూచించారు. పిల్లలకు పోషకాహారం అందించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. రోజువారీ ఆహారంలో అన్నం, రొట్టెతో పాటు పండ్లు, పప్పుధాన్యాలు, నట్స్, గుడ్లు, మాంసాహారం, పాల ఉత్పత్తులు వంటి ప్రోటీన్, పోషకాలు అధికంగా ఉండే ఆహారం ఇవ్వాలని సూచించారు. సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరిగి వ్యాధుల బారిన పడకుండా ఉంటారని చెప్పారు. వర్షాకాలంలో ఎక్కువ వ్యాధులు కలుషిత నీటి ద్వారా వ్యాపిస్తాయని, అందువల్ల పిల్లలకు మరిగించి గోరువెచ్చగా చేసిన నీటిని మాత్రమే తాగించాలని సూచించారు. బయట దొరికే నీరు, జ్యూస్‌లు, చల్లని పానీయాలకు పిల్లలను దూరంగా ఉంచాలని తెలిపారు. సన్‌రైజ్ చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో నవజాత శిశువుల కోసం 20 పడకలతో అత్యాధునిక ఎస్ఐసీయూ, ఐసీయూ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అత్యాధునిక వెంటిలేటర్లు, హై ఫ్రీక్వెన్సీ ఆసిలేటర్, ఫొటోథెరపీ, సెంట్రల్ ఆక్సిజన్, 24 గంటల ల్యాబొరేటరీ, అంబులెన్స్ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని డాక్టర్ యాలమూడి గౌతమ్ తెలిపారు. చిన్నారుల్లో జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, విరేచనాలు లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని ఆయన సూచించారు.

## గర్భధారణ సమయంలో ఒత్తిడికి దూరంగా ఉండాలి

**ప్రసూతి, స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ బి.ఎస్.వి. పద్మావతి**

**నవతెలంగాణ-ఖమ్మం**





గర్భధారణ సమయంలో మహిళలు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతమైన జీవనశైలిని అలవర్చుకుంటే తల్లి, గర్భంలోని శిశువు ఇద్దరూ ఆరోగ్యంగా ఉంటారని ప్రసూతి, స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ బి.ఎస్.వి. పద్మావతి తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడుతూ గర్భిణీలు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. నెలసరి ఆగిన వెంటనే వైద్యులను సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గర్భధారణ మొదటి ఆరు నెలల్లో నెలకోసారి, ఏడో, ఎనిమిదో నెలల్లో నెలకు రెండుసార్లు, తొమ్మిదో నెలలో వారానికి ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవడం అవసరమని చెప్పారు. ప్రసవం గురించి అనవసర భయాలు, ఆందోళనలు పెంచుకోవద్దని సూచించారు. గర్భధారణ, ప్రసవం సహజమైన ప్రక్రియలని గుర్తుంచుకుని వైద్యురాలిపై విశ్వాసం ఉంచి, ఆమె సూచనలను తప్పకుండా పాటించాలని అన్నారు. వైద్యుల సలహా లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ స్వయంగా ఎలాంటి మందులు వాడకూడదని హెచ్చరించారు. ఆరోగ్యవంతమైన శిశువు కోసం పౌష్టికాహారం తీసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. పాలు, పండ్లు, ఆకుకూరలు, పప్పుధాన్యాలు, గుడ్లు, మాంసం, చేపలు వంటి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు మధ్యాహ్నం కనీసం గంటపాటు విశ్రాంతి తీసుకోవడంతో పాటు రాత్రి ఎనిమిది గంటలు నిద్రపోవాలని తెలిపారు. గర్భిణీలకు రక్తహీనత ప్రధాన శత్రువులాంటిదని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా దానిని నివారించవచ్చని చెప్పారు. మధుమేహం, రక్తపోటు, మూత్రపిండాల వ్యాధులు, మూర్ఛ, గుండె జబ్బులు ఉన్న మహిళలు గర్భం దాల్చిన వెంటనే వైద్యుల పర్యవేక్షణలో ఉండాలని సూచించారు. ధనుర్వాతం నివారణకు అవసరమైన టీకాలు తప్పనిసరిగా తీసుకోవాలని, తేలికపాటి వ్యాయామం కూడా వైద్యుల సలహాతోనే చేయాలని తెలిపారు. ఒక బిడ్డకు, మరో బిడ్డకు మధ్య కనీసం రెండేళ్ల విరామం ఉండేలా కుటుంబ నియంత్రణ పాటించడం తల్లి, శిశువు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. ప్రసవం జరిగిన ఆరు వారాల తర్వాత కూడా వైద్యులను సంప్రదించి అవసరమైన సలహాలు తీసుకోవాలని సూచించారు. శిశువుకు తల్లిపాలే ఉత్తమ ఆహారమని, వాటికి ప్రత్యామ్నాయం లేదని అన్నారు. సంతానం కుటుంబానికి పరిపూర్ణతను తీసుకొస్తుందని పేర్కొన్న డాక్టర్ పద్మావతి, ఆధునిక వైద్య విధానాల ద్వారా సంతానలేమి సమస్యకు కూడా సమర్థవంతమైన చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అయితే మహిళలు 30 ఏళ్లు దాటిన తర్వాత గర్భధారణ కొంత క్లిష్టంగా మారే అవకాశం ఉన్నందున ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. గర్భధారణ సమయంలో తరచూ వైద్యులను లేదా ఆస్పత్రులను మార్చకుండా, ఒకే వైద్యుని పర్యవేక్షణలో క్రమం తప్పకుండా చికిత్స పొందడం ఉత్తమమని ఆమె సూచించారు.

## జోయా ఐవీఎఫ్ కేంద్రం ద్వారా సంతాన సాఫల్యం

**డాక్టర్ నైమా సుల్తానా**

**నవతెలంగాణ-ఖమ్మం**



వింగ్స్ జోయా నర్సింగ్ హోమ్‌లోని జోయా ఐవీఎఫ్ కేంద్రం ద్వారా అనేక మంది దంపతులకు సంతాన సాఫల్యం కల్పిస్తున్నామని ఆ ఆస్పత్రి వైద్యురాలు డాక్టర్ నైమా సుల్తానా తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడుతూ ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలను వివరించారు. గర్భిణీలు, సంతానలేమితో బాధపడుతున్న దంపతులకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తు న్నామని తెలిపారు. సామాన్యులు, నిరుపేదలు సైతం సంతాన సాఫల్యం పొందాలనే లక్ష్యంతో వింగ్స్ జోయా ఐవీఎఫ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. ఇప్పటి వరకు మందులు, ఇంజెక్షన్లు, ఐవీఎఫ్ వంటి ఆధునిక పద్ధతుల ద్వారా అనేక మంది దంపతులకు సంతానం కలిగేలా విజయవంతంగా చికిత్స అందించినట్లు వివరించారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, సూర్యాపేట, కష్ణ జిల్లాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా తమ ఆస్పత్రికి రోగులు వస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం సంతానలేమి సమస్యతో బాధపడుతున్న దంపతుల సంఖ్య పెరుగుతోందని, అలాంటి వారికి అత్యాధునిక సంతానోత్పత్తి చికిత్సలను అందుబాటులోకి తీసుకు వచ్చామని చెప్పారు. భారత దేశంలోని ప్రముఖ వైద్య సంస్థల్లో ప్రత్యేక శిక్షణ పొందిన నిపుణుల సేవలతో ఐవీఎఫ్, ఐసీఎస్ఐ వంటి అధునాతన సంతానోత్పత్తి విధానాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే గర్భసంచి గడ్డలకు చికిత్స, ల్యాపరోస్కోపీ, హిస్టెరోస్కోపీ వంటి ఆధునిక సౌకర్యాలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గర్భిణుల ఆరోగ్య పరిస్థితి, అభీష్టాన్ని పరిగణనలోకి తీసుకుని సాధారణ ప్రసవాలకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. క్లిష్టమైన

## డీహైడ్రేషన్‌తో కిడ్నీ వ్యాధుల ముప్పు

**నెఫ్రాలజిస్టు డాక్టర్ యాలమూడి మనోజ్**

**నవతెలంగాణ-ఖమ్మం**



అధికంగా మందుల వాడకం, డీహైడ్రేషన్ వంటి కారణాల వల్ల కిడ్నీ సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని కాకతీయ కిడ్నీ డయాలసిస్ సెంటర్ నెఫ్రాలజిస్టు డాక్టర్ యాలమూడి మనోజ్ (ఎం.డి., డి.ఎం. నెఫ్రాలజీ) తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడుతూ కిడ్నీ ఆరోగ్యంపై పలు సూచనలు చేశారు. కరోనా మహమ్మారి తగ్గిన తర్వాత కూడా కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారి సంఖ్య పెరిగిందని తెలిపారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులు కూడా వైద్యుల సలహా మేరకు వ్యాక్సినేషన్ తీసుకోవాలని, అయితే జ్వరం ఉన్న సమయంలో కాకుండా ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. బీపీ, మధుమేహం, అధిక బరువును నియంత్రణలో ఉంచుకోవడం కిడ్నీ ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమన్నారు. మూత్రంలో ప్రోటీన్ కనిపించడం కిడ్నీ సమస్యలకు ప్రధాన సంకేతమని, అలాంటి పరిస్థితుల్లో వెంటనే నెఫ్రాలజిస్టును సంప్రదించాలని సూచించారు. కాళ్లు, ముఖం వాపు, చిన్న వయసులోనే అధిక రక్తపోటు, కిడ్నీలో నీటి బుడగలు (సిస్టులు), క్రియాటినిన్ స్థాయిలు పెరగడం, తరచూ వాంతులు, ఆకలి లేకపోవడం, రక్తహీనత, శరీరంలో వాపులు వంటి లక్షణాలు కిడ్నీ వ్యాధులకు సూచికలుగా భావించాలని తెలిపారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవడంతో పాటు మాంసాహారాన్ని పరిమితంగా తీసుకోవాలని సూచించారు. ఆహారంలో పొటాషియం, సోడియం మోతాదులను వైద్యుల సూచన మేరకు నియంత్రించుకోవాలని చెప్పారు. కొబ్బరి నీరు, అరటిపండ్లు, జ్యూస్‌లు, సోడాలు, కూల్‌డ్రింక్స్ వంటి వాటిని అవసరానికి మించి తీసుకోరాదని సూచించారు. మూత్రంలో ప్రోటీన్ అధికంగా పోయే రోగులకు కిడ్నీ బయాప్సీ పరీక్షలు, చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు డయాలసిస్ సౌకర్యం తమ కేంద్రంలో అందుబాటులో ఉందని తెలిపారు. చిన్నారుల్లో కనిపించే నెఫ్రోటిక్ సిండ్రోమ్ (ఉబ్బు వ్యాధి)కు కూడా ప్రత్యేక చికిత్స అందిస్తున్నామని చెప్పారు. నీటిలోని మలినాల ప్రభావంతో కూడా కిడ్నీల పనితీరు దెబ్బతినే అవకాశం ఉందని పేర్కొన్నారు. మణుగూరు, భద్రాద్రి కొత్తగూడెం కోల్‌బెల్ట్ ప్రాంతాలతో పాటు నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో కిడ్నీ సంబంధిత వ్యాధులు ఎక్కువగా కనిపిస్తున్నాయని తెలిపారు. మధుమేహం, కిడ్నీ ఇన్‌ఫెక్షన్ ఉన్నవారిలో అధిక మూత్ర విసర్జన సమస్య ఎక్కువగా ఉంటుందని, ఎలాంటి లక్షణాలు కనిపించినా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే నిపుణులైన వైద్యులను సంప్రదించాలని డాక్టర్ యాలమూడి మనోజ్ సూచించారు.






## పరిశుభ్రత పాటిస్తే సీజనల్ వ్యాధులకు దూరం

**ప్రముఖ వైద్యులు డాక్టర్ వేము గంగరాజు**



**నవతెలంగాణ-ఖమ్మం**

వర్షాకాలంలో వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సీజనల్ వ్యాధులను నివారించవచ్చని ప్రముఖ వైద్యులు డాక్టర్ వేము గంగరాజు (ఎం.డి., జనరల్ మెడిసిన్), సంకల్ప సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడుతూ ప్రజలకు పలు ఆరోగ్య సూచనలు చేశారు. వర్షాకాలంలో డయేరియా, మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ఎక్కువగా ప్రబలే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం, శుభ్రమైన వాతావరణంలో నివసించడం, దోమల నివారణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. ప్రతిరోజూ కాచి వడబోసిన తాగునీటిని మాత్రమే సేవించాలని అన్నారు. చిన్నారులు ఉన్న ఇళ్ల పరిసరాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో పిల్లలకు బయట ఆహారం, ఫాస్ట్‌ఫుడ్ తీసుకోవడం వీలైనంత వరకు తగ్గించాలని చెప్పారు. భోజనానికి ముందు, తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఇంట్లో వైరల్ జ్వరాలతో బాధపడుతున్న వ్యక్తులు ఉంటే, చిన్నపిల్లలకు వీలైనంత వరకు దూరంగా ఉంచడం మంచిదని తెలిపారు. జ్వరం, విరేచనాలు లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే స్వయంగా మందులు వాడకుండా వైద్యులను సంప్రదించి తగిన చికిత్స పొందాలని డాక్టర్ వేము గంగరాజు సూచించారు.

## పక్షవాతం లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దు

**కార్తీక్ సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్ న్యూరాలజిస్ట్ డాక్టర్ పి. అసాధారణ్**



**నవతెలంగాణ - ఖమ్మం**

పక్షవాతం అత్యంత ప్రమాదకరమైన వ్యాధి అని, దీని లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదిస్తే ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశాలు మెరుగ్గా ఉంటాయని ఖమ్మంలోని కార్తీక్ సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్ న్యూరాలజిస్ట్ డాక్టర్ పి. అసాధారణ్ తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. శరీరంలో అకస్మాత్తుగా తిమ్మిర్లు రావడం, మాట తడబడడం లేదా ఆగిపోవడం, చేతులు, కాళ్లు బలహీనపడడం, ముఖం ఒకవైపు వంగిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే నిపుణులైన వైద్యులను సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా ప్రమాదాల వల్ల తల, మెదడు, వెన్నెముకకు కలిగే గాయాలకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శస్త్రచికిత్సలు, చికిత్సలు అందిస్తున్నామని పేర్కొన్నారు. మూర్ఛ (ఫిట్స్), తలతిరుగుడు, చేతులు, కాళ్లు వణకడం, తిమ్మిర్లు, మంటలు, నరాల బలహీనత వంటి నాడీ సంబంధిత సమస్యలకు కూడా ఆధునిక వైద్య సౌకర్యాలతో చికిత్స అందుబాటులో ఉందని తెలిపారు. ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించడం ద్వారా మెరుగైన ఫలితాలు పొందవచ్చని డాక్టర్ పి. అసాధారణ్ సూచించారు.







## నాడీ వ్యవస్థలో సమస్యలు నిర్లక్ష్యం చేస్తే ప్రమాదమే

**ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ చైతన్య**



**నవతెలంగాణ-ఖమ్మం**

మానవుని నాడీ వ్యవస్థలో ఏర్పడే సమస్యలను నిర్లక్ష్యం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదురయ్యే ప్రమాదం ఉందని ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ చైతన్య హెచ్చరించారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడుతూ ఆయన పలు ఆరోగ్య సూచనలు చేశారు. నేటి యాంత్రిక జీవన విధానంలో ఆరోగ్యమే మహాభాగ్యమని, సమతుల్య ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరమని పేర్కొన్నారు. నాడీ వ్యవస్థ, మెదడు, వెన్నుపాము, నరాలకు సంబంధించిన సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే నిపుణులైన వైద్యులను సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఎంఆర్ఐ, సీటీ స్కాన్, ఆంజియోగ్రామ్ వంటి ఆధునిక పరీక్షల ద్వారా వ్యాధిని నిర్ధారించి, అవసరాన్ని బట్టి శస్త్రచికిత్సలు లేదా నాన్-సర్జికల్ పద్ధతుల్లో చికిత్స అందిస్తున్నామని తెలిపారు. మెదడు, వెన్నెముక కణితులు, మెదడులో రక్తస్రావం, కపాల గాయాలు, డిస్క్ సమస్యలు, వెన్నునొప్పి, ప్రమాదాల వల్ల తలకు లేదా వెన్నెముకకు కలిగే తీవ్రమైన గాయాలకు అత్యాధునిక శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామని చెప్పారు. అలాగే స్ట్రోక్ రోగులకు అత్యవసర చికిత్స, మూర్ఛ (ఎపిలెప్సీ), పార్కిన్సన్స్ వంటి నాడీ సంబంధిత వ్యాధులకు అవసరమైన చికిత్సలు, బ్రెయిన్ స్టిమ్యులేషన్ విధానాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. శస్త్రచికిత్స అనంతరం రోగులు పూర్తిగా కోలుకునే వరకు ఐసీయూలో ప్రత్యేక నాడీ సంబంధిత పర్యవేక్షణ అందించి ప్రాణాలను కాపాడేందుకు వైద్య బృందం నిరంతరం కషి చేస్తుందని డాక్టర్ చైతన్య తెలిపారు. సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స పొందితే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని ఆయన సూచించారు.

## షిఫాలో అత్యాధునిక వైద్య సేవలు

**డాక్టర్ అరీఫ్, డాక్టర్ ఆస్మా**






**నవతెలంగాణ-ఖమ్మం**

ఖమ్మం నగరంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న ఆస్పత్రిగా షిఫా హాస్పిటల్ నిలుస్తోందని ఆ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ అరీఫ్, డాక్టర్ ఆస్మా తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడుతూ ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలను వివరించారు. ఎముకలు, కీళ్ల సమస్యలు, గర్భిణీలు, స్త్రీల ఆరోగ్య సమస్యలు, సంతానలేమి చికిత్సలకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. 24 గంటల పాటు ఇన్‌హౌస్ డాక్టర్లు అందుబాటులో ఉండటంతో పాటు ప్రమాదాలు, గర్భిణీల అత్యవసర పరిస్థితుల్లో వెంటనే చికిత్స అందించే సౌకర్యం కల్పించామని చెప్పారు. హైరిస్క్ గర్భధారణలు, నార్మల్ డెలివరీలు, లిగమెంట్ శస్త్రచికిత్సలు, వెన్నెముక శస్త్రచికిత్సలు, కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అతకని ఎముకలు, వంగిపోయిన ఎముకలకు, చిన్నారులు మరియు పెద్దలకు ఇలిజారోవ్ పద్ధతిలో రింగ్ ఫిక్సేటర్ ద్వారా చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఆస్పత్రిలో రెండు అత్యాధునిక మాడ్యూలర్ ఆపరేషన్ థియేటర్లు, డిజిటల్ ఎక్స్‌రే, ల్యాపరోస్కోపీ సౌకర్యాలు, ప్రత్యేక ఏసీ గదులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రుమటాలజీ (కీళ్లవాతం) సంబంధిత వ్యాధులకు కూడా ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. దశాబ్దానికి పైగా అనుభవం కలిగిన డాక్టర్ అరీఫ్, డాక్టర్ ఆస్మా తమ సొంత భవనంలో షిఫా హాస్పిటల్‌ను ఏర్పాటు చేసి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలతో పాటు ఇతర ప్రాంతాల ప్రజలకు కూడా వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. హైదరాబాద్‌లో మాత్రమే జరిగే క్లిష్టమైన శస్త్రచికిత్సలు ప్రస్తుతం ఖమ్మంలోనే షిఫా హాస్పిటల్‌లో విజయవంతంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పోలియోతో పాటు ఇతర జన్యుపరమైన ఎముకల సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకు ప్రత్యేక వైద్యం అందిస్తున్నామని తెలిపారు.

**సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ అహ్మద్ ఖాన్**

డాక్టర్ అహ్మద్ ఖాన్ (ఎం.డి., జనరల్ మెడిసిన్) మాట్లాడుతూ, వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇళ్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీరు నిల్వ లేకుండా చూడడం ద్వారా దోమల వ్యాప్తిని నివారించవచ్చన్నారు. షిఫా హాస్పిటల్‌లో బీపీ, షుగర్, థైరాయిడ్, శ్వాసకోశ వ్యాధులు, తలనొప్పి, పాముకాటు, తేలుకాటు, విషప్రయోగం వంటి అత్యవసర కేసులకు చికిత్స అందుబాటులో ఉందన్నారు. మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి జ్వరాలకు అవసరమైన పరీక్షలు, చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు. జనరల్ వార్డు, ఐసీయూ, వెంటిలేటర్ సౌకర్యాలతో పాటు 24 గంటల అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు.



## శాస్త్రీయ దృక్పథం..సామాజిక సేవ..

# యల'మంచి'లీ క్లీనిక్

- అతి తక్కువ ఫీజుతో అందరికీ అందుబాటులో వైద్య సేవలు
- డా. వైఆర్ కే నెలనెలా వైద్య శిబిరంలో విలువైన మందులు
- ప్రజా చైతన్యం కోసం సామాజిక అంశాలపై సెమినార్లు
- 'ప్రత్యామ్నాయ పౌర సమూహం'లో కీలక భాగస్వామ్యం
- వైద్యంతో పాటు వైవిధ్య భరిత సేవల్లో డాక్టర్లు రామ కోటేశ్వరరావు, రవీంద్రనాథ్, నాగమణి, రమాదేవి






**నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి**

యలమంచిలీ పాలిక్లీనిక్ ...ఇచ్చట ప్రజారోగ్యంతో పాటు సామాజిక చైతన్య సేవలు కొనసాగుతున్నాయి. యలమంచిలి పాలీ క్లీనిక్ గురించి తెలియని వారు అంటూ ఖమ్మం నగరంలో ఎవరూ ఉండరు. ఖమ్మం కిన్నెరసాని థియేటర్ సమీపంలోని డాక్టర్ రాధాకష్ణమూర్తి పాలీ క్లినిక్ అతి తక్కువ ఫీజులతో అధునాతన, నాణ్యమైన వైద్యాన్ని సుదీర్ఘకాలంగా అందిస్తోంది. డాక్టర్ వైఆర్‌కే వారసత్వాన్ని కొనసాగిస్తున్నారు ఆయన కుటుంబ సభ్యులు. ఏ ఆశయంతోనైతే డాక్టర్ రాధాకష్ణమూర్తి ఈ ఆసుపత్రిని నెలకొల్పారో... అదే ఒరవడితో హాస్పిటల్ ముందుకు వెళ్తోంది. వైఆర్ కేలోని ప్రజా దకృథాన్ని డాక్టర్ వై. రామకోటేశ్వరరావు ఎంబీబీఎస్, డీవో (ఆస్తమాలజిస్టు), డాక్టర్ వై. రమాదేవి, ఎంబీబీఎస్, ఎండీ, డీజీవో ( గైనకాలజిస్ట్), డాక్టర్ వై. రవీంద్రనాథ్, ఎంబీబీఎస్, ఎంఎస్ (జనరల్ సర్జన్), డాక్టర్ వై. నాగమణి, ఎంబీబీఎస్, డీసీహెచ్ (పిడిమాట్రిక్స్) కొనసాగిస్తున్నారు. డాక్టర్ రాధాకష్ణమూర్తి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లటంలో ఆయన వారసులుగా శక్తికి మించి కషి చేస్తున్నారు. వ్యాపార దకృథంతో కాక ప్రజా శ్రేయస్సును దష్టిలో పెట్టుకొని వైద్య సేవలను అందిస్తున్నారు. కేవలం రోగులు వచ్చినప్పుడు మాత్రమే వైద్యం కాక అసలు జబ్బులు రాకుండా ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ... నిత్య చైతన్య సదస్సులు నిర్వహిస్తున్నారు. శాస్త్రీయ దకృథంతో వైద్యం... సామాజిక సేవా దకృథంతో ఆరోగ్యం... అన్నట్లు చిత్తశుద్ధితో క్లినిక్ ను నిర్వహిస్తున్నారు.

**డాక్టర్ వైఆర్ కే నెలనెలా వైద్య శిబిరం**

ప్రజలకు చేయగలిగినంత వైద్య సాయం చేయాలనే బహత్తర లక్ష్యంతో డాక్టర్ వైఆర్ కే నెలనెలా వైద్య శిబిరం ప్రారంభమైంది. సుమారు ఏడు సంవత్సరాలుగా ( 80 నెలలు) ఖమ్మం గుమాస్తాల సంఘ భవనంలో ప్రతి నెల రెండో శనివారం దీనిని ఏర్పాటు చేస్తున్నారు. ఇదీ నిరంతరాయంగా కొనసాగుతుందనే భరోసాను సైతం యలమంచిలి కుటుంబం ఇస్తోంది. ఇప్పటివరకు ఈ శిబిరం ద్వారా దాదాపు 7,000 పైగా మందికి ఉచిత వైద్య సేవలు అందించారు. బీపీ, షుగర్ తదితర దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించిన మందులను నెలకు సరిపడా కేవలం రూ. వందకు మాత్రమే అందిస్తుండటం గమనార్హం.

**సామాజిక చైతన్య బాటలో...**

కేవలం వైద్యాన్ని అందించడమే కాక ప్రజలను నిరంతరం చైతన్యపరచడంలో యలమంచిలి క్లీనిక్, కుటుంబం ముందుంటోంది. మెడికల్ క్యాంపుల నిర్వహణతో పాటు వివిధ సందర్భాల్లో సెమినార్లు, అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నారు. విద్యా, వైద్యం, వివిధ సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మరో వైపు ప్రజలు కష్టకాలంలో ఉన్నప్పుడు ఆదుకుంటున్నారు. మరీ ముఖ్యంగా మున్నేరు వరదలు ఖమ్మం 3 టౌన్ ప్రాంతాన్ని ముంచెత్తినప్పుడు దాతత్వాన్ని చాటారు. వరద బాధితులకు కావాల్సిన నిత్యావసర వస్తువులను అందించారు. వరదల్లో విద్యార్థులు విలువైన పుస్తకాలను కోల్పోయినప్పుడు వారికి సంబంధిత వస్తువులను సమకూర్చారు. మన వైపు ప్రత్యామ్నాయ పౌర సమూహం (సీసీఏ) వేదికల నిర్వహణలో యలమంచిలి కుటుంబం ముందంజలో ఉంటోంది. కరపత్రాలు, సెమినార్లు, అవగాహన సదస్సులు, రౌండ్ టేబుల్ సమావేశాలు తదితర కార్యక్రమాలను నిరంతరం చేపడుతూ ఖమ్మం జిల్లా ప్రజానీకాన్ని ఎప్పటికప్పుడూ చైతన్యపుదారుల్లో నడుపుతున్నారు. హక్కులు, బాధ్యతలను తెలియజేస్తున్నారు. అటు వైద్యపరంగా... ఇటు సామాజిక సేవ పరంగా డాక్టర్ యలమంచిలి పాలి క్లీనిక్ అందిస్తున్న సేవలు ప్రశంసలు పొందుతున్నాయి.

## నార్మల్ డెలివరీ కోసం 'సుగుణ'కు వెళ్లాల్సిందే..!

**హై రిస్క్ ప్రసూతీలకూ ప్రత్యేక హాస్పిటల్**

**సామాన్యులకు అందుబాటులో ఫీజులు**

**మేనేజ్మెంట్ ధనాల ప్రసాద్, డాక్టర్ టి. సుగుణ**




**నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి**

ఖమ్మం పాకబండ బజార్, బోనకల్ క్రాస్ రోడ్ లోని సుగుణ హాస్పిటల్ పేరుకు తగినట్టుగా సుగుణమైన వైద్య సేవలు అందిస్తోందని ఆసుపత్రి మేనేజ్మెంట్ ధనాల ప్రసాద్ చౌదరి (ఎల్ జీ), ప్రసూతి, గర్భకోశ వ్యాధుల, సంతాన సాఫల్య వైద్య నిపుణులు డాక్టర్ టి. సుగుణ తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా వారు 'నవతెలంగాణ' తో ప్రత్యేకంగా మాట్లాడారు.

24/7 అత్యవసర ప్రసూతి వైద్య సేవలు

24/7 ఎమర్జెన్సీ ప్రసూతి వైద్య సేవలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయన్నారు. అధిక ఫీజుల దిగులు లేకుండా సామాన్యులు సైతం ఇక్కడ సరసమైన ఫీజులకి వైద్య సేవలు పొందవచ్చని తెలిపారు. నార్మల్ డెలివరీలకు ఈ హాస్పటల్లో అధిక ప్రాధాన్యత ఇస్తారు. నార్మల్, సిజేరియన్ , హైరిస్క్ డెలివరీ సైతం ఇక్కడ చేయబడతాయన్నారు. సంతానం లేని వారికి ఐ యు ఐ పద్ధతి ద్వారా చికిత్స అంతా మని తెలిపారు. ట్యుబెక్టమీ, హిస్టరెక్టమీ ఆపరేషన్స్, లాప్రోస్కోపిక్ సర్జరీ ద్వారా చేయబడునని చెప్పారు. 24 గంటల వైద్య సేవలతో పాటు ఫార్మసీ ల్యాబ్ సౌకర్యం సైతం తమ హాస్పిటల్ లో ఉందని సుగుణ హాస్పిటల్ మేనేజ్మెంట్ తెలిపింది.




## సీజనల్ వ్యాధులతో...! పిల్లల ఆరోగ్యం జాగ్రత్త...!!

- వర్షాకాలంలో పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి ఉండాలి
- సత్తుపల్లిలో తొలి చిల్డ్రన్స్ స్పెషల్ హాస్పిటల్ డాక్టర్ సురేష్ రామాల, ఎండీ

**నవతెలంగాణ-సత్తుపల్లి**




సీజనల్ వ్యాధులు ప్రభలకుండా చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు వారి ఆరోగ్య విషయాలపై ప్రత్యేకంగా శ్రద్ధ చూపాలని సత్తుపల్లిలో తొలి చిల్డ్రన్స్ స్పెషల్ హాస్పిటల్ ఎండీ డాక్టర్ సురేష్ రామాల (ఎండీ పిడియాట్రిక్స్, డీసీహెచ్ పీజీపీఎన్-ప్రో బోస్టన్ యూనివర్సిటీ-యూఎస్ఏ) తెలిపారు. డాక్టర్ డే సందర్భంగా డాక్టర్ సురేష్ రామాల నవతెలంగాణ ప్రతినిధితో పిల్లల ఆరోగ్యం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితరాంశాలపై ముచ్చటించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల ప్రభావం చిన్నపిల్లలపై ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ సీజన్‌లో పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకోవాలన్నారు. తరచుగా తడవడం మూలంగా ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు సోకుతాయన్నారు. వీటితో పాటు సీజనల్‌గా వచ్చే వ్యాధులు జ్వరం, శ్వాసకోశ, స్టమక్ అలర్జీలు సమస్యలు వస్తూ ఉంటాయన్నారు. పిల్లలకు పరిశుభ్రత విషయాలపై తల్లిదండ్రులు అవగాహన కలిగించాల్సి ఉంటుందన్నారు. వర్షాకాలంలో పిల్లలకు గోరువెచ్చని శుద్ధజలాన్ని తాగించాలని డాక్టర్ సురేష్ రామాల స్పష్టం చేశారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులు సోకకుండా దోమల నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు ఎక్కువ శాతం దోమల కారణంగా, ఆహారం కలుషితం ద్వారా సంక్రమిస్తాయన్నారు. నివసిస్తున్న పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వర్షాకాలంలో పిల్లలకు ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు సోకకుండా ఉండటానికి తడిబట్టలు వేయరాదన్నారు. షూస్ తడిలేకుండా పొడిగా ఉండటానికి ఆరుబయట ఆరబెట్టాలన్నారు. కాళ్లు, చేతులు సబ్బుతో శుభ్రంగా కడుకున్న తరువాతే భోజనం పెట్టాలన్నారు. ఫాస్ట్, జంక్ ఫుడ్స్ ఇవ్వకూడదన్నారు. పసిపిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంటుందన్నారు. వాళ్లకి కడుపునొప్పి వచ్చినా, ఇతరత్రా శరీరంలో ఉన్న ఇబ్బందులను చెప్పుకోలేని పరిస్థితిలో ఉంటారు కాబట్టి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చిన్నపిల్లల ప్రత్యేక వైద్యనిపుణులను సంప్రదించాలని డాక్టర్ సురేష్ రామాల, ఎండీ సూచించారు. ఆలస్యం అయిన కొద్ది పిల్లల ఆరోగ్య పరిస్థితి జఠిలమవుతుందన్నారు. 24గంటల పాటు తమ న్యూస్టార్ హాస్పిటల్‌లో చిన్న పిల్లలకు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని డాక్టర్ తెలిపారు. చిన్న పిల్లలకు మరింతగా ఆధునిక వైద్యం అందించడానికి సత్తుపల్లి పట్టణంలోని పాతసెంటరు యూపీఎస్ ఎదురుగా సొంతంగా అధునాతన సౌకర్యాలతో కొత్తగా భవనాన్ని నిర్మించి ప్రారంభించుకోవడం జరిగిందని డాక్టర్ సురేష్ రామాల తెలిపారు. వ్యాధులు, లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై డాక్టర్ సురేష్ రామాలతో 'నవతెలంగాణ' సత్తుపల్లి ప్రతినిధి బాలకృష్ణ (బాలు) ముఖాముఖి

**వాతావరణ మార్పుల సమయంలో పిల్లలు తరచుగా అనారోగ్యం బారిన ఎందుకు పడతారు?**

వాతావరణంలో పెరిగే తేమశాతం కారణంగా వైరస్, బ్యాక్టీరియా ఫంగస్ పెరగడానికి సహకరిస్తుంది. పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండటం వల్ల తరచుగా వ్యాధుల బారిన పడతూ ఉంటారు.

**పిల్లల్లో వ్యాధి నిరోధకశక్తిని ఎలా పెంపొందించవచ్చు?**

పోషకాలతో కూడిన సరైన ఆహారం, కూరగాయలు, పండ్లు తరచుగా తినిపించాలి. ప్రతిరోజూ వ్యాయామం చేయించాలి. సరిపోయేంత మంచినీరు తాగించాలి. సమయానికి నిద్రబుచ్చాలి.

**జ్వరం వచ్చిన సమయంలో ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి?**

పిల్లల శరీరంలో నీటిశాతం సరిపడా ఉండేలా చూసుకోవడం, ఇందుకు ఎక్కువగా ద్రవ పదార్థాలు ఇవ్వాలి. గోరువెచ్చని నీటితో శరీరాన్ని తుడవాలి. సొంతవైద్యం మానుకొని దగ్గరలోని వైద్యుడిని సంప్రదించాలి. 6నెలల వయసు ఉన్న పిల్లల్లో రెండు, మూడు రోజుల కన్నా ఎక్కువ రోజులు జ్వరం ఉండటం, శ్వాస సరిగా తీసుకోకపోవడం, జ్వర సమయంలో ఫిట్స్‌లాగా రావడం, వాంతులు, తలనొప్పి, కడుపునొప్పి ఉండటం లాంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.




సకల రోగాలకు పరిష్కారం...!

# బోసురెడ్డి కేరళ వైద్యం...!!

## - టెస్ట్‌లు, ఫీజులు, పత్యాలు, ఆపరేషన్లు...

## - అవసరంలేని వైద్యం బోసురెడ్డికే సాధ్యం

**నవతెలంగాణ-సత్తుపల్లి**



సకల రోగాలకు పరిష్కారం చూపుతోంది సత్తుపల్లిలోని బోసురెడ్డి కేరళ వైద్యం.ఇక్కడ వైద్యం చేయించుకోవాలంటే టెస్ట్‌లతో అవసరం లేదు. ఫీజు కట్టాల్సిన పనిలేదు. కడుపు మాడ్చుకుంటూ పత్యం చేయనక్కర్లేదు. ఆపరేషన్లు చేయించుకొని ఒళ్లు గుల్లచేసుకోవాల్సిన అవసరం అంతాకన్నా లేదు. ఈ వైద్యం ఎక్కడో కాదండోయ్ సత్తుపల్లిలోని బోసురెడ్డి అందిస్తున్న కేరళ వైద్యం. ఆకులు, అలములు, కషాయాలు, మన పెరట్లో దొరికే అన్ని రకాల ఆకు కూరలు, పలు రకాల పూలచెట్ల ఆకులు, వాటి పువ్వులు ఇలా డాక్టర్ బోసురెడ్డి కేరళ వైద్యశాలకు వస్తే అనేక శరీర రుగ్మతలు, చర్మ వాధులు, జీర్ణకోశ వ్యాధులు, మలబద్దకాలు ఇలా ఒకటేమిటి అన్ని రకాల వ్యాధులకు బోసురెడ్డి కేరళ వైద్యం పరిష్కారం చూపిస్తుందనడంలో సందోహం ఎంతమాత్రం లేదనే చెప్పాలి. డాక్టర్స్‌డే సందర్భంగా 'నవతెలంగాణ' ప్రతినిధితో బోసురెడ్డి వ్యాధులు- పరిష్కార మార్గాలు అంశంపై ముచ్చటించారు. మనకు వచ్చే ప్రతి వ్యాధికి మూలం మన భుజించే ఆహార, విహార విధానాలే కారణమంటున్నారు ప్రకృతి వైద్య నిపుణలు బోసురెడ్డి. జీర్ణ, మలమూత్ర విసర్జన వ్యవస్థ పనితీరు లోపంతో పాటు మలబద్దకం, గ్యాస్ ట్రబుల్ కారణమని మనకు తెలియదని బోసురెడ్డి అంటున్నారు. గ్యాస్, లివర్, కిడ్నీలు, పక్షవాతం, డిస్కు, గాల్‌స్టోన్, జీర్ణమూత్ర సంబంధిత వ్యాధులకు పరిష్కారంతో పాటు 12రకాల మొలలకు బోసురెడ్డి అందిస్తున్న కేరళ వైద్యం పరిష్కారం చూపుతోంది. దగ్గు ఆయాసం, అస్తమా, అలర్జీ, చర్మ వ్యాధులు, కీళ్లు, కండరాలు, నరాల నొప్పులు చచ్చు తీపులు, వాపులు, థైరాయిడ్, మైగ్రేన్, అధిక బరువు, స్త్రీ, పురుష సంబంధిత వ్యాధులు, సైనస్, పేగు అలసర్లు, వెన్నుముక వ్యాధులతో పాటు తెలియకుండా మద్యం మాన్పించడం లాంటి చికిత్సలకు నిలయం బోసురెడ్డి కేరళ వైద్యశాల. సత్తుపల్లి బస్టాండ్ నుంచి కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న కొత్తూరులో బోసురెడ్డి కేరళ వైద్యశాలను ఏర్పాటు చేసుకున్నారు బోసురెడ్డి. గత 40యేండ్లుగా సత్తుపల్లిలో తన కేరళ వైద్యం ద్వారా అనేక రకాల మొండి వ్యాధులకు పరిష్కారం చూపుతారనే పేరును డాక్టర్ బోసురెడ్డి ఈ ప్రాంతంలో తెచ్చుకున్నారు. వైద్యం కోసం వచ్చే వారు వాళ్లు చేయించుకున్న టెస్ట్‌ల వివరాలను తీసుకురావాలని, ఏదైనా తినికూడా రావొచ్చని డాక్టర్ బోసురెడ్డి స్పష్టం చేశారు.

# 'ఫైబ్రోస్కాన్'తో ప్రయోజనాలెన్నో..!

**- కేజీహెచ్ లో ఆధునిక గ్యాస్ట్రో వైద్యం**

**- నిపుణులు డాక్టర్ అనిమేష్ రెడ్డి సారథ్యం**

**- కోయంబత్తూర్ జెమ్ హాస్పిటల్ లో పనిచేసిన అనుభవం**

**- ఫైబ్రో స్కాన్ సురక్షితం..త్వరిత ఫలితాలు**

**నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి**



ఖమ్మం గ్యాస్ట్రో హాస్పిటల్ (కేజీహెచ్) లో ప్రధాన వైద్యులు డాక్టర్ ముదిరెడ్డి అనిమేష్ రెడ్డి, మెడికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్. ప్రధానంగా ఆహారవాహిక, జీర్ణాశయం, కాలేయం, క్లోమం, గాల్ బ్లాడర్, పెద్ద పేగు, చిన్న పేగు సహా గట్ హెల్త్‌కు సంబంధించిన వైద్య సేవలు అందిస్తున్నారు. ఎండోస్కోపీ, కొలనోస్కోపీ, సిగ్మెండోస్కోపీ, ఈ ఆర్ సీపీ సహా జీర్ణాశయంలో అల్సర్లు, చిన్న పేగు పూత, పెద్ద పేగు పూత, మలబద్ధకానికి సంబంధించిన వైద్య సేవలు, బ్యాండింగ్ సేవలను అందిస్తున్నారు. ఇంకా ప్రధానంగా కాలేయ పనితీరు కాలేయ వాస్తవ పరిస్థితిని తెలుసుకోవడానికి అవసరమైన ఫైబ్రోస్కాన్ సేవలను ఖమ్మం గ్యాస్ట్రో హాస్పిటల్‌లో అందిస్తున్నారు. దక్షిణ భారతదేశంలో మొట్టమొదటి కాలేయ మార్పిడి శస్త్రచికిత్స నిర్వహించిన కోయంబత్తూర్ జెమ్ హాస్పిటల్ లో సుదీర్ఘకాలం పనిచేసిన అనుభవం డాక్టర్ అనిమేష్ రెడ్డికి ఉంది.

**ఫైబ్రో స్కాన్ కేజీహెచ్ ప్రత్యేకత**

కాలేయ వ్యాధులను ముందుగానే గుర్తించడానికి, బయాప్సీ అవసరం లేకుండా కాలేయ గట్టిదనాన్ని (ఫైబ్రోసిస్) కొవ్వు శాతాన్ని (స్టీటోసిస్) కచ్చితంగా కొలిచేందుకు ఉపయోగించే ఆధునిక అల్ట్రాసౌండ్ పరీక్షే ఫైబ్రోస్కాన్ సౌకర్యం కేజీహెచ్ ఆసుపత్రి ప్రత్యేకతగా చెప్పవచ్చు. ఫైబ్రోస్కాన్ పరీక్ష ప్రత్యేకతలు..

నాన్-ఇన్వాసివ్: శస్త్రచికిత్సలు, కోతలు-సూదుల అవసరం లేకుండా నొప్పిలేకుండా పూర్తవుతుంది.

**రేడియేషన్ నిల్ :** ఇందులో ఎక్స్-రే లేదా హానికరమైన రేడియేషన్‌ను వాడరు.

**కాలేయ మచ్చల గుర్తింపు:** హెపటైటిస్ లేదా ఇతర సమస్యల వల్ల కాలేయంలో ఏర్పడే ఫైబ్రోసిస్ (మచ్చలు) తీవ్రతను కొలుస్తుంది.

**కొవ్వు శాతం కొలత (క్యాప్):** కాలేయంలో పేరుకుపోయిన కొవ్వును గుర్తించి 'ఫ్యాటీ లివర్' స్థాయిని అంచనా వేస్తుంది.

**త్వరిత ఫలితాలు:** సాధారణ అల్ట్రాసౌండ్ మాదిరిగానే 10 నుండి 15 నిమిషాల్లో పూర్తవుతుంది.

**ఎంతో సురక్షితం :** ఎటువంటి దుష్ప్రభావాలు లేకపోవడంతో చిన్న పిల్లల నుండి వద్దుల వరకు ఎవరికైనా సురక్షితంగా చేయవచ్చు.

# వర్షాకాలంలో వైరల్ ఫీవర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- అంకుర ఉమెన్ అండ్ చిల్డ్రన్ హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ డాక్టర్ చల్లగుండ్ల రాకేశ్**

**నవతెలంగాణ - ఖమ్మం**



వర్షాకాలంలో తేమతో కూడిన వాతావరణం కారణంగా వైరస్‌ల వ్యాప్తి అధికంగా ఉండే అవకాశం ఉందని, ముఖ్యంగా చిన్నారుల ఆరోగ్యం విషయంలో తల్లిదండ్రులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఖమ్మంలోని అంకుర ఉమెన్ అండ్ చిల్డ్రన్ హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ డాక్టర్ చల్లగుండ్ల రాకేశ్ సూచించారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. వర్షాకాలంలో ఫ్లూ, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, ఇన్‌ఫ్లూఎంజా-బి వంటి వైరల్ వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తాయని తెలిపారు. ముఖ్యంగా ఐదేళ్లలోపు పిల్లలను ఈ సమయంలో అత్యంత జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. పిల్లల్లో జ్వరం, ఆకలి మందగించడం, ముక్కు కారడం, దగ్గు, గొంతునొప్పి, అలసట, చెవినొప్పి, కండరాల నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని పేర్కొన్నారు. కొన్నిసార్లు వాంతులు, విరేచనాలు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. సకాలంలో చికిత్స తీసుకోకపోతే పరిస్థితి మరింత తీవ్రమై శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, చర్మం నీలిరంగులోకి మారడం, న్యూమోనియా, రోజుల తరబడి జ్వరం వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. న్యూమోనియా లక్షణాలు కనిపిస్తే తప్పనిసరిగా ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించాలని సూచించారు. వైరల్ ఇన్ఫెక్షన్ ఉన్న పిల్లలను పూర్తిగా కోలుకునే వరకు పాఠశాలలకు పంపిం చవద్దని తెలిపారు. శ్వాసనాళాలు మూసుకు పోయినప్పుడు వైద్యుల సలహా మేరకు ఇన్‌హేలర్లు, స్ప్రేలు ఉపయోగిస్తే ఉపశమనం లభిస్తుందని, సెలైన్ నాజల్ స్ప్రేలు ముక్కులోని శ్లేష్మాన్ని తొలగించేందుకు ఉపయోగపడతాయని వివరించారు. ఫ్లూ ఒక అంటువ్యాధి కావడంతో బాధితులు ఉపయోగించిన వస్తువులు, పాత్రలను ఇతరులు ఉపయోగిం చకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు.













అనునిత్యం.. జనపక్షం Advt Spl. Feature
నవతెలంగాణ ప్రత్యేక అనుబంధం 01 బుధవారం, జూలై 2026

# చక్కెర వ్యాధికి చెక్ పెడితేనే కిడ్నీలకు రక్షణ



- మారుతున్న జీవనశైలి పెరుగుతున్న చక్కెర వ్యాధి బాధితులు
- డాక్టర్ ఎన్.ఎస్.పవన్ రెడ్డి సూర్య హాస్పిటల్

**నవతెలంగాణ-భద్రాచలం**

చక్కెర వ్యాధిని అదుపులో పెడితేనే కిడ్నీలకు రక్షణ ఉంటుందని చక్కెర వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే కిడ్నీల పై ప్రభావం తప్పదని సూర్య హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఎన్ఎస్.పవన్ రెడ్డి స్పష్టం చేశారు. చక్కెర వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు చక్కెర వ్యాధి బాధితులు తప్పక అనుసరించాల్సిన నియమాలపై డాక్టర్ ఎన్ఎస్ పవన్ రెడ్డి నవతెలంగాణకు వివరించారు.

### చక్కెర వ్యాధి రావడానికి మూల కారణం

కుటుంబ సభ్యుల్లో చక్కెర వ్యాధి బాధితులు ఉంటే వంశపార్యపరంగా వచ్చే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా శారీరక శ్రమ లేకపోవడం అధిక బరువు పెరగటం ఆహార నిబంధనలను పాటించకపోవడం జంక్ ఫుడ్డు అధికంగా తీసుకోవటం వంటి కారణాలతో చక్కెర వ్యాధి వచ్చే అవకాశం అధికంగా ఉంటుంది.

### చక్కెర వ్యాధి బాధితులు తీసుకోవలసిన జాగ్రత్తలు

చక్కెర వ్యాధి బాధితులు క్రమం తప్పకుండా ప్రతి నెల వైద్య పరీక్షలు చేపించుకోవాలి. క్రమం తప్పకుండా మందులు వాడాలి. వీటితోపాటు కచ్చితంగా ఆహారపు అలవాట్లు మార్చుకోవాలి. క్రమం తప్పకుండా ఉదయము లేక సాయంత్రం వ్యాయామం, కాలినడక తప్పనిసరిగా చేయాలి. శరీర గాయాలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వీలైనంతవరకు తీపి పదార్థాలకు దూరంగా ఉండాలి. ఆల్కహాల్ అలవాటు ఉంటే క్రమక్రమంగా తగ్గించుకోవాలి.



### చక్కెర వ్యాధిని గుర్తించడం ఎలా...?

మూత్రం ఎక్కువసార్లు రావడం, పదేపదే ఆకలి అవటం, అరికాళ్ళ మంటలు, నీరసం అలసట వంటి లక్షణాలు కనబడితే వెంటనే చక్కెర వ్యాధి పరీక్షలు చేపించుకోవాలి.

### ఏ వయసు వారికి చక్కెర వ్యాధి వచ్చే లక్షణాలు అధికంగా ఉంటాయి

కొన్ని సంవత్సరాల కిందటి వరకు 50 సంవత్సరాలు పైబడిన వారికే చక్కెర వ్యాధి సోకుతుందని అనుకునేవాళ్లం కానీ ఇప్పుడు 20, 30 సంవత్సరాల యువతీ, యువకులలో కూడా చక్కెర వ్యాధి వస్తుంది. గడిచిన ఐదు సంవత్సరాలను చూస్తే యువతలో చక్కెర వ్యాధి బాధితుల సంఖ్య అంతకంతకు పెరుగుతుంది. తమ కుటుంబ పూర్వీకులకు చక్కెర వ్యాధి ఉండటం శారీరక శ్రమ తగ్గిపోవడం యువత వ్యాయామానికి దూరంగా ఉండటం పని ఒత్తిడి వేగంగా మారుతున్న ఆహారపు అలవాట్లతోనే యువకులలో కూడా చక్కెర వ్యాధి వేగంగా విస్తరిస్తుందని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. గతంలో గ్రామీణ ప్రాంతాలలో చక్కెర వ్యాధి బాధితుల సంఖ్య తక్కువగా ఉండేది కానీ ఇప్పుడు పరిశీలిస్తే గ్రామాలలో కూడా చక్కెర వ్యాధి వేగంగా విస్తరిస్తుంది.

### చక్కెర వ్యాధితో శరీరం పై పడే ప్రభావం ఎలా ఉంటుంది

చక్రవాది నిర్లక్ష్యం చేస్తే శరీరంలో అనేక అవయవాలపై ఆ ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ప్రధానంగా కిడ్నీలపై చక్కెర వ్యాధి ప్రభావం అధికంగా ఉంటుంది. అంతేకాకుండా చూపు మందగించడం గుండె సంబంధిత సమస్యలు తలెత్తటం పక్షవాతం వచ్చే అవకాశం కూడా అధికంగా ఉంటుంది.

### సూర్య హాస్పిటల్‌లో చక్కెర వ్యాధికి ఎటువంటి వైద్యం అందిస్తున్నారు

సూర్య ఆసుపత్రిలో చక్కెర వ్యాధి బాధితుల కోసం అడ్వాన్స్ మెడిసిన్‌ని అందుబాటులో ఉంచుతున్నాం. ఇన్సులిన్ (ఇంజక్షన్) అవసరం రాకుండానే మందులతో చక్కెర వ్యాధిని అదుపులో ఉంచేందుకు కృషి చేస్తున్నాం. గతంలో ఇన్సులిన్ వాడిన బాధితుల సైతం ఇప్పుడు సూర్య ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న నాటినుండి ఇంజక్షన్లకు దూరంగా మందులతోనే చక్కెర వ్యాధిని అదుపులో ఉంచుకోగలుగుతున్నారు. చక్కెర బాధితుల జీవనశైలిని పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి వారికి కావలసిన కౌన్సిలింగ్ సైతం అందిస్తున్నాం. అధునాతన సాంకేతికత కలిగిన మిషనరీలతో మూత్ర రక్త పరీక్షలు చేసి నిర్దిష్టమైన రిపోర్టులతో వైద్యాన్ని అందిస్తున్నాం.

### వైద్యుల దినోత్సవం సందర్భంగా మీరిచ్చే సందేశం

నాలుగు రాష్ట్రాల సరిహద్దు కేంద్రమైన భద్రాచలంలో స్వేచ్ఛ వాతావరణంలో వైద్య సేవలను అందించే అవకాశాన్ని కల్పించిన ఈ ప్రాంత ప్రజలకు అధికారులకు రాజకీయ పక్ష నాయకులకు సూర్య హాస్పిటల్స్ తరపున అభినందనలు తెలియజేస్తున్నాం. నాటు వైద్యం సొంత వైద్యం వంటివాటికి స్వస్తి పలికి వైద్యులపై భరోసా ఉంచి వైద్య సేవలు పొంది సురక్షితంగా జీవించాలని కోరుతున్న. నిస్వార్ధ వైద్య సేవలను అందిస్తున్న తోటి వైద్యులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేస్తున్న.


# భద్రాద్రి జిల్లాలో రేడియాలజిస్ట్ సేవల్లో నూతన రికార్డ్


- అన్ని ఏజెన్సీ ఆసుపత్రుల్లో రేడియాలజిస్టులు
- అందుబాటులో టీఐఎఫ్ఎఫ్ఏ స్కాన్ సేవలు
- గిరిజన గర్భిణీలకు వరంగా మారనున్న స్కానింగ్ సేవలు

**నవతెలంగాణ-పాల్వంచ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రభుత్వ వైద్యరంగం మరో కీలక మైలురాయిని అధిగమించింది. జిల్లా వ్యాప్తంగా అన్ని ఏజెన్సీ ఆసుపత్రుల్లో రేడియాలజిస్టులను నియమించి, టీఐఎఫ్ఎఫ్ఏ స్కాన్ వంటి అత్యాధునిక స్కానింగ్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చి భద్రాద్రి వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు నూతన రికార్డును నెలకొల్పాయి. దూర ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన మాతశిశు వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జిల్లా అధికారులు దశలవారీగా తీసుకున్న చర్యలు ఫలితాన్నిస్తున్నాయి. గతంలోనే అన్ని ప్రధాన ఆసుపత్రుల్లో ప్రసూతి వైద్యులను నియమించడం ద్వారా ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రసూతి సేవలు గణనీయంగా మెరుగుపడ్డాయి. ఫలితంగా ప్రతి నెల డెలివరీలు, సిజేరియన్ శస్త్రచికిత్సలు, ట్యూబెక్టమీలు, ఇతర మాతృసేవలు పెరిగాయి. ఈ క్రమంలో రేడియాలజీ సేవలను మరింత బలోపేతం చేస్తూ, భద్రాచలం, ఎల్లందు, పాల్వంచ, మణుగూరు ఆసుపత్రుల్లో ఇప్పటికే టీఐఎఫ్ఎఫ్ఏ స్కాన్ సేవలు అందుబాటులో ఉండగా, అశ్వారావుపేట, చర్ల ప్రాంతాల్లో రేడియాలజిస్ట్‌ల కొరత ఒక ప్రధాన సవాలుగా నిలిచింది. గత కలెక్టర్ జితేష్ పాటిల్, డీసీహెచ్ఎస్ డా.రవి బాబు ప్రయత్నాలతో స్కానింగ్ యంత్రాలు సమకూర్చబడగా, ప్రస్తుత కలెక్టర్ అంకిత్ చొరవతో కొత్త రేడియాలజిస్ట్‌ను అశ్వారావుపేట, చర్ల ఆసుపత్రులకు నియమించి ఈ లోటును పూర్తిగా అధిగమించారు. గర్భంలోని శిశువు అవయవాల అభివృద్ధిని వివరంగా పరిశీలించి, పుట్టుకలో వచ్చే లోపాలను ముందుగానే గుర్తించేందుకు టీఐఎఫ్ఎఫ్ఏ స్కాన్ ఎంతో ఉపయోగపడుతుంది. ఇది గర్భిణీకి సకాలంలో సరైన వైద్య నిర్ణయాలు తీసుకునేందుకు సహాయపడుతూ తల్లి-శిశువు భద్రతను మెరుగుపరుస్తుంది. అలాగే గర్భిణీలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా ప్రయాణ సమయాన్ని, ఖర్చులను తగ్గిస్తుంది. ప్రత్యేకంగా పేద, గిరిజన గర్భిణీలకు ఈ సేవలు ఎంతో మేలు చేస్తాయని, ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుందని డాక్టర్ రవి బాబు తెలిపారు.








# వైద్యమే దైవంగా.. సేవే శ్వాసగా మార్చుకున్న మహోన్నత వ్యక్తి డాక్టర్ ఆదిమోహన్‌రావు



**వైద్య వృత్తి అనేది కేవలం ఉద్యోగం కాదు అది ప్రాణాలను కాపాడే పవిత్రమైన బాధ్యత. ప్రతి రోగిలో దేవుణ్ణి చూసి, ప్రతి చికిత్సలో మానవత్వాన్ని ప్రతిబింబింపజేసే వైద్యులే సమాజానికి నిజమైన ఆస్తి. అలాంటి అరుదైన వైద్యుల్లో ప్రముఖులు డా.ఆది మోహన్ రావుపై వైద్యుల దినోత్సవం సందర్భంగా నవతెలంగాణ అందిస్తున్న ప్రత్యేక కథనం.**




## భద్రాచలం ప్రజల ఆరోగ్య భరోసా

**నవతెలంగాణ-భద్రాచలం**

1964 నవంబర్ 30న ఆంధ్రప్రదేశ్‌లోని ఉలిమూరు అనే చిన్న గ్రామంలో జన్మించిన డా.ఆది మోహన్ రావు, చిన్నప్పటి నుంచే సమాజానికి ఉపయోగపడే వైద్యుడిగా ఎదగాలని సంకల్పించారు. ఆ సంకల్పమే ఆయనను గుంటూరు మెడికల్ కాలేజ్‌లో ఎంబీబీఎస్, అనంతరం గుల్బర్గా ఎం.ఆర్.మెడికల్ కాలేజ్‌లో ఎంఎస్ (జనరల్ సర్జరీ) చదివేలా చేసింది. గుంటూరులో ప్రముఖ సీనియర్ సర్జన్ వద్ద ప్రత్యేక శిక్షణ పొంది శస్త్రచికిత్స రంగంలో అపారమైన అనుభవాన్ని సంపాదించారు. గత 32 సంవత్సరాలుగా ఆయన భద్రాచలం, ఏజెన్సీ ప్రాంతాలతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంత ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తున్నారు. ఆయనకు రోగి ధనవంతుడా, పేదవాడా అనే తేడా లేదు. అవసరమైన సమయంలో చికిత్స అందించడం, ప్రాణాలను కాపాడటమే తన కర్తవ్యంగా భావిస్తారు.

1993 జూన్ 14న శ్రీ శ్రీనివాస నర్సింగ్ హోమ్‌ను స్థాపించి భద్రాచలం ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలకు నాంది పలికారు. కాలానుగుణంగా వైద్యరంగంలో వచ్చిన మార్పులను అందిపుచ్చుకుంటూ, 2023 జూన్ 14న మిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను స్థాపించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, అనుభవజ్ఞులైన వైద్యులు, సూపర్ స్పెషాలిటీ సేవలను భద్రాచలంలోనే అందుబాటులోకి తీసుకువచ్చి వేలాది కుటుంబాలకు కొత్త ఆశను అందించారు. మిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో న్యూరాలజీ, యూరాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్స్, లాప్రోస్కోపిక్ సర్జరీతో పాటు అత్యవసర వైద్య సేవలు, క్రిటికల్ కేర్, ఆధునిక నిర్ధారణ పరీక్షలు ఒకే చోట అందుబాటులో ఉన్నాయి. దీనివల్ల భద్రాచలం మాత్రమే కాకుండా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంత ప్రజలకు కూడా నాణ్యమైన వైద్యం చేరువైంది.

డా.ఆది మోహన్ రావు సేవలు ఆసుపత్రి గోడల మధ్య మాత్రమే పరిమితం కాలేదు. కాలిమేళ, మొండికుంట, రేఖపల్లి, కరకగూడెం, ఎదురల్లపల్లి, చింతూరు వంటి మారుమూల గ్రామాల్లో అనేక ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి వేలాది మంది గిరిజనులు, నిరుపేదలకు ఆరోగ్య పరీక్షలు, నిపుణుల సలహాలు, ఉచిత మందులు అందించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడంలో ఆయన చేసిన కృషి విశేషమైనది. అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సలను సైతం ధైర్యంగా స్వీకరించి విజయవంతంగా పూర్తి చేయడం, అత్యవసర పరిస్థితుల్లో సమయానికి స్పందించడం, రోగులతో వారి మాతృభాషలో మాట్లాడి ధైర్యాన్ని నింపడం ఆయన ప్రత్యేకత. ఆరోగ్యశ్రీ పథకాల ద్వారా నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందిస్తూ సమాజానికి తన వంతు సేవను అందిస్తున్నారు. అలాగే 250 మందికి పైగా వైద్య, నర్సింగ్, పరిపాలనా సిబ్బందికి ఉపాధి కల్పిస్తూ ఆరోగ్యరంగ అభివృద్ధికి కూడా విశేషంగా తోడ్పడుతున్నారు. పేదవాడికి నాణ్యమైన ప్రభుత్వ వైద్యం అందాల అన్న లక్ష్యంతో శ్రీ శ్రీనివాస నర్సింగ్ హోమ్ నందు ఆరోగ్య శ్రీ సేవలకు శ్రీకారం చుట్టారు డాక్టర్ ఆదిమోహన్ రావు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఆర్థో సేవలతో పాటు కిడ్నీ సంబంధిత శస్త్ర చికిత్సలను అందుబాటులోకి తీసుకొచ్చారు. కిడ్నీ సంబంధిత వ్యాధులకు అన్ని రకాల పరీక్షలతో పాటు కావలసిన వైద్యాన్ని ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదవాడి పై ఆర్థిక భారం పడకుండా చర్యలను చేపట్టారు డాక్టర్ ఆది మోహన్ రావు. 33 సంవత్సరాలుగా ఏజెన్సీ ప్రాంత వైద్య రాజుగా వెలుగుందుతున్న డాక్టర్ ఆది మోహన్ రావుకి "నవ తెలంగాణ" సాహితీ సంస్థ తరపున వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

## అత్యాధునిక వైద్యం..కోరా హాస్పిటల్ సొంతం

**నవతెలంగాణ-పాల్వంచ**

పాల్వంచ పట్టణంలో అత్యాధునిక వైద్య పరికరాలతో కోరా హాస్పటల్ వైద్య సేవలు అందిస్తున్నారు. చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కోరాశ్రీ యాదవ్.యం, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ జి.లాస్య ప్రత్యేక శ్రద్ధతో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. చిన్నపిల్లల్లో ఎదుగుదల లోపం పోస్టుగాహార లోపం ఎలర్జీ నెబ్యులైజర్ పల్స్ ఆక్సి మీటర్ జ్వరం జలుబు దగ్గు కామెర్లు మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ ప్లేట్లెట్స్ తగ్గుదల వాంతులు, విరోచనాలు, రక్తహీనత ఆయాసం నిమోనియా ఊపిరితిత్తులు సమస్యలు అస్తమ, థైరాయిడ్, ఫీట్స్, కడుపులో నొప్పి, తలనొప్పి, బొమ్మ నొప్పి, మైగ్రేన్ మొదలు వ్యాధులకు చికిత్స అందిస్తున్నారు. ప్రతిరోజు అన్ని రకాల టీకాలు అందుబాటులో ఉంటున్నాయని డాక్టర్ తెలిపారు. అలాగే డాక్టర్ జి.లాస్య





జనరల్ ఫిజీషియన్ వైద్యం సేవలు మెరుగు అందిస్తున్నారు. జ్వరం, వైరల్ ఫీవర్, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, బీపీ, షుగర్, థైరాయిడ్, రక్తహీనత, వాంతులు, విరోచనాలు, చికెన్ గున్యా, కామెర్లు ఊపిరితిత్తుల సమస్యలు, టీవీ, నిమోనియా, చాతినొప్పి, గుండెనొప్పి, మైగ్రేన్, కడుపులో నొప్పి, పక్షవాతం, బిట్స్ మూర్చ, ఆయాసం ,జలుబు, దగ్గు, కిడ్నీ, లివర్, గ్యాస్ ట్రబుల్, మూత్ర సంబంధిత వ్యాధులు, పైసనింగ్ కేసులు, కుక్క, పాము, తేలుకాటు, కాళ్లవతం, కీళ్ల నొప్పులు, మొదలవు అన్ని రకాల వ్యాధులకు చికిత్స అందజేస్తున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4:00 వరకు, సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9:00 వరకు ఈ వైద్య సేవలు అందుబాటులో ఉంటున్నాయి. అంతేకాకుండా డాక్టర్స్ పలు సూచనలు చేస్తున్నారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

## సింగరేణి కార్మికులకు అత్యాధునిక వైద్య సేవలు

- **ఉచిత వైద్య శిబిరాలు**
- **డీవైసీఎమ్ డాక్టర్ జ్యోతిర్మాయి**

**నవతెలంగాణ-మణుగూరు**

దక్షిణ భారతదేశంలో అతిపెద్ద పరిశ్రమ సింగరేణి, సిరుల తల్లి సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులకు మణుగూరు ఏరియాలో సింగరేణి కార్మికులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ 24 గంటలు కార్మికులకు అండగా ఉంటున్న ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్, సీనియర్ సర్జన్ డాక్టర్ జ్యోతిర్మాయితో నవతెలంగాణ ముఖాముఖి.

**ప్రస్తుతం ఓపీ సంఖ్య ఎలా ఉంటుంది?**

నిరంతరం శ్రమించే కార్మికులకు, విశ్రాంతి కార్మికులు వైద్య సేవలు అందిస్తున్నాం. రోజువారి అవుట్ పేషెంట్స్ సంఖ్య సరాసరి 300 పైగా ఉంటుంది.

**సరిపడా డాక్టర్లు ఉన్నారా?**

ప్రస్తుతం పదిమంది మెడికల్ ఆఫీసర్లు ఉన్నారు. స్పెషలిస్ట్ ఆఫీసర్లు, మత్తు డాక్టర్, అన్నపూర్ణ జనరల్ సర్జన్ డాక్టర్ జ్యోతిర్మయి లే కాకుండా అదనంగా 8 మంది పైగా మెడికల్ ఆఫీసర్లు ఉన్నారు. ఇంకా అదనంగా ముగ్గురు



స్పెషల్ మెడికల్ ఆఫీసర్లు అవసరం ఉన్నది. గైనకాలజిస్ట్, డెర్మటాలజిస్ట్, పిల్లల వైద్య నిపుణులు కావాలి. సింగరేణిలో పై అధికారులకు వినతులు ఇచ్చాం.

**కాంట్రాక్ట్ కార్మికులకు వైద్యం అందిస్తున్నారా?**

సింగరేణిలో పనిచేస్తున్న ప్రతి కాంట్రాక్ట్ కార్మికుడికి ఉచిత వైద్యం అందిస్తున్నాం. ప్రమాదంలో పూర్తి బాధ్యత మాది. మెరుగైన వైద్యం కోసం కాంట్రాక్ట్ కార్మికులను మెయిన్ ఆసుపత్రి కొత్తగూడెం తరలిస్తున్నాం.

**సింగరేణి ప్రభావిత ప్రజలకు వైద్య అందిస్తున్నారా?**

సింగరేణి సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా సింగరేణి ప్రభావిత గ్రామాలు, వలస ఆదివాసీ గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం. రక్త పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికీ అందిస్తున్నాం.

**సీజనల్ వ్యాధులు రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు?**

ఆసుపత్రి పరిసర ప్రాంతాలు, వార్డులలో నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది. సుచి శుభ్రత పాటించడంలో సిబ్బంది సిద్ధంగా ఉన్నారు. కార్మిక నివాస ప్రాంతాలలో దోమల అభివృద్ధి చెందకుండా ఉండేందుకు మలేరియా, డెంగ్యూ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలలో భాగంగా ఫాగింగ్ నిర్వహిస్తున్నాం.









పేజీ 15 డాక్టర్స్‌కు సెల్యూట్ ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవతెలంగాణ ప్రత్యేక అనుబంధం 01 బుధవారం, జులై 2026

# అధునాతన వైద్యం... మన ఖమ్మం

- అందుబాటులో మెడికల్ సదుపాయాలు
- వెయ్యి వరకు ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలలు
- ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్, నర్సింగ్ కళాశాలలు
- ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా రూ.10 లక్షలకు పైగా ఖర్చయ్యే వైద్యం

**నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి**

వివిధ రంగాల్లో రాష్ట్రంలోనే ముందంజలో ఉన్న ఉమ్మడి ఖమ్మం... వైద్యరంగంలోనూ దూసుకుపోతోంది. మెడికల్ పరంగా ఇక్కడ అన్ని రకాల వైద్య సౌకర్యాలు లభిస్తున్నాయి. హైదరాబాద్ తర్వాత తెలంగాణలోనే అత్యాధునిక వైద్య సౌకర్యాలు ఖమ్మం జిల్లాలోనే ఉన్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వెయ్యికి పైగా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయి. చుట్టుపక్కల రాష్ట్రాలు, జిల్లాల నుంచి కూడా పేషెంట్లు ఇక్కడికి వచ్చి జబ్బులు నయం చేసుకొని వెళుతున్నారు. ఖమ్మం జిల్లాతో పాటు నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, ఆంధ్ర ప్రదేశ్ లోని కష్ణ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల నుంచి కూడా ఇక్కడికి పేషెంట్లు వస్తుంటారు. ఖమ్మం జిల్లాలో 484 ప్రైవేట్ హాస్పిటల్స్, 108 స్కాన్ సెంటర్స్, 22 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 5 ప్రాథమికోన్నత వైద్యశాలలు, 224 సబ్ సెంటర్స్, 161 ఆమ్ సెంటర్స్, 9 బస్తీ దవాఖానలు, ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో ఒక్కొక్క మెడికల్ కళాశాల, అటు భద్రాద్రి కొత్తగూడెం లో మరో ప్రభుత్వ మెడికల్ కాలేజ్, ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో కలిపి 300కు పైగా హాస్పిటల్స్ తో ఉమ్మడి ఖమ్మం జిల్లా వైద్యరంగం విస్తరించి ఉంది. ఖమ్మం జిల్లా ప్రధాన ఆసుపత్రిలోనూ అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి.

ఆస్పత్రిలో మాతా శిశు సంరక్షణ కేంద్రం, కార్డియాక్ సెంటర్, డయాగ్నస్టిక్ సెంటర్, సిటీ స్కాన్ సౌకర్యాలు కల్పించారు. నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నందుకు గాను జిల్లా కేంద్ర ఆసుపత్రికి అనేక జాతీయ స్థాయి అవార్డులు సైతం వచ్చాయి. అటు భద్రాచలంలోని ప్రభుత్వ వైద్యశాల సైతం అవార్డులు అందుకుంది. ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలలో హృద్రోగగ్రస్తుల కోసం నెలకొల్పిన ప్రత్యేక విభాగం అనేక మందికి ప్రాణాపాయ స్థితిలో వైద్య సేవలు అందించి ప్రాణం పోసింది. రూ.10 లక్షలకు పైగా వెచ్చిస్తేనే లభించే ట్రీట్మెంట్ ను సైతం ఇక్కడా పైసా ఖర్చు లేకుండా అందిస్తుండటం గమనార్హం.

**పేరెన్నికగన్న ప్రైవేటు ఆసుపత్రులు**

ఖమ్మం జిల్లా కేంద్రంలో పేరెన్నికగన్న ప్రైవేట్ ఆస్పత్రిలో అనేకం ఉన్నాయి. అత్యాధునిక డయాగ్నటిక్ సెంటర్లను సైతం అందుబాటులో ఉంచారు. మమతా మెడికల్ కళాశాలకు అనుబంధంగా పనిచేస్తున్న మమతా హాస్పిటల్ లో సూపర్ స్పెషాలిటీ సేవలు రాయితీపై లభిస్తున్నాయి. హైదరాబాద్ విశాఖపట్నం తిరుపతి విజయవాడ కేంద్రంగా కొనసాగుతున్న కార్పొరేట్ ఆసుపత్రి అంకుర హాస్పిటల్‌కు ఖమ్మంలోనూ బ్రాంచి ఉండటం గమనార్హం. అత్యాధునిక డయాగ్నస్టిక్ సౌకర్యాలు ఉన్న డాల్ఫిన్ సెంటర్ బ్రాంచి ఖమ్మంలో ఉంది. డిజిటల్ రేడియోగ్రఫీ, అల్ట్రా సౌండ్, లాబొరేటరీ మెడిసిన్, డిజిటల్ ఎంఆర్ఐ 1.5 టి, కంప్యూటెడ్ టోమోగ్రఫీ (ఎండిసిటి) పరీక్షలు నిర్వహించేందుకు అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయి. టోటల్ డయాగ్నొసిస్ సొల్యూషన్స్ సర్వీసెస్ సైతం లభిస్తున్నాయి. 1.5 టెస్లా, ఎమ్మారై, ఎండీసీటీ, మామోగ్రఫీ, 4డి కలర్ డోప్లర్, డిజిటల్ ఎక్స్ రే, ఈఈజీ, ఈసీజీ అండ్ ఈఎన్ఎంజీ, హిస్టో పాథాలజీ, పుల్లీ ఎక్విప్మెంట్ ల్యాబ్, డయాగ్నసిస్ సర్వీసెస్ అనేకం నగరంలో లభిస్తున్నాయి. ఖమ్మంలో 30 ఏళ్ల క్రితం స్థాపించిన బుగ్గ వీటి ఈఎన్టీ హాస్పిటల్ కు హైదరాబాదులోనూ బ్రాంచ్ ఉంది. ఒకప్పుడు ముంబయి, హైదరాబాద్ వంటి పెద్ద నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉన్న పెల్వి ఎస్టాబ్లర్ సర్జరీ ఖమ్మం జిల్లా కేంద్రంలోనూ లభిస్తోంది.

**మల్టీస్పెషాల్టీ... ఫెర్టిలిటీ సెంటర్లు సైతం...**

మల్టీ స్పెషాలిటీ, ఎమర్జెన్సీ, అతి పెద్ద ట్రామా కేర్ సెంటర్లు, ఫెర్టిలిటీ సెంటర్లు సైతం ఖమ్మంలో ఉన్నాయి. టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్లు, ఎటువంటి గైనిక్ సమస్యలనైనా నయం చేయగల సామర్థ్యం ఉన్న నిపుణులు, ల్యాపరోస్కోపిక్ సేవలు, అత్యాధునిక గ్యాస్ట్రో వైద్య సౌకర్యాలు ఖమ్మంలో లభిస్తున్నాయి. కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నప్పటికీ హైదరాబాదుతో పోల్చితే ఖమ్మంలో ఫీజులు కూడా కొంతమేర తక్కువగా ఉండటంతో వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి పేషెంట్స్ ఇక్కడికి వైద్యం కోసం వస్తున్నారు. ఎంత పెద్ద జబ్బు వచ్చినా నయం చేయగల నిపుణులు, ఆధునిక వైద్య సౌకర్యాలు ఖమ్మం లో ఉండటం ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు.













# గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవలు

## సమన్వయంతోనే జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డులు

- వైద్య శాఖకు కలెక్టర్ అభినందనలు
- వైద్య సిబ్బందికి ప్రశంస పత్రాలు
- వైద్యాధికారులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు

**నవతెలంగాణ-పాల్వంచ**

గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించడం గర్వకారణం అని కలెక్టర్ అంకిత్ ప్రశంసించారు. జిల్లా వైద్య విధానం పరిషత్ ఆసుపత్రుల సిబ్బందికి ప్రశంస పత్రాల అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గిరిజన ప్రాంతంగా ఉన్న జిల్లాలో నాణ్యమైన వైద్య సేవలను అందించడం ఎంతో సవాలుతో కూడుకున్నదైనా, జిల్లా వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేసి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం అభినందనీయమని తెలిపారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాలు ఎక్కువగా ఉన్న ఈ జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడం ద్వారా ప్రజల ఆరోగ్య స్థితిని మెరుగుపరచడంలో వైద్య శాఖ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. గతంలో మారుమూల గ్రామాలకు సరైన రహదారి, కమ్యూనికేషన్ సదుపాయాలు లేకపోవడం వల్ల వైద్య సేవలను సమర్థవంతంగా అందించడంలో అనేక సమస్యలు ఎదురయ్యాయని గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా అందుబాటులోకి రావడంతో చర్ల, గుండాల వంటి దూర ప్రాంతాల్లో కూడా అత్యాధునిక వైద్య సేవలను అందించడం సాధ్యమైందని తెలిపారు. టెలీమెడిసిన్, డిజిటల్ కనెక్టివిటీ, మొబైల్ వైద్య సేవల ద్వారా ప్రజలకు సమయానికి చికిత్స అందించడం సాధ్యమవుతోందని చెప్పారు. ఈ విజయానికి ఆశా కార్యకర్తల నుండి ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, వైద్యులు, జిల్లా స్థాయి అధికారులు వరకు అందరి సమన్వయం ముఖ్య కారణమని కలెక్టర్ అన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించడం వల్లనే జిల్లాకు రాష్ట్ర స్థాయిలో అత్యున్నత అవార్డులు లభించాయని తెలిపారు. ఇది జిల్లాకు గర్వకారణమని అన్నారు. జిల్లా వైద్య శాఖ ఇదే ఉత్సాహంతో ముందుకు సాగి, రాబోయే రోజుల్లో రాష్ట్ర స్థాయితో పాటు దేశ స్థాయిలో కూడా అగ్రస్థానంలో నిలిచేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడంతో పాటు, ప్రతి పల్లె, ప్రతి గిరిజన ప్రాంతానికి ఆరోగ్య సేవలు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుత సంవత్సరంలో సాధించిన విజయాలను కొనసాగిస్తూ, వచ్చే సంవత్సరం కూడా మరిన్ని ప్రతిష్టాత్మక అవార్డులు జిల్లాకు తీసుకురావాలని వైద్య సిబ్బందిని ప్రోత్సహించారు. సేవా భావంతో పనిచేసే వైద్య సిబ్బంది వల్లే ప్రజల నమ్మకం పెరుగుతుందని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం అత్యంత ముఖ్యమని అన్నారు.








# ప్రజల ఆరోగ్య సంరక్షణకు అంకితమైన వైద్యులకు వందనం




**నవతెలంగాణ-పాల్వంచ**

ప్రతి సంవత్సరం జూలై 1న భారతదేశంలో జాతీయ డాక్టర్స్ డేను నిర్వహిస్తారు. ఈ రోజున ప్రముఖ వైద్యుడు, విద్యావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు, పశ్చిమ బెంగాల్ రెండో ముఖ్యమంత్రి డాక్టర్ విధాన్ చంద్ర రాయ్ జయంతి, వర్ధంతి రెండూ ఒకే రోజున (జూలై 1) రావడం విశేషం. ఆయన దేశ వైద్య రంగానికి చేసిన విశేష సేవలను స్మరించుకుంటూ ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

వైద్యులు తమ సేవాభావంతో కోట్లాది మంది ప్రాణాలను కాపాడుతూ సమాజానికి అమూల్యమైన సేవలను అందిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లోనూ, అంటువ్యాధుల సమయంలోనూ తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తుంటారు.

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యుల సేవలను గుర్తించి వారికి కృతజ్ఞతలు తెలియజేయడం ప్రతి పౌరుడి బాధ్యత. ఈ సందర్భంగా పలు ఆసుపత్రులు, వైద్య సంస్థలు మరియు స్వచ్ఛంద సంస్థలు వైద్యులను సన్మానిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాయి.

"వైద్యో నారాయణో హర్షి"అనే సూక్తికి తగినట్లుగా ప్రజల ఆరోగ్యమే పరమావధిగా సేవలందిస్తున్న ప్రతి వైద్యుడికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు.



# అన్ని సర్జరీలకు కేరాఫ్ సురక్ష హాస్పటల్

- ఖమ్మంలో అత్యాధునిక ట్రామా కేర్ సెంటర్
  సురక్ష వైద్యులు వరుణ్ తక్కళ్ళపల్లి

**నవతెలంగాణ-గాంధీ చౌక్**



ఖమ్మం నగరంలోని సురక్ష హాస్పటల్ అన్ని సర్జరీలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచింది. పెసెంట్ ఒక్కసారి హాస్పటల్ కు వస్తే అన్నిరకాల వైద్య సేవలు ఇక్కడే వుండాలనే ధ్యేయంతో హాస్పటల్ ను ప్రారంభించగా ఆద్యేయం నెరవేరే దిశగా వైద్యులు వైద్యం అందిస్తున్నారు. హాస్పటల్ ను స్థానిక కర్నాటక బ్యాంక్ కాంప్లెక్స్ లోకి మార్చబడిందని అత్యాదునిక పరికరాలతో వైద్య సేవలు అందిస్తున్నట్లు వైద్యులు వరుణ్, గౌతమ్ తెలిపారు.

**సురక్ష హాస్పటల్ ప్రత్యేకతలు**

సురక్ష హాస్పటల్ ప్రారంభానికి ముందు స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ లు వేరుగా వుండేవి ఒక ఎండి,ఒక ఎంఎస్ మాత్రమే ఉండేవారు ఆతర్వాత హయ్యర్ ట్రీట్ మెంట్ కు రిఫర్ చేసుకోవాల్సి వచ్చేది ఎం సి హెచ్ డి ఎం వరకు వెళ్లాల్సి వచ్చేది కాబట్టి సురక్షలో స్పెషాలిటీ సూపర్ స్పెషాలిటీలను ఒకేసారి ఒకే చోట చేర్చారు జనరల్ డిపార్ట్మెంట్లు జనరల్ మెడిసిన్ జనరల్ సర్జరీ ఆర్థోపెడిక్ గైనకాలజిస్ట్ స్పెషాలిటీ డిపార్ట్మెంట్లు న్యూరాలజీ న్యూరో సర్జరీ యూరాలజీ ఇవన్నీ ఒకే చోట చేర్చారు ఒకసారి పేషెంట్ సురక్షకు వస్తే వివిధ పరీక్షల కోసం బయటకు వెళ్లాల్సిన పని లేకుండా అన్ని రకాల డయాగ్నస్టిక్స్ సర్వీసెస్ అందిస్తున్నారు ఒక ఎమ్మారై స్కాన్ మినహా ల్యాబ్ అల్ట్రా సౌండ్ స్కాన్ ఎక్రే సౌకర్యాలు ఉన్నాయి క్లిష్టమైన పేషెంట్స్ వస్తే అందరూ డాక్టర్లు ఒకేచోట ఉండటం వల్ల చర్చించుకుని చికిత్స చేస్తున్నారు.

**సురక్ష ఆర్థో ప్రత్యేకతలు**

సురక్ష లో టోటల్ ఆర్తో కేర్ ఇస్తున్నారు ఆర్థోపెడిక్ లో చాలా బాగాలు ఉంటాయి ఒకటి కీళ్ల మార్పిడి యాక్సిడెంట్ జరిగి చేతులు కాళ్లు విరిగితే అదొక విభాగం పెల్వి ఎస్టా బ్లర్ సర్జరీ,కీళ్ళవాతం,స్పైన్ ఇవి ఐదు ఒకేచోట ఉండటాన్ని టోటల్ ఆర్థోపెడిక్ కేర్ అంటాం. ఆర్థోపెడిక్ లో ఏమి చేసినా ఆ తర్వాత ఫిజియోథెరపీ అనేది కీలకం. కీళ్ళ మార్పిడి లో అడ్వాన్సెస్‌లిలిఒకప్పుడు కీళ్ల మార్పిడి అనేది అరుదైన సర్జరీ కానీ ఇప్పుడు సాంకేతిక సాంకేతికత వృద్ధి చెందడం నిపుణులు ఎక్కువ వాడడంతో హైదరాబాద్ ముంబై కే కాకుండా ఇప్పుడు చాలాచోట్ల కీళ్ల మార్పిడి చేస్తున్నారు .ఇక తొంటి మార్పిడి విషయానికి వస్తె ఒకప్పుడు ప్రాసశిస్లు మార్చేవారు.ఆ తరువాత అందుబాటులోకి వచ్చిన సిమెంటెడ్ హిప్ రీప్లేస్ మెంట్, అన్ సిమెంట్డ్ హిప్ రీప్లేస్ మెంట్ కూడా చేస్తున్నారు.

పెల్వి ఎస్టా బ్లర్ సర్జరీలి ఆర్థోపెడిక్స్ లో అత్యంత క్లిష్టమైన సర్జరీ విభాగం పెల్వి ఎస్టాబ్లర్ సర్జరీ రోడ్డు ప్రమాదాలు వాటివి చోటు చేసుకున్నప్పుడు పేషెంట్ నడుం మీదుగా లారీ ట్రాక్టర్లు బస్సులు అటుకు వెళుతుంటాయి ఈ క్రమంలో నడుములో ఉన్న ఎముకలన్నీ విరిగిపోతాయి ఆ నడుం లో ఉన్న ఎముకలనే పెల్వి ఏ ష్ట బ్లర్ అంటారు. వెన్నుపూస నుంచి నడుముకు సపోర్టు ఇచ్చేది పెల్వి నడుం నుంచి కాళ్లకు సపోర్ట్ ఇచ్చేది ఎస్టాబ్లర్ ఎందుకు కష్టమంటే ఆ ప్రాంతంలో అందులోనే మూత్ర సంచివి గర్భసంచి మలంపై పు వంటివి ఉంటాయి ఈ సర్జరీ చేసేందుకు యూరాలజిస్ట్ జనరల్ సర్జరీ ఆర్థోపెడిక్ సర్జరీ నిపుణులు స్థానికంగా ఉన్నారు.

**వర్షా కాలంలో పాములతో జాగ్రత్త**
**సురక్ష హాస్పటల్ వైద్యులు డాక్టర్ రుద్ర గౌతమ్**



వర్షాకాలంలో పాములు ఎక్కువగా సంచరిస్తుంటాయి. ఇటువంటి సమయంలో రైతులు,వ్యవసాయ కూలీలు,ఇతరత్రా వర్కర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సురక్ష ట్రామా అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వైద్యులు,కన్సల్టెంట్ ఫీజిషియన్ డాక్టర్ రుద్ర గౌతమ్ నరేష్ పేర్కొన్నారు.పాము కాటు వేస్తే ఎలాంటి భయాందోళన అవసరం లేదని, విషానికి విరుగుడు ఇస్తే సరిపోతుందన్నారు.పాముకాట్లు రెండు రకాలని,వీటిలో ఒకటిరక్తానికి,మరొకటి నరాలకు సంబంధించినది అని అన్నారు. రక్తపింజర వంటి పాములు రక్తానికి సంబందించినది అన్నారు.ఇవి కాటు వేసినప్పుడు రక్తం గడ్డ కడుతుందనినరాలు చిట్లుతాయని తెలిపారు.శరీర భాగాల నుంచి బ్లీడింగ్ అవుతుందన్నారు.రెండో రకం నరాలపై ప్రభావం చూపే పాముకాటు విషయానికి వస్తె తాచుపాము,కట్ల పాము వంటివి కాటు వేసినప్పుడు సకాలంలో వైద్యం అందకపోతే కనురెప్పలు వుబ్బటం,పక్షవాతం లాగా వచ్చి ప్రాణాపాయ స్థితికి మనిషి చేరుకుంటారు అని వెల్లడించారు.పాము ఏదైనా కాటు వేసిన 15నిమిషాల్లో స్థానిక పీ హెచ్ సి లకు వెళ్ళి ప్రాథమిక వైద్యం తీసుకొని గంట లోపు తమ వద్దకు వస్తె ప్రాణాపాయం నుంచి బయట పడేస్తామని తెలిపారు.విరుగుడు ఇంజక్షన్ లు ఇవ్వడం కాటువేసిన చోట శుభ్రం చేయడం,ఆక్సిజన్ పెట్టడం వంటి వైద్యం అందించాలన్నారు.వర్షాకాలంలో రాళ్ళు,పొదలు,మట్టి పనులు చేసేవారు మొకాళ్ళ కింది వరకు వుండే దుస్తులుదరించాలన్నారు.చేతులకు ఖచ్చితంగా గ్లౌజ్ వేసుకోవాలన్నారు.

# నొప్పిలేని మోకాలి మార్పిడి చికిత్సతో కొత్త జీవితం

- అత్యాధునిక సాంకేతికతతో విజయవంతంగా శస్త్రచికిత్సలు చేస్తున్న హెల్తీషై హాస్పిటల్
- వైద్యులు డాక్టర్ చంద్రకాని హరికృష్ణ



**నవతెలంగాణ-గాంధీచౌక్**


ప్రస్తుత కాలంలో మోకాళ్ల నొప్పితో బాధపడుతున్న వారికి అత్యాధునిక సాంకేతికతతో నొప్పిలేని మోకాలి మార్పిడి చికిత్స అందుబాటులో ఉందని ఖమ్మం, సూర్యాపేట హెల్తీషై హాస్పిటల్ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ చంద్రకాని హరికృష్ణ తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడుతూ ఆధునిక మోకాలి మార్పిడి శస్త్రచికిత్సల ప్రత్యేకతలను వివరించారు. గతంలో మోకాలి మార్పిడి అంటే పెద్ద శస్త్రచికిత్స, అధిక నొప్పి, కోలుకోవడానికి నెలల సమయం పడుతుందనే భయంతో చాలామంది చికిత్సను వాయిదా వేసుకునేవారని తెలిపారు. అయితే ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి వచ్చిన మినిమల్లి ఇన్వేసివ్ సర్జరీలు, ఆధునిక అనస్థీషియా పద్ధతులు, ఫాస్ట్ రికవరీ ప్రోటోకాల్స్ వల్ల మోకాలి మార్పిడి సురక్షితమైన, తక్కువ నొప్పితో కూడిన చికిత్సగా మారిందన్నారు.

**నవీన మోకాలి మార్పిడి చికిత్సల ప్రయోజనాలు**

చిన్న కోత (ఇన్‌సిజన్)తో శస్త్రచికిత్స
కండరాలకు తక్కువ నష్టం
నొప్పిని తగ్గించే ఆధునిక నర్వ్ బ్లాక్ టెక్నిక్
24 నుంచి 48 గంటల్లోనే నడక ప్రారంభించే అవకాశం
ఆస్పత్రిలో ఉండే రోజులు తగ్గడం
4 నుంచి 6 వారాల్లో సాధారణ జీవితానికి చేరుకునే అవకాశం
విజయవంతమైన శస్త్రచికిత్స తర్వాత 15 నుంచి 20 సంవత్సరాల వరకు మెరుగైన జీవన నాణ్యత

50 సంవత్సరాలు దాటిన వారు, తీవ్రమైన మోకాళ్ల నొప్పి వల్ల నడవలేకపోతున్న వారు, మందులు, ఫిజియోథెరపీతో ప్రయోజనం పొందని వారు, నొప్పి కారణంగా రోజువారీ పనులు చేయలేక ఇబ్బంది పడుతున్న వారు వైద్యుల సలహా మేరకు మోకాలి మార్పిడి చికిత్సను పరిశీలించవచ్చని సూచించారు. హెల్తీషై హాస్పిటల్‌లో అత్యాధునిక సాంకేతికతతో తక్కువ నొప్పి, వేగవంతమైన కోలుకునే విధానంలో మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మోకాళ్ల నొప్పితో జీవితాన్ని పరిమితం చేసుకోకుండా, సరైన సమయంలో సరైన చికిత్స తీసుకుంటే తిరిగి చురుకైన జీవితం గడపవచ్చని డాక్టర్ చంద్రకాని హరికష్ణ పేర్కొన్నారు.



అనుదినం... జనస్వరం Advt Spl. Feature
నవతెలంగాణ
ప్రత్యేక అనుబంధం | 01 బుధవారం, జూలై 2026

# కీళ్లు, ఎముకల వైద్యానికి చిరునామా జాగృతి ఆర్థోపెడిక్ హాస్పిటల్

- రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఆర్థోపెడిక్ వైద్య సేవలు





**నవతెలంగాణ-భద్రాచలం**

కీళ్లు, ఎముకలు, తొంటి, మోకాలు, తదితర ఆర్థోపెడిక్ వైద్య సేవలకు శాశ్వత చిరునామాగా నిలుస్తుంది జాగృతి ఆర్థోపెటిక్ హాస్పిటల్. భద్రాచలం పట్టణంలోని జీసిసి కార్యాలయం ఎదురుగా డాక్టర్ దేవరాజ్ నేతృత్వంలో నిర్వహించబడుతున్న జాగృతి ఆర్థోపెడిక్ హాస్పిటల్ లో రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఆరోగ్యశ్రీ పథకం కింద ఆర్థోపెడిక్ శస్త్ర చికిత్సలను అందుబాటులోకి తీసుకొచ్చారు. తెలంగాణ ప్రాంత ప్రజలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ఆంధ్రప్రదేశ్ ప్రాంత ప్రజలకు ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ పథకంతో పాటు ఒడిస్సా ఛత్తీస్గఢ్ మధ్యప్రదేశ్ తదితర ఇతర ప్రాంతాలకు చెందిన ప్రజలకు సైతం ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఉచితంగా ఆర్థోపెటిక్ ఆపరేషన్లను డాక్టర్ దేవరాజ్ నిర్వహిస్తున్నారు. ఎముకలు కీళ్ల మోకాలు తుంటి తదితర సమస్యలకు అత్యాధునిక పద్ధతిలో శాస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారు. పాలీట్రామా న్యూరో సర్జరీ సదుపాయాన్ని సైతం భద్రాచలం పట్టణంలోని జాగృతి హాస్పటల్ లో అందుబాటులోకి తీసుకువచ్చారు. వెన్నుపూస సయాటికా తదితర సమస్యలకు సైతం చికిత్సను అందిస్తున్నారు. ఆరోగ్యశ్రీ కార్డు లేని పేదలకు సైతం అతి తక్కువ ధరలకే ఆర్థోపెటిక్ శస్త్ర చికిత్సలను అందిస్తున్నారు డాక్టర్ దేవరాజ్. ఆర్థోపెడిక్ రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగి ఉన్న దేవరాజ్ ఇటీవల కాలంలో అనేక కష్టతరమైన ఆపరేషన్లను విజయవంతంగా నిర్వహించి రోగులను సాధారణ స్థితికి తీసుకువచ్చారు. ఇటీవల అశ్వాపురం మండలానికి చెందిన మహిళ ప్రమాదంలో చేయి ఎముక పూర్తిగా విరిగిపోగా కొత్తగూడెంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకున్న సదరు మహిళ రెండు నెలలు గడుస్తున్న తన చెయ్యి యథాస్థితికి రాకపోవటంతో తప్పనిసరి పరిస్థితులలో జాగృతి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దేవరాజ్ నీ సంప్రదించారు. మహిళా చేతి ఎముక క్రమ పద్ధతిలో అతకపోవడంతో తన చేయి యథాస్థితికి వచ్చే అవకాశం కష్ట సాధ్యం కాగా సదరు మహిళకు డాక్టర్ దేవరాజ్ తనకున్న అనుభవం సమయస్ఫూర్తితో మరోసారి ఆపరేషన్ నిర్వహించి మహిళా చేతిని యధాస్థితికి తీసుకురాగలిగారు. జిల్లా కేంద్రంలో వైద్యులు చేసిన ఆపరేషన్ విఫలమైతే ఏజెన్సీ కేంద్రంలో ఆర్థోపెడిక్ సేవలు అందిస్తున్న డాక్టర్ దేవరాజ్ దానిని చక్కదిద్దడంతో సదరు మహిళ కుటుంబ సభ్యులు డాక్టర్ దేవరాజ్ వైద్య అనుభవాన్ని అభినందిస్తున్నారు. ఇటువంటి అనేక ఆర్థోపెడిక్ సమస్యలకు పరిష్కారం చూపుతూ సుదీర్ఘకాలంగా భద్రాద్రి ప్రజల మన్ననలు పొందుతున్న డాక్టర్ దేవరాజ్ భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని ఈ ప్రాంత ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# ఏజెన్సీ ప్రాంత వైద్య వరప్రదాయిని "కిమ్స్" హాస్పిటల్స్

- అందుబాటులోకి అన్ని రకాల కార్పొరేట్ వైద్య సేవలు




**నవతెలంగాణ-భద్రాచలం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే భద్రాచలం పట్టణంలో ఉన్నటువంటి కిమ్స్ హాస్పిటల్ ద్వారా అన్ని రకాల కార్పొరేట్ వైద్య సేవలు ఏజెన్సీ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. పట్టణంలోని చర్ల రోడ్డులో గల ప్రభ శంకర్ ప్లాజాలో నిర్వహించబడుతున్న కిమ్స్ హాస్పిటల్ అనుభవం అర్హత కలిగిన వైద్యులచే అధునాతన వైద్య పరికరాలతో వైద్య సేవలను అందిస్తూ ఏజెన్సీ ప్రాంత వైద్య వరప్రదాయనిగా నిలుస్తుంది. ప్రధానంగా గుండె, రక్తనాల వైద్య నిపుణులు డాక్టర్ డి.కృష్ణ కిషోర్, డాక్టర్ ఎం.సాయి తేజ రెడ్డి, ఇలా నేతృత్వంలో కోరోనరి ఎంజియో గ్రామ్, ప్రైమరీ స్టంట్, పేస్ మేకర్ అమర్చుట, బెలూన్ సర్జరీలను అందుబాటులోకి తీసుకువచ్చారు. న్యూరో సర్జరీ వైద్య నిపుణులు డాక్టర్ కిరణ్ కుమార్ ఆదిమూలం నేతృత్వంలో తల, వెన్నుముక గాయాలు, యాక్సిడెంట్లు, స్పైనల్ ఫుజన్, బ్రెయిన్ హేమరేజ్ అండ్ ట్యూమర్స్ సమస్యలకు చికిత్సలను అందిస్తున్నారు. డాక్టర్ బి.హరికృష్ణ జనరల్ మెడిసిన్ ఆధ్వర్యంలో షుగరు, బిపి, థైరాయిడ్, పాము, తేలు, కాటు, పాయిజన్ కేసులకు సత్వర చికిత్సలను అందిస్తూ ఎన్నో వందల మంది ప్రాణాలను కాపాడుతున్నారు. కీళ్ల, ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ ఏ.ప్రసాద్ రాజు నేతృత్వంలో మోకాలు, తుంటి, భుజం, కీళ్ల మార్పిడి, వెన్నుముక్క సర్జరీలు, ఫుట్ అండ్ యాంకిల్ సర్జరీలు ఈ ప్రాంత ప్రజలకు సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకొచ్చారు. అంతేకాకుండా చర్మవ్యాధుల సమస్యలతో బాధపడుతున్న రోగుల కోసం డాక్టర్ గొల్ల అనూష డెర్మటాలజీ నేతృత్వంలో అన్ని రకాల చర్మ వ్యాధులు, సోరియాసిస్, బొల్లి, లైంగిక సమస్యలు కుష్టు, సుఖ వ్యాధులకు చికిత్సలను అందిస్తున్నారు. అంతేకాకుండా చిన్న పిల్లల వైద్య నిపుణురాలైన డాక్టర్ ఎం.మౌనిక రెడ్డి నేతృత్వంలో చిన్న పిల్లలకు తరచూ వచ్చే వైరల్ సీజనల్ జ్వరాలు, నిమ్ము, హస్తమా, వాంతులు, విరోచనాలు, పచ్చకామెర్లు, తదితర సీజనల్ వ్యాధులకు అత్యాధునిక పద్ధతిలో వైద్యాని అందిస్తున్నారు. అంతేకాకుండా ఏజెన్సీ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న కిడ్నీ మూత్రపిండాల సమస్యల పరిష్కారం కోసం డాక్టర్ మురకొండ వినోద్ కుమార్ నేతృత్వంలో కిడ్నీ సంబంధిత సంబంధిత సమస్యలకు చికిత్సను అందిస్తున్నారు. కిడ్నీ ఫెయిల్యూర్, కిడ్నీ బయాప్సీ, హిమో డయాలసిస్, కిడ్నీ మార్పిడి వారికి ప్రత్యేక చికిత్సలను కిమ్స్ ఆస్పత్రిలో అందుబాటులోకి తీసుకొచ్చారు. 24 గంటల పాటు డాక్టర్ వెంకట కృష్ణ నేతృత్వంలో క్రిటికల్ కేర్ వైద్య సేవలు అందిస్తున్న కిమ్స్ హాస్పిటల్ ప్రముఖ రేడియాలజి బుఫ్రాఫర్ హీన్ సారథ్యంలో స్కానింగ్ ఎక్రే ఈసీజీ తదితర పరీక్షలను నిర్వహించి వ్యాధులను నిర్దిష్టంగా నిర్ధారించి వైద్య సేవలను అందిస్తున్నారు. అడ్వాన్సుడ్ డిజిటల్ ఎక్రే సిటీ స్కాన్ అడ్వాన్స్ ల్యాబ్ అల్ట్రా సౌండ్ వంటి అధునాతన వైద్య పరికరాలతో అన్ని రకాల పరీక్షలను నిర్వహిస్తున్నారు. అన్ని రకాల వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిన కిమ్స్ హాస్పిటల్ సింగరేణి ఉద్యోగులు సింగరేణి రిటైర్ ఉద్యోగులు ఐటీసీ టీజీజెన్కో, టీజీ ట్రాన్స్కో, టీజీ పోలీస్, ఎస్‌పీఎఫ్ ఉద్యోగులకు ఆరోగ్య భద్రత ద్వారా కాస్ట్ లెస్ వైద్య సేవల సదుపాయాన్ని కల్పిస్తున్నారు. అంతేకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రియంబర్స్మెంట్ సౌకర్యాన్ని కూడా కిమ్స్ ఆస్పత్రి వారు అందిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల సౌకర్యార్థం సాధారణ ఫీజులతోనే కార్పొరేట్ వైద్య సేవలను అందిస్తున్న కిమ్స్ హాస్పిటల్ ఈ ప్రాంత వైద్య వరప్రదాయని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

# బేబీ పుట్టిన వెంటనే తల్లిపాలు తాగించాలి

- శ్రీ పిల్లల హాస్పిటల్ డాక్టర్ జె.శ్రీకాంత్



**నవతెలంగాణ-కొత్తగూడెం టౌన్**

బేబీ పుట్టిన వెంటనే తల్లిపాలు తాగించాలని, బేబీ పుట్టగానే మొదటి గంటలు/రోజుల్లో తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు శ్రీ పిల్లల హాస్పిట్ డాక్టర్ జే.శ్రీకాంత్ నవతెలంగాణతో తెలిపారు.

**స్కిన్-టు-స్కిన్ కాంటాక్ట్ :** పుట్టిన వెంటనే తల్లి ఛాతీపై బేబీని ఉంచాలి. ఇది బేబీ శరీర ఉష్ణోగ్రత, షుగర్ లెవెల్స్ స్థిరంగా ఉంచుతుంది, బ్రెస్ట్ ఫీడింగ్ మొదలవ్వడానికి సహాయపడుతుంది.

**బ్రెస్ట్ ఫీడింగ్ :** మొదటి గంటలోనే పాలు ఇవ్వడం మొదలుపెట్టాలి. మొదట వచ్చే ముర్రుపాలు కొలొస్ట్రమ్‌లో యాంటీబాడీస్ ఎక్కువ. ఇది బేబీకి మొదటి వ్యాక్సిన్ లాంటిది.

**ఉష్ణోగ్రత :** నవజాత శిశువులు త్వరగా చలికి గురవుతారు. తలతో సహా శరీరం మొత్తం పొడిగా తుడిచి, వెచ్చగా కప్పాలి. గది ఉష్ణోగ్రత 25-28°C ఉండేలా చూడండి.

**బొడ్డు తాడు జాగ్రత్త :** బొడ్డు మొదలు పొడిగా, శుభ్రంగా ఉంచాలి. 1-2 వారాల్లో అదే రాలిపోతుంది. డాక్టర్ చెప్తే తప్ప ఏదీ రాయకండి. తడి అయితే ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంది.

**కంటి, చర్మ సంరక్షణ :** డాక్టర్లు కళ్ళకు డ్రాప్స్ వేస్తారు. విటమిన్ కే ఇంజెక్షన్ ఇస్తారు. మొదటి 24 గంటలు స్నానం చేయించవద్దు. శరీరంపై ఉండే వెర్నిక్స్ పొర సహజ రక్షణ ఇస్తుంది.

మూత్రం, మల విసర్జన : మొదటి 24 గంటల్లో బేబీ మూత్రం పోయాలి, నల్లటి మలం మెకోనియం విసర్జించాలి. లేకపోతే వెంటనే డాక్టర్‌కు చెప్పాలి.

**ఇన్ఫెక్షన్ నుంచి రక్షణ :** బేబీని ఎత్తుకునే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. జలుబు, దగ్గు ఉన్నవారు దూరంగా ఉండాలి. కిస్ చేయడం అవాయిడ్ చేయండి.

**పడుకోబెట్టే విధానం :** ఎప్పుడూ వెల్లకిలా పడుకోబెట్టాలి. తల ఒకవైపుకు తిప్పి ఉంచండి. దిండు, బొమ్మలు, దుప్పట్లు ముఖానికి దగ్గరగా ఉంచవద్దు.

**చేయకూడనివి :** పుట్టగానే బేబీ పొట్ట క్లీన్ చేయకూడదు. చర్మం మీద ఉన్న తెల్లని పొరను క్లీన్ చేయొద్దు. బేబీకి నీళ్ళు, తేన ,మిగతావి ఏవి తాగించకూడదు తల్లిపాలు తప్ప. చెవిలో, ముక్కులో, బోడ్డు మీద నూనె పోయకూడదు.

డాక్టర్‌ను వెంటనే కలవాల్సిన సంకేతాలు : పాలు తాగకపోవడం, ఎక్కువసేపు నిద్రపోవడం, జ్వరం 100.4 °F కంటే ఎక్కువ, శ్వాస వేగంగా తీసుకోవడం, చర్మం పసుపు రంగుకు మారడం, మూలుగు.

ఇవి సాధారణ సూచనలు మాత్రమే. మీ బేబీ ఆరోగ్యం కోసం పీడియాట్రీషియన్ సలహా తప్పనిసరిగా తీసుకోండి. ఏదైనా డౌట్ ఉంటే హాస్పిటల్‌కు కాల్ చేయడానికి వెనుకాడకండి.






# ఆధునిక వైద్య సేవలకు కేరాఫ్ టీఆర్ఆర్ హాస్పిటల్

• **ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ తోట లక్ష్మణ్**

**నవతెలంగాణ-గాంధీచౌక్**

ఆధునిక వైద్య సేవలను అందిస్తూ టీఆర్ఆర్ హాస్పిటల్ ఖమ్మం జిల్లాలో విశ్వసనీయ వైద్య సంస్థగా నిలుస్తోందని ఆ ఆస్పత్రి యజమాని, ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ తోట లక్ష్మణ్ తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడుతూ ఆస్పత్రిలో అందిస్తున్న ప్రత్యేక వైద్య సేవలను వివరించారు. గత పదేళ్లుగా ఆర్థోపెడిక్ రంగంలో సేవలందిస్తూ 4,500కు పైగా శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. జాయింట్ రీప్లేస్‌మెంట్ (కీళ్ల మార్పిడి), ఆర్థ్రోస్కోపిక్, స్పైన్ సర్జరీలలో విశేష అనుభవం కలిగి ఉన్నట్లు చెప్పారు. టీఆర్ఆర్ హాస్పిటల్‌లో ప్రమాదాలు లేదా ఇతర కారణాలతో విరిగిన ఎముకలకు అత్యాధునిక శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అరిగిపోయిన మోకాళ్లు, తుంటి కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు, మోకాళ్ల, భుజం లిగమెంట్ గాయాలకు ప్రత్యేక చికిత్సలు అందిస్తున్నామని పేర్కొన్నారు. వంకరగా అతికిన ఎముకలను సరిచేసేందుకు ఆధునిక ఇలిజారోవ్ రింగ్ ఫిక్సేటర్ పద్ధతిని ఉపయోగిస్తున్నామని తెలిపారు. ఈ విధానం ద్వారా క్లిష్టమైన ఎముకల సమస్యలను



సమర్థవంతంగా పరిష్కరిస్తున్నామని చెప్పారు. చాలా కాలంగా మానని గాయాలకు ఓజోన్ థెరపీ, వాక్ డ్రెస్సింగ్ వంటి ఆధునిక చికిత్సా విధానాలను అందుబాటులోకి తీసుకువచ్చామని వెల్లడించారు. ఈ చికిత్సల ద్వారా దీర్ఘకాలిక గాయాలు వేగంగా మానేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రోగులకు నాణ్యమైన వైద్యం, ఆధునిక సాంకేతికత, అనుభవజ్ఞులైన వైద్య సేవలను అందించడమే తమ లక్ష్యమని, ప్రతి రోగికి వ్యక్తిగత శ్రద్ధతో చికిత్స అందిస్తున్నామని డాక్టర్ తోట లక్ష్మణ్ తెలిపారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

• **డాక్టర్ ఎన్. బాలకృష్ణ**

**నవతెలంగాణ-ఏన్కూర్**



వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం తీవ్రంగా ఉన్నందున ప్రజలు తమ ఆరోగ్యం పట్ల మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) వైద్యాధికారి డాక్టర్ సంధ్యాల బాలకృష్ణ హెచ్చరించారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని 'నవ తెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడిన ఆయన.. వాతావరణ మార్పులు, పరిసరాల్లో నిలిచే వాన నీటి వల్ల డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఇళ్ల చుట్టూ ఉండే మంచి నీటి నిల్వల్లో వృద్ధి చెందే 'ఏడిస్' దోమ కాటుతో డెంగ్యూ, చికున్‌గున్యా వ్యాపిస్తాయని, తీవ్రమైన జ్వరం, కీళ్ల నొప్పులు, కళ్ల చుట్టూ నొప్పి, వాంతులు వీటి ప్రధాన లక్షణాలని వివరించారు. అలాగే, కలుషిత నీరు, ఆహారం వల్ల టైఫాయిడ్, పచ్చకామెర్లు, వైరల్ జ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని, పాత టైర్లు, కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ డబ్బాలను ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. దోమల నివారణకు నీటి గుంటల్లో కిరోసిన్ లేదా కొబ్బరి నూనె పిచికారీ చేయడంతో పాటు, రాత్రి వేళల్లో తప్పనిసరిగా దోమ తెరలు వాడాలన్నారు. ప్రతిఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగుతూ, వేడివేడి పోషకాహారాన్ని భుజించాలని, బయట దొరికే కలుషిత ఆహారానికి దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. పొలాలకు, బయటకు వెళ్లి వచ్చిన వెంటనే స్నానం చేసి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. జ్వరం, నీరసం వంటి లక్షణాలు కనిపిస్తే సొంత వైద్యం చేసుకోకుండా తక్షణమే వైద్యులను సంప్రదించి రక్తపరీక్షలు చేయించుకోవాలన్నారు. ఏన్కూరు పీహెచ్‌సీలో అన్ని రకాల రక్త పరీక్షలతో పాటు నాణ్యమైన వైద్య సేవలు, మందులు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, రోగులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డాక్టర్ బాలకృష్ణ కోరారు.

# సంతానలేమి సమస్యకు పరిష్కారం శ్రీ హవీషా సంతాన సాఫల్య కేంద్రం

• **తక్కువ ఖర్చుతో అత్యాధునిక**

• **ఐవీఎఫ్ సేవలు: డాక్టర్ పారా ఉషా**

**నవతెలంగాణ-గాంధీచౌక్**

సంతానలేమి సమస్యతో బాధపడుతున్న దంపతులకు తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్య సేవలు అందిస్తూ శ్రీ హవీషా సంతాన సాఫల్య కేంద్రం విశ్వసనీయ కేంద్రంగా నిలుస్తోందని ఆ కేంద్రం వ్యవస్థాపకురాలు డాక్టర్ పారా ఉషా తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడుతూ సంతానోత్పత్తి చికిత్సలో అందిస్తున్న సేవలను వివరించారు. ప్రస్తుతం ప్రతి ఆరుగురు దంపతుల్లో ఒక జంట సంతానలేమి సమస్యను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యతో మానసికంగా కుంగిపోవడంతో పాటు అధిక మొత్తంలో డబ్బు ఖర్చు చేస్తున్న దంపతులకు అందుబాటు ధరల్లో నాణ్యమైన చికిత్స అందించాలనే ఉద్దేశంతో శ్రీ హవీషా సంతాన సాఫల్య కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తాను జన్మించిన ఖమ్మం నగరానికే అత్యాధునిక సంతానోత్పత్తి వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ఈ కేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. తక్కువ ఖర్చుతో సమర్థవంతమైన చికిత్స అందిస్తూ అనేక మంది సంతానలేమితో బాధపడుతున్న దంపతులకు తల్లిదండ్రులయ్యే ఆనందాన్ని కల్పించామని పేర్కొన్నారు. ఐవీఎఫ్, ఐయూఐ వంటి ఆధునిక సంతానోత్పత్తి విధానాలతో పాటు క్లిష్టమైన కేసులను కూడా విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అత్యాధునిక



సాంకేతికత, అనుభవజ్ఞులైన స్పెషలిస్ట్ వైద్య బృందం, ఆధునిక చికిత్సా విధానాలతో అనేక మంది దంపతులకు విజయవంతమైన ఫలితాలు అందిస్తున్నామని చెప్పారు. తక్కువ వ్యయంతో నాణ్యమైన వైద్య సేవలు అందించడం వల్ల ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు విజయవాడ, వరంగల్, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి కూడా దంపతులు చికిత్స కోసం వస్తున్నారని తెలిపారు. సంతానలేమి సమస్యను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే నిపుణులైన వైద్యులను సంప్రదించి సరైన చికిత్స తీసుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని డాక్టర్ పారా ఉషా సూచించారు.

# వ్యాయామం తప్పని సరే..

• **ప్రముఖ గుండె వైద్య నిపుణులు**

**డాక్టర్ సీతారాం నాయక్..**

**నవతెలంగాణ-ఖమ్మం**

ఈ ఉరుకుల పరుగుల జీవితంలో మన ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ... వ్యాయామం.... నడక... నిత్యం నిర్వహిస్తూ... సమతుల్య ఆహారాన్ని స్వీకరిస్తూ.. ఆరోగ్యాన్ని కాపాడుకున్నప్పుడే మానవుని గుండె పదిలంగా ఉంటుందని ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ సీతారాం నాయక్ అన్నారు. మానవ జీవన శైలిలో మార్పులపై అవగాహన పొందుతూ.... రక్తనాళాల సమస్యలను మా గుండె వైద్యులచేత నిర్ధారించేసుకుంటూ... మానవుని



ఆయుష్షును పంచుకునే విధంగా వ్యవహరించాలి. గుండె అనారోగ్యంగా ఉందంటే ఛాతిలో నొప్పి, మెట్లు ఎక్కేటప్పుడు ఆయాసం రావడం, కళ్ళు తిరగటం, మైకం వచ్చి పడిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. మద్యపానం, ధూమపానం, గుట్కా పాన్ మసాలా తినడం వంటివి గుండె జబ్బుకు కారణం.

# గర్భిణీలు జంక్ ఫుడ్స్ కి దూరంగా ఉండాలి




• **మానసిక ప్రశాంతత అవసరం**

• **డాక్టర్ సంఘమిత్ర (గైనకాలజిస్ట్ ) స్ప్రింగ్ హాస్పిటల్**

**నవతెలంగాణ-మణుగూరు**



గర్భిణీలు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ సంఘమిత్ర డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణకు వివరించారు. మహిళలు గర్భం దాల్చిన దగ్గరనుంచి ఆహారపు అలవాట్లు చిన్నతనం నుంచి తల్లిదండ్రులు గారాబంగా పెంచడం జంక్ ఫుడ్ తినడం వల్ల అదే అలవాటు గర్భవతి అయిన తర్వాత కూడా కొనసాగిస్తూ ఉంటారు. కానీ అది తల్లికి బిడ్డకు చాలా ప్రమాదకరం. రక్తహీనత గర్భిణీకి ప్రథమ శత్రువు లాంటిదని అన్నారు. క్రమమైన వైద్యం ద్వారా రక్తహీనతను పూర్తిగా తొలగించవచ్చు అన్నారు. తాజా కూరగాయలు, పండ్లు, పాలు, గుడ్లు, చేపలు ఆరోగ్యవంతంగా ఉంచుతాయన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో గర్భం దాల్చిన దగ్గర్నుంచి బెడ్ రెస్ట్ పేరుతో విశ్రాంతి తీసుకోవడం వంటివి చేస్తూ ఉంటారు. తల్లిదండ్రులు, భర్త వారిని అమితంగా ఆహారం తీసుకోవాలని ప్రోత్సహిస్తుంటారు. ఇది కూడా మంచిది కాదన్నారు. ఎక్కువగా కూర్చోవడం వల్ల కండరాలు పట్టుకుపోయి ఇబ్బందులు వస్తాయి. చక్కెర వ్యాధి, రక్త పోటు వచ్చే అవకాశం ఉందన్నారు. శారీరక శ్రమతోనే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఎక్సర్ సైజ్ చేస్తూ డాక్టర్ సలహాలు పాటించాలన్నారు. పౌష్టికాహారం తగు మోతాదులు తీసుకోవాలని అన్నారు. అమితంగా ఆహారం తీసుకోవడంతో ఉపయోగ లేదన్నారు. గర్భిణీలకు మానసిక ప్రశాంతత అవసరమన్నారు. గర్భవతి సమయంలో ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా ప్రశాంత జీవనం కోసం రోజువారి పనులు సహజంగా ఇంటి పనులు చేసుకుంటూ పోవాలి అన్నారు. తద్వారా కడుపులో పెరిగే శిశువు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. తమ ఆసుపత్రి వచ్చేవారికి ఎలాంటి ఆహారం తీసుకుంటే తల్లి, పిల్లలు సుఖంగా ఉంటారో గర్భిణీలకు కౌన్సెలింగ్ ఇస్తూ ఇస్తామని అన్నారు. సుఖ ప్రసవంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. స్ప్రింగ్ హాస్టల్ ప్రారంభం కాకముందు 10 సంవత్సరాలు సింగరేణిలో వైద్య సేవలు అందించానని తెలిపారు. ప్రజలకు సేవలందించేందుకు స్వతహాగా ప్రసూతి ఆసుపత్రిని ప్రారంభించారు. స్ప్రింగ్ ప్రసూతి ఆస్పత్రి ద్వారా వైద్య సేవలు అందిస్తూ, నర్సింగ్ పూర్తి చేసిన మహిళలకు, ప్రత్యక్షంగా పరోక్షంగా అనేక మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు విస్తృత సేవలు అందిస్తూ తమకంటూ ప్రత్యేక స్థానం నిలబెట్టుకున్నారు. స్ప్రింగ్ ఆస్పత్రిలో పనిచేసే వారితో కుటుంబ సభ్యులుగా ఉంటూ ప్రొఫెషనల్ గా వైద్య ప్రస్థానాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నారు.






# భద్రగిరితో 20 ఏళ్ల అనుబంధం 'మెడి లైఫ్ హాస్పిటల్స్'

## ఏజెన్సీలో మొదటిసారిగా "టె నాక్ట్ ప్లేస్" ఇంజక్షన్ అందుబాటులోకి తీసుకువచ్చిన డాక్టర్ బి.వి.సీతారామరాజు

- మెడి లైఫ్ హాస్పిటల్‌లో చక్కెర, రక్తపోటుతో పాటు గ్యాస్ట్రో, నెఫ్రాలజీ సేవలు
- నాన్న స్ఫూర్తితోనే వైద్యం పట్ల అంకితభావం
- డాక్టర్ బి.వి.సీతారామరాజు

**నవతెలంగాణ-భద్రాచలం**



భద్రాచలం పట్టణంతో పాటు ఈ పరిసర ప్రాంత ప్రజలతో 20 సంవత్సరాల విడదీయలేని అనుబంధాన్ని ఏర్పరచుకున్నారు మెడి లైఫ్ హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ బి.వి సీతారామరాజు. ఏజెన్సీ మొదటి తరం వైద్యులైన డాక్టర్ బి.వి సుబ్బరాజు కుమారుడైన సీతారామరాజు తండ్రి మాటను జవ దాటని రామయ్య పేరుని సార్థకం చేసుకుంటూ తండ్రి స్ఫూర్తితో ఈ ప్రాంతంలోనే వైద్య సేవలను అందిస్తున్నారు డాక్టర్ సీతారామరాజు. వైద్య విద్యలో జనరల్ మెడిసిన్ పూర్తిచేసిన డాక్టర్ సీతారామరాజు 2006 ఆగస్టు నెలలో పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టాండ్ ఎదురుగా మెడి లైఫ్ హాస్పిటల్‌ని ప్రారంభించారు. భద్రాచలం ఏజెన్సీలో మొట్టమొదటి జనరల్ మెడిసిన్ వైద్యుడిగా గుర్తింపు పొందిన సీతారామరాజు అతి తక్కువ కాలంలోనే ఈ ప్రాంతంలో వర్షాకాలంలో ప్రభల్లే విష జ్వరాలకు నమ్మకమైన వైద్యాన్ని అందిస్తూ ప్రత్యేక గుర్తింపును పొందారు. గుండె సంబంధిత సమస్యలకు చక్కెర రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులకు అత్యాధునికమైన వైద్యాన్ని అందిస్తున్నారు డాక్టర్ బి.వి సీతారామరాజు.

### 'టే నాక్ట్ ప్లేస్" ఇంజక్షన్ వినియోగించిన మొట్టమొదటి వైద్యులు

హార్ట్ ఎటాక్ వస్తే మరణము తప్ప మరో మార్గం లేని ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలంలో 2009 సంవత్సరంలోనే హార్ట్ ఎటాక్ బాధితుడికి "టేనాక్ట్ ప్లేస్"ఇంజక్షన్‌ని అందించి ప్రాణాలను కాపాడి కార్పొరేట్ వైద్యానికి సవాల్ విసిరారు డాక్టర్ సీతారామరాజు. నాటినుండి ఎంతోమంది హార్ట్ ఎటాక్ బాధితులను సత్వర చికిత్సను అందించి ప్రాణాలను కాపాడటంలో మెడిలైఫ్ హాస్పిటల్ ఓ మైలురాయని చెప్పా లి. విష జ్వరాలతో కోమా స్థాయిలో ఉన్న రోగులకు సైతం వైద్యాన్ని అందించి ప్రాణాలను కాపాడి ఏజెన్సీ ప్రాంత సంజీవనిగా మెడిలైఫ్ హాస్పిటల్స్ నిలిచిందని చెప్పాలి.

### మెడి లైఫ్ హాస్పిటల్లో మల్టీ స్పెషాలిటీ సేవలు

మెడి లైఫ్ హాస్పిటల్‌లో డాక్టర్ బి.వి.సీతారామరాజు నేతృత్వంలో గుండె చక్కెర రక్తపోటు పక్షవాతం, సమస్యలకు వైద్యాన్ని అందించటంతో పాటు సీజనల్ జ్వరాలు, టైఫాయిడ్, డెంగ్యూ, మలేరియా, తదితర సమస్యలకు వైద్య సేవలను 20 ఏళ్లుగా అందిస్తున్నారు. అంతేకాకుండా డాక్టర్ పి.రాహుల్ నేతృత్వంలో నెఫ్రాలజీ సేవలను సైతం అందుబాటులోకి తీసుకొచ్చారు. డాక్టర్ బి.కృష్ణంరాజు సర్జికల్ గ్యాస్ట్రో అప్రాలజిస్ట్ నేతత్వంలో గ్యాస్ అజీర్ణం జాండీస్ ఫ్యాటీ లివర్ పెద్ద పేగు సమస్య తదితర కడుపు సమస్యలకు వైద్య సేవలను మెడి లైఫ్ హాస్పిటల్లో అందిస్తున్నారు. దీర్ఘకాలిక జీర్ణకోశ పేగు పూత కాలేయ సమస్యలకు అత్యాధునిక పద్ధతిలో లెప్రోస్కోపీ సర్జరీ అందుబాటులోకి తీసుకొచ్చారు. డాక్టర్ సురేష్ కుమార్ నేతృత్వంలో అత్యాధునిక పద్ధతిలో గొంతు, ముక్కు సంబంధిత వ్యాధులకు చికిత్సను అందిస్తున్నారు. వర్షాకాలంలో సంభవించే ట్రాన్సిస్ టర గొంతు ముక్కు సంబంధిత వ్యాధులకు అత్యధిక పద్ధతిలో శాస్త్ర చికిత్సను సైతం డాక్టర్ సురేష్ కుమార్ నేతృత్వంలో మెడి లైఫ్ హాస్పిటల్‌లో అందిస్తున్నారు.

### నాన్న స్ఫూర్తితోనే వైద్యం పట్ల అంకితభావం

**డాక్టర్ బి.వి.సీతారామరాజు**

కనీస సౌకర్యాలు కూడా లేని రోజులలోనే భద్రాచలం ఏజెన్సీలో వైద్య సేవలను అందించిన నాన్న గారు డాక్టర్ సుబ్బరాజు స్ఫూర్తితోనే ఈ ప్రాంతంలో అంకితభావంతో కూడిన వైద్యాన్ని అందిస్తున్నాను. నాన్న రోగుల పట్ల చూపించే శ్రద్ధ జబ్బు తగ్గాక ఆ బాధితుడు నాన్న పై చూపించే ప్రేమ గౌరవాన్ని ప్రత్యక్షంగా చూస్తూ పెరిగాను. అందువల్లే వైద్యం పట్ల అంకితభావం ఏజెన్సీ లోనే వైద్యసేవలందించాలన్న లక్ష్యం కలిగిందని చెప్పాలి. వైద్యరంగం రోజు రోజుకి అభివృద్ధి చెందుతుంది. మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకొని ఈ ప్రాంత ప్రజలకు అత్యాధునిక వైద్యాన్ని అందుబాటులోకి తీసుకు రాగలుగుతున్నాము. సాధారణ జ్వరాలకే మృతి చెందే రోజుల నుండి అత్యంత ప్రమాదకరమైన వ్యాధులపై కూడా పై చేయి సాధించే స్థాయికి వైద్యరంగం అభివృద్ధి చెందింది. వ్యాధులకు మందులు ఇవ్వటమే మా బాధ్యత అని ఊరుకోకుండా వ్యాధులు ప్రబలకుండా తీసుకో వాల్సిన జాగ్రత్తలు పై కూడా ప్రజలకు ఈ ప్రాంత వైద్యులు అవగాహన కల్పిస్తున్నారు. స్వేచ్ఛా వాతావరణంలో వైద్యాన్ని అందించే అవకాశాన్ని కల్పిస్తున్న ఈ ప్రాంత ప్రజలకు ప్రజాప్రతినిధులకు అధికారులకు అభినందనలు చెప్పడంతోపాటు నాతో పాటు వైద్య సేవలు అందిస్తున్న తోటి వైద్యులకు వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు మెడి లైఫ్ హాస్పిటల్ తరఫున తెలియజేస్తున్నాం.

# అందరి నడక ప్రభుత్వ ఆసుపత్రి వైపే..

- ప్రజల ఆదరాభిమానాలు చూరగొంటున్న 100 పడకల దవాఖాన
- ఏజెన్సీ ప్రాంత ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్యం

**నవతెలంగాణ-మణుగూరు**





ధనిక, పేద తారతమ్య భేదాలు లేకుండా వైద్యం సేవల కోసం ప్రజలందరూ ప్రభుత్వ దవఖానకు వెళ్తున్నారు. డాక్టర్లు, ఆస్పత్రి సిబ్బంది పేషెంట్లకు భరోసా ఇస్తున్నారు. ఇది ప్రస్తుతం 100 పడకల ఆసుపత్రి పై ప్రజలు అనుకుంటున్నా విధానం. పినపాక నియోజకవర్గం కేంద్రమైన మణుగూరు సబ్ డివిజన్ కేంద్రంగా 100 పడకల ఆసుపత్రిలో 24 గంటల మెరుగైన వైద్య సౌకర్యం డాక్టర్లు, సిబ్బంది అందిస్తున్నారు. అత్యుత్తమ వైద్య సేవలతో ఏజెన్సీ ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారు. పేద ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్యం అందిస్తున్నామని ప్రాంతీయ వైద్యశాల సూపరింటెండెంట్ ముత్తినేని గౌరీ ప్రసాద్ తెలిపారు. ఏరియా 100 పడకల ఆసుపత్రి సూపరింటెండెంట్ ముత్తినేని డాక్టర్ గౌరీ ప్రసాద్ ఆధ్వర్యంలో అత్యుత్తమ వైద్య సేవలు అందుతున్నాయని సాధారణ ప్రజలు కొనియాడుతున్నారు. 2009లో ఆనాటి రాష్ట్ర వైద్య శాఖ ఆరోగ్య మంత్రి సంభాని చంద్రశేఖర్ 30 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేశారు. దీనినే అనంతరం 2014లో 3 కోట్ల 15 లక్షలతో 30 పడకల నుండి 100 పడకల వైద్యశాలగా రూపాంతరం చెంది, నేడు ప్రజల మన్ననలు పొందుతున్నది. 2017 వాటినుండి సుమారు 6 సంవత్సరాలపాటు సరైన సిబ్బంది వైద్య సౌకర్యాలు లేక నిరుపయోగముగా ఉన్నది. దీని కారణంగా ఈ ప్రాంత ప్రజలకు ఆధునిక వైద్యం అందుబాటులోనికి రాకుండా పోయింది. ప్రభుత్వ దవాఖానకు వెళితే జబ్బు నయం అవుతుందని ప్రజల్లో నమ్మకం ఏర్పడింది. మెరుగైన వైద్యం అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఏరియా హాస్టల్ సూపర్డెంట్ డాక్టర్ ముత్తినేని గౌరీ ప్రసాద్‌తో నవతెలంగాణ ముఖాముఖి.

### 1.రోజువారి ఓపీ సంఖ్య ఎంత?

**డాక్టర్:** మణుగూరు 100 పడకల ఆస్పత్రిలో సాధారణంగా ప్రతిరోజూ 300 నుండి 400 వరకు సాధారణ ఓపీ నమోదు అవుతున్నది. సీజనల్ సమయంలో 600 పైగానే ప్రజలు వైద్యం కోసం వస్తూ ఉంటారు. 100 నుండి 120 పైగా ఇన్ పేషెంట్లు ఉంటున్నారు.

### 2.వంద పడకల ఆసుపత్రిలో సరైన సిబ్బంది ఉన్నారా?

**డాక్టర్** :వంద పడకల ఆస్నత్రి పూర్తిగా నిర్వహణ కొనసాగాలంటే 27 మంది డాక్టర్లు అవసరం ఉన్నది. ప్రస్తుతం 12 మాత్రమే ఉన్నారు ఇంకా 15 మంది డాక్టర్లు అవసరం ఉన్నది ప్రస్తుతం నలుగురు ఎంబిబిఎస్, ఒక జనరల్ సర్జన్, ఇద్దరు గైనకాలజిస్ట్, ఇద్దరు ఏనస్థటిస్ట్ డెంటల్, ఆర్థో, రేడియాలజిస్ట్ , చిన్నపిల్లల వైద్యులు ఫిజీషియన్ డాక్టర్లు ఉన్నారు. ఇంకా ఈఎన్‌టీ, ఆప్తమాలజిస్ట్, మరో చిన్న పిల్లల వైద్యులు అవసరం ఉన్నది.

### 3.స్పెషలిస్ట్ నర్సులు ఎంతమంది

**డాక్టర్:** వృత్తి నైపుణ్యత శిక్షణ పొందిన నరులు ఉన్నారు. ప్రతి నెల సుమారు 80 నుండి 100 మందికి పైగా కాన్పులు నిర్వహిస్తున్నారు. ఉత్తమమైన సేవలను అందిస్తున్నారు మా డాక్టర్ల బృందం నర్సులు. 33 మంది వృత్తి నైపుణ్యత నర్సుల అవసరం ఉన్నది. ప్రస్తుతం 18 మంది మాత్రమే పనిచేస్తున్నారు. ఇంకా 15 ఖాళీలు ఉన్నవి.

### 4.కేసుల వివరాలను తెలుపగలరు?

**డాక్టర్ :** ఇప్పటివరకు రోజుకు 35 మందికి పైగా కిడ్నీ వ్యాధి బాధితులకు డయాలసిస్ నిర్వహిస్తున్నారు ఆరోగ్యశ్రీ కేసులు మైనర్, మేజర్ ఆపరేషన్లు నిర్వహించాము. వర్షాకాలం సీజనల్ ప్రాణాంతక వ్యాధులు కేసులు పెరుగుతున్నాయి. ములుగు జిల్లా ఏటూరు నాగారం, మంగపేట, రాజుపేట, మణుగూరు, కరకగూడెం, పినపాక, అశ్వాపురం మండలాల నుండి ఎక్కువగా సీజనల్ వ్యాధులు మలేరియా డెంగ్యూ వైరల్ జనాలు టైఫాయిడ్ పాయిజనింగ్ పాము తేలుకాటులు ప్రమాదాల కేసులు ఎక్కువగా వస్తున్నాయి. గుండె, బ్రెయిన్ స్ట్రోక్ బాధితులు వస్తున్నారు. 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తున్నాము.

### 5.ఇంకా ఏమేమి సౌకర్యాలు అవసరం?

**డాక్టర్:** ప్రస్తుతం హాస్పిటల్లో ఐసీయూ లేని కారణంగా ప్రతి క్రిటికల్ కేసును భద్రాచలం తరలించాల్సి వస్తుంది. ఐసీయూని ఏర్పాటు చేసినట్లయితే భద్రాచలం వెళ్లకుండా ఇక్కడే ప్రాణాలు కాపాడే అవకాశాలు ఉన్నాయి. వెంటనే ఐసీయూ కావాలి. ఆర్థో ఎక్విప్మెంట్, సీఏఆర్ఎం మిషన్ లేని కారణంగా మేజర్ ఆపరేషన్లు చేయలేకపోతున్నాను. ప్రస్తుతం హాస్పిటల్‌కి ఎంతో అవసరం ఉన్నది డాక్టర్స్ డే సందర్భంగా వైద్య వృత్తిలో పనిచేస్తున్న వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.










అనుదినం... జనస్వరం నవతెలంగాణ Advt Spl. Feature ప్రత్యేక అనుబంధం | 01 బుధవారం, జూలై 2026

# అత్యవసర వైద్య సేవలకు చిరునామా

# డాక్టర్ రమేష్ ఐ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్


డా॥ ఎ. రమేష్ చంద్ర
M.B.B.S., D.A, FIAMS

- **గుండె నుండి కంటి వరకూ అన్ని రకాల వైద్య సేవలు ఒకే చోట**
- **సామాజిక మాధ్యమాల ద్వారా వైద్యాన్ని చేరువ చేస్తున్న డాక్టర్ రమేష్ చంద్ర**

**నవతెలంగాణ-భద్రాచలం**

గుండె ఊపిరితిత్తుల సమస్యలే కావచ్చు విష జ్వరాలతో రక్త కణాలు పడిపోయి కోమాలోకి చేరి ఉండవచ్చు పాయిజన్ యాక్సిడెంట్ కేసులే కావచ్చు ఏ అత్యవసర వైద్యం కావాలన్నా అది కేవలం రమేష్ ఐ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లోనే అందుతుంది అనటంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డులో డాక్టర్ రమేష్ చంద్ర డాక్టర్ నీలిమ లా నేతృత్వంలో నిర్వహించబడుతున్న రమేష్ ఐ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ స్థాపించిన నాటి నుండి ఎన్నో వందల మంది అత్యవసర క్రిటికల్ కేసులను హైదరాబాద్ విజయవాడ ఖమ్మం వంటి నగరాలకు తరలి వెళ్లే అవసరం లేకుండా ఇక్కడే అత్యవసర వైద్యాన్ని అందించి ఏజెన్సీ సంజీవినిగా నిలిచారు. చక్కెర రక్త పోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులకు అధునాతన పద్ధతిలో వైద్య సేవలను అందిస్తున్నారు. లాప్రోస్కోపిక్ శాస్త్ర చికిత్సలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్న రమేష్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ గుండెపోటు, గుండె వైఫల్యానికి అత్యవసర వైద్య సేవలను అందించేందుకు 24 గంటల పాటు వైద్య సేవలను అందుబాటులో ఉంచుతున్నారు. క్రానిక్ కిడ్నీ డిసీజెస్ థైరాయిడ్ ఊపిరితిత్తులు ఇన్ఫెక్షన్ తదితర క్లిష్టతరమైన సమస్యలకు కార్పొరేట్ ఆసుపత్రి స్థాయిలో వైద్యాన్ని అందిస్తున్నారు డాక్టర్ రమేష్ చంద్ర. అనుభవం అర్హత కలిగిన నర్సింగ్ సిబ్బంది అధునాతన సౌకర్యాలతో ఐసీయూ అంబులెన్స్ సౌకర్యం రమేష్ ఐ అండ్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ ప్రత్యేకతని చెప్పాలి. నూతన సాంకేతికత కలిగిన ఎక్స్రే ఈసీజీ రక్త పరీక్ష యంత్రాలను కలిగి ఉన్న రమేష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు అన్ని రకాల మూత్ర రక్త పరీక్షలను సరసమైన ధరలకే ఈ ప్రాంత ప్రజలకు అందిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో వర్షాకాలంలో వచ్చే సీజనల్ జ్వరాలకు ప్రత్యేక వైద్య సేవలను అందిస్తూ నిరంతరం డాక్టర్ రమేష్ చంద్ర పర్యవేక్షణలో ప్లేట్లెట్ తగ్గిన రోగులకు ప్రత్యేక వైద్య సేవలను అందిస్తున్నారు. మూత్రపిండాల వ్యాధి కాలేయ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న రోగులకు వైద్య సేవలతో పాటు వారి ఆహారం నిబంధనల జీవనశైలి మార్పుకు కావలసిన కౌన్సిలింగ్‌ను సైతం రమేష్ చంద్ర అందిస్తున్నారు.

**డాక్టర్ కే నీలిమ నేతృత్వంలో నేత్ర వైద్య సేవలు**



రమేష్ ఐ అండ్ మల్టీస్పెషల్టి హాస్పిటల్‌లో డాక్టర్ కే నీలిమ ఎంబిబిఎస్ డీఓ (డీఎన్‌బీ) ఆప్తాల్యాలజిస్ట్ అండ్ ఫోకో సర్జన్ నేతృత్వంలో అన్ని రకాల కంటి సమస్యలకు వైద్య సేవలను అందిస్తున్నారు. ప్రధానంగా కంటి చూపు పరీక్షలు గ్లాకోమా నిర్ధారణ రెటినల్ వ్యాధుల చికిత్స సాధారణంగా పిల్లల్లో వచ్చే కంటి సమస్యలకు చికిత్సలు లేజర్ చికిత్సలు కంటి గాయాలకు చికిత్సలు తోపాటు కంటిలో ఏర్పడే ఎలర్జీకి ప్రత్యేక వైద్యాన్ని అందిస్తూ కంటి ఆరోగ్య రక్షణ కోసం కావలసిన అవగాహన సైతం డాక్టర్ నీలిమ ఈ ప్రాంత ప్రజలకు అందిస్తున్నారు. నేత్ర వైద్యంలో అర్హత అనుభవం కలిగిన కే నీలిమ నేతృత్వంలో సూక్ష్మంగా కంటి పరీక్షలు నిర్వహించి సమస్యను నిర్దిష్టంగా నిర్ధారణ చేసి వైద్యం అందిస్తున్నారు. కంటి అద్దాలను సైతం అందుబాటులో ఉంచి నేత్ర సమస్యలకు కేరాఫ్ అడ్రస్‌గా డాక్టర్ రమేష్ ఐ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిలుస్తుందని చెప్పాలి.

**సామాజిక మాధ్యమాల ద్వారా వైద్యాన్ని చేరువ చేస్తున్న డాక్టర్ రమేష్ చంద్ర**

మారుతున్న కాలానికి అనుగుణంగా పెరుగుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ఏజెన్సీ ప్రాంత ప్రజలకు వైద్యాన్ని చేరువ చేస్తున్నారు డాక్టర్ రమేష్ చంద్ర. సామాజిక మాధ్యమాలైన ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్, యూట్యూబ్‌ల ద్వారా ప్రజలకు వైద్య అవగాహనను కల్పిస్తున్నారు. రోగుల కోసం ప్రత్యేక రీల్స్ చేస్తూ రోగులు వైద్యులతో వ్యవహరించాల్సిన తీరుని తెలియజేయడంతో పాటు రోగాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. సొంత వైద్యం నాటు వైద్యం మూఢవిశ్వాసాలతో ప్రాణాల మీదకు తీసుకొచ్చుకోకుండా అనారోగ్య సమస్య తలెత్తిన వెంటనే వైద్యులను సంప్రదించాలని లేనిపక్షంలో జరిగే పర్యావసాలపై అవగాహన కల్పిస్తూ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలను మేల్కొల్పే ప్రయత్నాన్ని డాక్టర్ రమేష్ చంద్ర చేస్తున్నారు. పూర్తిస్థాయిలో తమ సిబ్బందిని సద్వినియోగం చేసుకుంటూ సామాజిక మాధ్యమాల ద్వారా ఈ ప్రాంత ప్రజలకు వైద్యంపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రమేష్ చంద్ర కి నవ తెలంగాణ సాహితీ సంస్థ నుండి వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.

# మహిళల ఆరోగ్యమే కుటుంబానికి బలమైన పునాది

- **బాల్య వివాహాల నియంత్రణ తప్పనిసరి**
- **ప్రసూతి, స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ స్పందన చల్లగుళ్ళ**

**నవతెలంగాణ-భద్రాచలం**

కుటుంబంలో అందరి ఆరోగ్య పరిరక్షణ పై శ్రద్ధ చూపే మహిళలు తమ వ్యక్తిగత ఆరోగ్యం పై నిర్లక్ష్యం చేస్తే ఆ ప్రభావం కుటుంబం పై పడుతుందని మహిళల ఆరోగ్యమే కుటుంబానికి బలమైన పునాది అని "జీవన్ ఆసుపత్రి" డాక్టర్ స్పందన చల్లగుళ్ళ స్పష్టం చేశారు. సుదీర్ఘకాలంగా భద్రాచలం ఏజెన్సీలో ప్రసూతి స్త్రీ వైద్య సేవలను అందిస్తున్న డాక్టర్ స్పందన మహిళల ఆరోగ్యం పై పలు సూచనలను చేశారు.

**గైనకాలజిస్టును ఎప్పుడు సంప్రదించాలి**

సాధారణ నెలసరి సమస్యలు తలెత్తినప్పుడు, గర్భధారణ ప్రణాళిక కోసం, గర్భిణీ పరీక్షల కోసం తీవ్రమైన నొప్పులు రుతుక్రమంలో అసాధారణ మార్పులు వంటి సమస్యలు తలెత్తితే ఆలస్యం చేయకుండా గైనకాలజిస్టును సంప్రదించాలి.

**మహిళలు వైద్య పరంగా ఆరోగ్య పరంగా చేసే నిర్లక్ష్యం ఏమిటి**

చాలామంది మహిళలు సిగ్గు లేదా నిర్లక్ష్యంతో సమస్యలను దాచిపెడతారు దీంతో చిన్న సమస్యలు పెద్దవిగా మారే అవకాశం ఉంటుంది ప్రారంభ దశలోనే చికిత్స తీసుకుంటే త్వరగా కోలుకోవచ్చు. కుటుంబ బాధ్యతలను చూసే మహిళలు సమయానికి ఆహారం తీసుకోకుండా తగినంత నిద్రపోకుండా కావలసిన విశ్రాంతి కూడా తీసుకోకుండా తమ వ్యక్తిగత ఆరోగ్యం పై నిర్లక్ష్యం చూపుతుంటారు. ఇది సరైనది కాదు మహిళలు తమ వ్యక్తిగత ఆరోగ్యం పై కూడా దృష్టి సారించాలి.

**గర్భాధారణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు**

సమయానికి వైద్య పరీక్షలు సరిపడా ఆరోగ్యకరమైన ఆహారం ఐరన్ మాత్రలు తగిన విశ్రాంతి వైద్యుల సూచనల ప్రకారం వ్యాక్సిన్ తీసుకోవడం చాలా ముఖ్యం.

**యువతులు ఏ ఆరోగ్య విషయాలపై అవగాహన పెంచుకోవాలి**

రక్తహీనత నివారణ సమతుల ఆహారం వ్యాయామం హెచ్‌పివి వ్యాక్సిన్ పై యువతులు అవగాహన పెంచుకోవాలి.

**సర్వైకల్ క్యాన్సర్ ను ఎలా నివారించవచ్చు**

హెచ్‌పీవీ వ్యాక్సిన్ క్రమం తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షలు వైద్యుల సలహాలు పాటించడం ద్వారా ఈ ప్రమాదాన్ని ఘనంగా తగ్గించవచ్చు.

**బాల్య వివాహాలతో వచ్చే సమస్యలు ఏమిటి**

బాల్యవివాహాలు మహిళల జీవితాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. అనేక రకాల గైనిక్ సమస్యలు తలెత్తడమే కాకుండా రక్తహీనత హార్మోన్ల సమస్యలు తలెత్తుతున్నాయి. బాల్య వివాహాల వల్ల చిన్నతనంలోనే పిల్లల్ని కనడం వల్ల తల్లి పిల్లలకు ఇరువురికి అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయి.

**జీవన్ ఆసుపత్రిలో స్త్రీలకు అందించే వైద్య ప్రత్యేకతలు ఏమిటి**



జిల్లాలోనే అత్యధిక కాన్పులు చేసిన ఘనత జీవన ఆసుపత్రికి దక్కుతుంది. అంతేకాకుండా నొప్పి లేకుండా సాధారణ ప్రసావాలను కూడా అధిక సంఖ్యలో చేసిన ఘనత జీవనాసుపత్రికి చెందుతుంది. గర్భం దాల్చిన నాటినుండి ప్రసవం వరకు అన్ని రకాల పరీక్షలు మందులు అందుబాటులో ఉంచడంతో పాటు గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక కౌన్సిలింగ్ సైతం అందిస్తున్నాం. గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ రాకుండా వైద్య పరమైన జాగ్రత్తలు వ్యాక్సిన్ అందుబాటులో ఉంచుతున్నాం. స్త్రీలకు 24 గంటల పాటు అత్యవసర వైద్య సదుపాయాన్ని కల్పిస్తున్నాం.






అనుదినం... జనస్వరం నవతెలంగాణ Advt Spl. Feature
ప్రత్యేక అనుబంధం | 01 బుధవారం, జూలై 2026

# మహిళలకు సౌకర్యం... లాపరోస్కోపీ విధానం


- ఆధునిక టెక్నాలజీతో శస్త్రచికిత్స సులభం
- చాలా వేగంగా కోలుకోవచ్చు
- ఒకటి, రెండు రోజుల్లోనే ఆస్పత్రి నుంచి డిశ్చార్జి
- శరీరంపై చిన్న కత్తిరింపు... తక్కువ మచ్చ
- కేజీహెచ్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ విష్ణు ప్రియా

**నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి**

మహిళల ఆరోగ్యం విషయంలో ఆధునిక లాపరోస్కోపీ పద్ధతులు కొత్త మార్పులకు దారి తీస్తున్నాయి. ఈ నేపథ్యంలో లాపరోస్కోపీ పద్ధతుల్లో ప్రత్యేక నైపుణ్యం కలిగిన నిపుణులు వెలుగు చూస్తున్నారు. సాంకేతికతను మానవీయ సేవలతో కలిపి మహిళల ఆరోగ్య సంరక్షణలో కొత్త ప్రమాణాలను స్థాపిస్తున్నారు. అటువంటి వారిలో ఒకరు ఖమ్మం మయూరి సెంటర్ లోని కేజీహెచ్ హాస్పిటల్ వైద్యులు ప్రముఖ గైనకాలజిస్ట్, లాపరోస్కోపిక్ సర్జన్ డా. విష్ణు ప్రియా 'డాక్టర్స్ డే' సందర్భంగా విష్ణు ప్రియాతో 'నవతెలంగాణ' ముఖాముఖి...

**లాపరోస్కోపీ"గోల్డ్ స్టాండర్డ్" కావటంపై...**

గతంలో గర్భాశయ శస్త్రచికిత్సలంటే పెద్ద కత్తిరింపులు, వారాల పాటు విశ్రాంతి అవసరం ఉండేది. ఇప్పుడు లాపరోస్కోపీతో 1 సెం.మీ కన్నా చిన్న రంధ్రాల ద్వారా హై-డెఫినిషన్ కెమెరాతో శస్త్రచికిత్సలు చేస్తున్నాం. దీని వల్ల తక్కువ నొప్పి, తక్కువ రక్తం కోల్పోవటం, చాలా వేగంగా కోలుకోవడం సాధ్య మవుతుంది. అందుకే ఇది ఇప్పుడు గోల్డ్ స్టాండర్డ్‌గా మారింది.



**రోబోటిక్ సర్జరీ గురించి...**

రోబోటిక్ సర్జరీ లో భాగంగా ప్రస్తుతం 4ఖ అల్ట్రా - హెచ్ డీ, 3ఐ విజువలైజేషన్ టెక్నాలజీలు అందుబాటులో ఉన్నాయి. ఇవి మానవ కంటికంటే ఎక్కువ స్పష్టతను ఇస్తాయి. వీటి ద్వారా ఐసీజీ ఇమేజింగ్ ద్వారా రక్తప్రసరణను స్పష్టంగా గుర్తించి, ఆరోగ్యకరమైన కణజాలాన్ని కాపాడుతూ సమస్యాత్మక భాగాలను కచ్చితంగా తొలగించవచ్చు. ఇది శస్త్రచికిత్స భద్రతను మరింత పెంచుతుంది.

**ఏ సమస్యలకు ఎక్కువగా ఆధునిక చికిత్స**

ఎండోమెట్రియోసిస్ - చాలా కచ్చితత్వంతో చికిత్స చేయాల్సిన పరిస్థితి.

గర్భాశయ ఫైబ్రాయిడ్స్ - గర్భాశయాన్ని కాపాడుతూ మయోమెక్టమీ చేయవచ్చు

హిస్టరెక్టమీ (టీఎల్ హెచ్) - చాలాసార్లు అదే రోజున రోగి నడుస్తుంది కూడా.

**కేజీహెచ్ లక్ష్యం..**

ప్రతి రోగికి టైర్-1 స్థాయి వైద్య సేవలను అందించడం లక్ష్యం. శస్త్రచికిత్స మాత్రమే కాదు, మొత్తం వైద్య సేవలు నాణ్యతతో, భద్రతతో, రోగి సౌకర్యంతో ఉండాలి.

**శస్త్రచికిత్స అవసరమైనప్పుడు..**

శస్త్ర చికిత్స అవసరమైనప్పుడు మహిళలు భయప డవద్దు."మినిమల్ యాక్సెస్ సర్జరీ" గురించి తప్పనిసరిగా అడగాలి. ఆధునిక టెక్నాలజీ వల్ల శస్త్రచికిత్స కూడా సులభం. చాలా వేగంగా కోరుకుంటారు.

**లాపరోస్కోపీ ప్రయోజనాలు**

లాపరోస్కోపీతో అనేక ప్రయోజనాలు ఉన్నాయి. చిన్న కత్తిరింపులు (0.5--1 సెం.మీ) మాత్రమే ఉంటాయి. హాస్పిటల్ లో తక్కువగా ఒకటి రెండు రోజులు మాత్రమే ఉండవచ్చు. ఒకటి రెండు వారాల్లోనే కోరుకుంటారు. శరీరం పై తక్కువ మచ్చలు ఏర్పడుతాయి. ఇదీ కచ్చితత్వంతో కూడుకున్న వైద్యం.

# గుండె ఆరోగ్యమే మనిషి మనుగడకు ఆధారం

- గుండె సంబంధిత లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దు
- శ్రీ వెంకటేశ్వర గుండె హాస్పిటల్ కార్డియాలజిస్టు డాక్టర్ పేర్ల హర్ష తేజ



**నవతెలంగాణ-గాంధీచౌక్**

గుండె ఆరోగ్యంగా ఉంటేనే మనిషి జీవితం సురక్షితంగా ఉంటుందని, గుండె సంబంధిత లక్షణాలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే నిపుణులైన వైద్యులను సంప్రదించాలని ఖమ్మంలోని శ్రీ వెంకటేశ్వర గుండె హాస్పిటల్ కార్డియాలజిస్టు డాక్టర్ పేర్ల హర్ష తేజ సూచించారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడుతూ గుండె జబ్బులపై పలు సూచనలు చేశారు. నడిచేటప్పుడు ఛాతిలో నొప్పి, మెట్లు ఎక్కినప్పుడు ఆయాసం, గుండె దడ, కళ్లు తిరిగి మూర్ఛపోవడం వంటి లక్షణాలు గుండె సంబంధిత సమస్యలకు సంకేతాలు కావచ్చని తెలిపారు. రోజువారీ జీవితంలో ఇలాంటి లక్షణాలు పదేపదే కనిపిస్తే ఆలస్యం చేయకుండా కార్డియాలజిస్టును సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మధుమేహం, అధిక రక్తపోటు, అనారోగ్యకర జీవనశైలి, ధూమపానం, గుట్కా వంటి పొగాకు ఉత్పత్తుల వినియోగం గుండె జబ్బులకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, ఒత్తిడిని తగ్గించుకోవడం ద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చన్నారు. గుండెపోటు వచ్చే ముందు ఛాతిలో బరువుగా అనిపించడం, అధికంగా చెమటలు పట్టడం, ఆకస్మికంగా కుప్పకూలిపోవడం వంటి లక్షణాలు కనిపించే అవకాశం ఉందని తెలిపారు. కొంతమందిలో ఎలాంటి ముందస్తు లక్షణాలు లేకుండానే గుండెపోటు రావచ్చని, మరికొందరిలో వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలతో కూడా గుండె సమస్య బయటపడే అవకాశం ఉందని వివరించారు. ఇలాంటి లక్షణాలు ఏవైనా కనిపించినా వాటిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని గుండె వ్యాధి నిపుణులను సంప్రదించి సకాలంలో చికిత్స పొందాలని డాక్టర్ పేర్ల హర్ష తేజ సూచించారు.

# కలుషిత నీరు, ఆహారమే వ్యాధులకు కారణం

- అపరిశుభ్రత తోనే అనేక జబ్బులు
- ఆద్య మల్టీ స్పెషాలిటీ వైద్యులు డాక్టర్ రాంప్రసాద్ నారగాని



**నవతెలంగాణ-గాంధీ చౌక్**

కలుషిత నీరు,ఆహారమే వ్యాధులకు కారణమని ఆద్య మల్టీస్పెషాలిటీ హాస్పటల్ వైద్యులు డాక్టర్ రాంప్రసాద్ నారగాని అన్నారు.అపరిశుభ్రత తో అనేక వ్యాదులు సంక్రమిస్తాయి అని ఆయన తెలిపారు.ప్రస్తుత వర్షాకాల సీజన్ లో డెంగీ,మలేరియా జ్వరాలు ఎక్కువగా వస్తాయని,అపరిశుభ్రత యే దీనికి కారణమని అన్నారు.పరిశుభ్ర వాతావరణం నెలకొనేలా ప్రతీ ఒక్కరూ చూడాలన్నారు.నీరు నిల్వ వుండటం వల్ల దోమల లార్వా లు వృద్ధి చెందుతాయని,ఇవి జ్వరాలకు దారి తీస్తాయన్నారు.కలుషిత నీరు తాగడం,ఆహారం శుభ్రంగా లేకపోవడంవల్ల డయేరియా బారిన పడే అవకాశం ఉందని అన్నారు.మినరల్, ప్యూరిఫైడ్ వాటర్ తాగడం మంచిదే కానీ వీటికంటే కాచి చల్లార్చి న నీటిని తాగడం మంచిది అన్నారు. లోబిపికి సవా లక్ష కారణాలు ఉన్నాయన్నారు.బిపి కంట్రోల్ అనేది కంట్రోల్ అనేది చాలా ముఖ్యం అన్నారు

# నిల్వ ఆహారంతో ఆరోగ్యానికి ముప్పు


- వర్షాకాలంలో డయేరియా, దోమల ద్వారా వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి
- గ్రామీణ వైద్యుడు సుబ్బారావు సూచనలు



**నవతెలంగాణ-గాంధీచౌక్**

నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను తీసుకోవడం ఆరోగ్యానికి ప్రమాదకరమని, ముఖ్యంగా వర్షాకాలంలో మరింత అప్రమత్తంగా ఉండాలని గ్రామీణ వైద్యుడు సుబ్బారావు సూచించారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సీజన్ ఏదైనా ఎక్కువసేపు నిల్వ ఉంచిన ఆహారాన్ని తీసుకోకూడదని, ముఖ్యంగా నిల్వ ఉంచిన మాంసాహారం వల్ల వాంతులు, విరేచనాలు, ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. కొన్నిసార్లు పరిస్థితి తీవ్రరూపం దాల్చి ప్రాణాపాయానికి కూడా దారితీయవచ్చని హెచ్చరించారు. వర్షాకాలంలో దోమల ఉత్పత్తి అధికంగా ఉండటం వల్ల మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధులు వేగంగా వ్యాపించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా దోమల లార్వా పెరగకుండా నివారించవచ్చని చెప్పారు. దోమల నుంచి రక్షణ కోసం దోమతెరలు, మస్కిటో కాయిల్స్ లేదా ఇతర దోమల నివారణ పరికరాలను ఉపయోగించాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా అనేక అంటువ్యాధులను నివారించవచ్చన్నారు. వర్షాకాలంలో డయేరియా వంటి నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు ఎక్కువగా కనిపిస్తాయని, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం, సురక్షితమైన తాగునీరు వినియోగించడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా ఈ వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు తాజా పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు అధికంగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా విటమిన్-సి అధికంగా ఉండే బత్తాయి, నిమ్మకాయ, ద్రాక్ష వంటి పండ్లను ఆహారంలో భాగం చేసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని గ్రామీణ వైద్యుడు సుబ్బారావు తెలిపారు.



# శ్రీరాంలో లేజర్ సాంకేతిక పరిజ్ఞానంతో మూత్రపిండంలో రాళ్లు తొలగింపు

- శ్రీరాం కిడ్నీసెంటర్ డాక్టర్ గురునాథం



**నవతెలంగాణ- ఖమ్మం**

లేజర్ ద్వారా కోత కుట్టు లేకుండా మూత్రపిండలోనే రాళ్లను తొలగిస్తున్నామని 'శ్రీరాం' కిడ్నీ సెంటర్ వైద్యులు డాక్టర్ కె. గురునాథరావు తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణ తో మాట్లాడారు. శుద్ధమైన నీరు దివ్యాఔషధంలా పనిచేస్తుందన్నారు. ప్రతిరోజు ఐదు నుంచి ఆరు లీటర్ల నీరు తాగాలన్నారు. ఇలా చేస్తే శరీరంలోని మలినాలన్నీ బయటకు వెళ్లి సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామన్నారు. ప్రస్తుత కాలంలో కిడ్నీల్లో రాళ్లు రావడం పరిపాటిగా మారిందన్నారు. నీరు సరిగా తాగకపోవడం, కాల్షియం పదార్థాలు. జంక్ ఫుడ్స్ ఎక్కువగా తీసుకోవడం వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడుతాయన్నారు. కిడ్నీలో రాళ్లను తొలగించేందుకు సాంకేతిక పరిజ్ఞానం అందివచ్చిందన్నారు. రాయి ఉన్న ప్రదేశాన్ని బట్టి దాన్ని తొలగిస్తామన్నారు. లేజర్ ద్వారా కోత, కుట్లు లేకుండా మూత్రపిండంలోని రాళ్లను తొలగించుట, మూత్రపిండంలోని రాళ్లను లీథో ట్రిఫీ ద్వారా - ఆపరేషన్ లేకుండా హెరీల్ ద్వారా మూత్రపిండంలోని రాళ్లు తీయడం, మూత్రపిండం, మూత్రనాళంలోని రాళ్లను ఆపరేషన్ లేకుండా తీయడం, మూత్రనాళాలను లైట్ ద్వారా పరీక్షిం అడ్డంకులు తొలగించుట, మాంసాహారాన్ని తక్కువ తీసుకోవాలన్నారు. తమ ఆసుపత్రిలో గైనకాలజీ విభాగం ఉందని, అందులో అన్ని రకాల ఆపరేషన్లు ఇన్ ఫెర్టిలిటీ ట్రీట్మెంట్, వీడియో లాపరో స్కోపి, హిస్టిరో స్కోపి, లాపరో స్కోపి పద్ధతిలో గర్భసంచి లేదా అండాశయంలోని కనుతులు తొలగించుట హిస్టిరెక్టమి, కోత కుట్టులేని ట్యూబెక్టమి అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# శాన్వీలో మొటిమల నుండి శాశ్వత పరిష్కారం

- డాక్టర్ డి.శశాంఖ



**నవతెలంగాణ-ఖమ్మం**

సమయానికి సరైన చికిత్సతో మొటిమల నుండి శాశ్వతంగా పరిష్కారం పొందవచ్చునని శాన్వీ స్కిన్ అండ్ న్యూరో సైకియాట్రిస్ట్ హాస్పిటల్ డాక్టర్ డి.శశాంఖ తెలిపారు. జుట్టు రాలడం, సుండ్రు సమస్యలు నిర్లక్ష్యం చేస్తే సమస్య తీవ్రతరం అవుతుంది. చర్మంపై తెల్లటి మచ్చలు కనిపించగానే సరైన నిర్ధారణతో చికిత్స సాధ్యమవుతుంది. హాస్పిటల్లో చర్మ వ్యాధులకు సంబంధించి లేజర్ చికిత్సలు అవాంచనీయ రోమాలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తొలగించటం గోర్లకి సంబంధించిన వ్యాధులకి చికిత్స, జుట్టు రాలుట, తొలగించుట తమర ( కోసం) ఎంఎస్ఆర్ఎఫ్ ముఖంపై ఉన్న ముడతలు, గుంతలు ద్వారా తొలగించుట పిఆర్పి ద్వారా జుట్టు రాలుటకి నివారణ కెమికల్ ఫీల్స్ ద్వారా చర్మ కాంతి పెంచుట తదితర సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. సైక్రియటిస్ట్ శాన్వీ హాస్పిటల్ డాక్టర్ శివక్రిష్ణ మాట్లాడుతూ మానసిక సమస్యలు తలనొప్పి, ఫిట్స్ మానసి ఆందోళన (డిప్రెషన్) అతిగా భయపడడం, ప్రతీ దానిని అనుమాన పడడం, మత్తు పానియాలకు లోనవడం, తనలోతాను మాట్లాడుకోవడం, వంటి సమస్యలపై అత్యాధునిక పరికరాలతో సేవలు అందిస్తున్నామన్నారు.




# సత్తుపల్లి 'ఎల్వీఆర్' హాస్పిటల్‌లో అందుబాటులో ఆధునిక వైద్యం

- అన్ని రకాల సాధారణ వ్యాధులకు ప్రత్యేక వైద్య నిపుణులు
- పాము, తేలు కాటులు, పాయిజనింగ్‌లకు వైద్యం
- డాక్టర్ లక్ష్మణ్ సాయి వనమా, ఎండీ, జనరల్ మెడిసిన్
- శరీరానికి ప్రధాన రక్షణ కవచం చర్మం

**డాక్టర్ వనమా ప్రత్యూష, ఎండీ, డెర్మటాలజిస్ట్**





**నవతెలంగాణ-సత్తుపల్లి**

సత్తుపల్లి పట్టణంలోని ఎల్వీఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో అందుబాటులో ప్రజలకు ఆధునిక వైద్యం అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ఆ ఆసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ లక్ష్మణ్ సాయి వనమా, మేనేజింగ్ డైరెక్టర్ రామసాయి వనమా తెలిపారు. అన్ని రకాల సాధారణ (జనరల్) వ్యాధులకు తాము అందించే వైద్యం ద్వారా పరిష్కారం దొరుకుతుందనడంలో సందేహం ఎంతమాత్రం లేదని డాక్టర్ లక్ష్మణ్ సాయి స్పష్టం చేశారు. పాము, తేలు కాటులు, పంటలకు ఉపయోగించే పురుగు మందుల ప్రభావానికి గురైన వారికి, క్షణికావేశంలో పురుగు మందులు తాగిన వారికి తమ హాస్పిటల్లో ప్రత్యేక వైద్య చికిత్సను అందిస్తామన్నారు. ఇవేగాక సాధారణంగా వచ్చే తలనొప్పి, తల తిరగడం, ఛాతినొప్పి, అతి మూత్ర విసర్జన, బరువు తగ్గడం లాంటి వాటికి వైద్యం అందించడం జరుగుతుందన్నారు. లెపమైసిన్, స్క్రబ్, టైఫన్, షుగర్, బీపీ, థైరాయిడ్, గుండె జబ్బులు, హార్ట్ అటాక్, ఆయాసం, ఉబ్బసం (ఆస్తమా), గ్యాస్ ట్రబుల్, లివర్, కీళ్ల నొప్పులు, పక్షవాతం, కిడ్నీలో రాళ్లు, కిడ్నీ సంబంధిత వ్యాధులకు ఆధునిక వైద్య పరికరాలతో వైద్యం అందించడం జరుగుతుందని వారు తెలిపారు. దీంతో పాటు చిన్న పిల్లలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కందగడ్డల చైతన్యతో ఎండీ పిడియాట్రిక్స్ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు డాక్టర్ లక్ష్మణ్‌సాయి, రామసాయి తెలిపారు.

**24గంటలు ఫార్మసీ ల్యాబ్, డిజిటల్ ఎక్స్-రే... అందుబాటులో సెంట్రల్ ఆక్సిజన్, వెంటిలేటర్...**

24గంటల పాటు ఫార్మసీ ల్యాబ్ అందుబాటుతో పాటు ఈసీజీ, సెంట్రల్ ఆక్సిజన్, వెంటిలేటర్ సౌకర్యాలను తమ హాస్పిటల్లో ఏర్పాటు చేయడం జరిగిందని డాక్టర్ లక్ష్మణ్ సాయి వివరించారు. ఎగ్జిక్యూటివ్ రూమ్స్, ప్రయివేట్ రూమ్స్, జనరల్ వార్డు, షేరింగ్ రూమ్‌లు ఏర్పాటు చేశామన్నారు. 24గంటల పాటు తమ ఆసుపత్రి వద్ద అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉంటుందని డాక్టర్ లక్ష్మణ్ సాయి చెప్పారు.

**శరీరానికి రక్షణ కల్పించే అతిపెద్ద అవయవం చర్మ**

**డాక్టర్ ప్రత్యూష వనమా, ఎండీ, డెర్మటాలజిస్ట్**

శరీరానికి రక్షణ కల్పించే అతిపెద్ద అవయవాల్లో చర్మమన్నారు. అంతటి ప్రాధాన్యత ఉన్న చర్మాన్ని రక్షించుకోవడానికి అనేక జాగ్రత్తలు మనం తీసుకుంటామని, ఇంతటి ప్రాధాన్యత కలిగిన చర్మానికి అలర్జీలు, ఇతరత్రా వ్యాధులు సోకిన సందర్భాల్లో నిర్లక్ష్యం వహించకుండా వెంటనే వైద్యులను సంప్రదించడం ఎంతో మంచిదని పట్టణానికి చెందిన ప్రముఖ ఎండీ, డెర్మటాలజిస్ట్ ప్రత్యూష వనమా (పాపిశెట్టి) అన్నారు. ఎలాంటి చర్మ వ్యాధులకైనా సత్తుపల్లిలో తాము కొత్తగా ఏర్పాటు చేసిన ఎల్వీఆర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యం అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. చర్మానికి చికాకు కలిగించే ఏదైనా పదార్థం తిన్నప్పుడు అది చర్మ రూపాన్ని ప్రభావితం చేస్తుందన్నారు. వాపు, దురద, మంట, ఎరుపుగా మారడం లాంటి రుగ్మతలకు దారితీస్తుందన్నారు.

**చర్మ రుగ్మతల ప్రధాన చిహ్నాలు... లక్షణాలు ఇలా...**

చర్మం రుగ్మతల బారినపడినప్పుడు పేగు పూతలు, చర్మంపై పుండ్లు (ఓపెన్ వండ్స్), పొడిబారిన చర్మం, చీము ఏర్పడటం, చర్మంలో రంగులు మారడం, బ్రేక్‌ఔట్స్, దురదలు, బాధతో కూడిన దద్దుర్లు, మచ్చలు, చర్మంపై ఉబ్బెత్తుగా లేచిన మచ్చలు (వెట్స్), గట్టిగా, మురికిగా, పాలిపోయిన స్పాట్స్, ద్రవంతో ఉన్న బొబ్బలు, బహిర్గతమైన పుండ్లు, గడ్డలు, సున్నితత్వం కోల్పోవడం, వాపులు రావడం లాంటివి చోటు చేసుకుంటాయని డాక్టర్ ప్రత్యూష వివరించారు. పైన తెలిపిన వ్యాధులను నయం చేయడానికి తమ ఆసుపత్రిలో వైద్యం అందుబాటులో ఉందని డాక్టర్ ప్రత్యూష స్పష్టం చేశారు.

# శరీరంలో దంతాలదే క్రియాశీలక పాత్ర

- అత్యంత కఠినమైనవీ 'దంతాలే'
- స్పష్టంగా మాట్లాడటానికి దంతాలు అవసరం
- ప్రముఖ దంతవైద్య నిపుణులు డాక్టర్ నూతులకంటి పెద్దిరాజు

**నవతెలంగాణ-సత్తుపల్లి**



శరీరంలో ఉన్న అవయవాల్లో కెల్లా దంతాలే క్రియాశీలక పాత్రను పోషిస్తాయని, దంతాలు ఆహారం నమలడానికే కాకుండా స్పష్టంగా మాట్లాడటానికి దంతాలు అవసరమని సత్తుపల్లిలోని లక్ష్మీ మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల దంతవైద్య ప్రత్యేక నిపుణులు డాక్టర్ నూతులకంటి పెద్దిరాజు అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ పెద్దిరాజు 'నవతెలంగాణ' ప్రతినిధితో ముచ్చటించారు. మన శరీరంలో దంతాలు అత్యంత అవసరమైన భాగమన్నారు. దంతాలతో నమలడంతోనే మన అవసరం అంతటితో ఆగిపోదని, మన ముఖాన్ని సరైన ఆకృతిలో ఉండటానికి కారణం దంతాలేనన్నారు. చాలామంది తమ దంతాల ఆరోగ్యాన్ని పట్టించుకోరని డాక్టర్ పెద్దిరాజు అభిప్రాయపడ్డారు. తరచుగా దంత సంరక్షణను, శుభ్రతను నిర్లక్ష్యం చేస్తారన్నారు. నోరు ఆరోగ్యంగా ఉంటే ఆరోగ్యం బాగుంటుందని, అందుకు దంత రక్షణ చాల కీలకమన్నారు. మరో అద్భుతమైన విషయం ఏమిటంటే దంతాలు తల్లి గర్భంలో నుంచే శిశువుకు రావడం మొదలవుతాయన్నారు. మనం పుట్టక ముందే దంతాలు ఏర్పడతాయన్నారు. సాధారణంగా శిశువుకు దంతాలు పుట్టిన 4నెలల నుంచి 6, 12నెలల వరకు దంతాలు వస్తాయి. పుట్టినప్పుడు అవి కనిపించక పోయినా అప్పటికే వాటి పెరుగుదలకు గర్భంలోనే బీజం పడుతుందన్నారు. ఇంకో విషమేమిటంటే మనవ శరీరంలో అత్యంత కఠినమైన పదార్థం కూడా దంతాలేనన్నారు. శరీరంలో ఇంత ప్రాముఖ్యత ఉన్న దంతాలను సంరక్షించుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉందని డాక్టర్ పెద్దిరాజు అంటున్నారు. ఇక తమ ఆసుపత్రి విషయానికొస్తే సత్తుపల్లిలోని జూపల్లి కంటి ఆసుపత్రి వీధిలో నిర్వహిస్తున్నామన్నారు. రక్తస్రావం జరక్కుండా, నొప్పి రాకుండా చిగుళ్లకు సంబంధించి చికిత్స చేయడం, పళ్లు గోరుపోవడం, వేడి, చల్లని పదార్థాలు తినే క్రమంలో దంతాలు జుమ్మనడం, లాగడం, గారపట్టిన పళ్లను యధావిధిగా చేయడం లాంటి ప్రత్యేక చికిత్స తమ డెంటల్ క్లినిక్‌లో అందుబాటులో ఉందన్నారు. రోటరీ ఎండోడాంటిక్స్ ద్వారా అడ్వాన్స్‌డ్ రూట్ కెనాల్ చికిత్స, రంగుమారిన పళ్లు, దంతాలు లేని వారికి ఫిక్స్‌డ్ పింగాణి పళ్లను అమర్చడం వారి ప్రత్యేకతగా చెప్పుకొచ్చారు డాక్టర్ పెద్దిరాజు. పళ్లు అరగదీయకుండా ఫిక్స్‌డ్‌గా పళ్లు అమర్చే ఇంప్లాంట్ సౌకర్యం కూడా వారి ఆసుపత్రిలో ఉందన్నారు.

# గర్భిణీలు జంక్ ఫుడ్‌కి దూరంగా ఉండాలి

- రాజకుమారి తల్లిపిల్ల వైద్యశాల డాక్టర్ స్వర్ణకుమారి





**నవతెలంగాణ-ఖమ్మం**

గర్భిణీలు జంక్ ఫుడ్ కి దూరంగా ఉండాలని రాజకుమారి తల్లి పిల్ల వైద్యశాల డాక్టర్ స్వర్ణకుమారి అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. గర్భిణీలు గర్భం దాల్చిన దగ్గరనుంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని తెలిపారు చిన్నతనం నుంచి తల్లిదండ్రులు గారాబంగా పెంచడం జంక్ ఫుడ్ తినడం వల్ల అదే అలవాటు గర్భవతి అయిన తర్వాత కూడా కొనసాగిస్తూ ఉంటున్నారు. కానీ అది తల్లికి బిడ్డకు చాలా ప్రమాదకరం అన్నారు. రక్తహీనత గర్భిణీకి ప్రథమ శత్రువు లాంటిదని అన్నారు. వైద్యం ద్వారా రక్తహీనతను పూర్తిగా తొలగించవచ్చని, తాజా కూరగాయలు పండ్లు, పాలు, తాజా కోర్లు గుడ్లు చాపలు గర్భిణీలను ఆరోగ్యవంతంగా వస్తాయన్నారు ప్రస్తుత పరిస్థితుల్లో గర్భి దాల్చిన దగ్గర్నుంచి బెడ్ రెస్ట్ పేరుతో విశ్రాంతి తీసుకోవడం వంటి ఈ చేస్తూ ఉంటారని తల్లిదండ్రులు భర్త వారిని అమితంగా ఆహారం తీసుకోవాలని ప్రోత్సహిస్తుంటారని అది కూడా మంచిది కాదన్నారు. ఎక్కువగా కూర్చోవడం వల్ల కండరాలు పట్టికపోయి ఇబ్బందులు వస్తాయని, దానిద్వారా చక్రవాది రక్తపోటు వచ్చే అవకాశం ఉందన్నారు శారీరిక శ్రమతోనే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. పిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు బాబు రత్నాకర్ మాట్లాడుతూ వర్షాకాలంలో పిల్లలకు వైరల్ ఫీవర్ తో ముప్పు ఉందని తెలిపారు. చిన్నపిల్లలు పురిటి పిల్లలకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తూ పిల్లలకు సంబంధిత సంబంధించిన అన్ని వ్యాధులను ప్రత్యేక చికిత్స అందిస్తున్నామన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



- **పల్స్ హాస్పిటల్ డాక్టర్ అన్వర్**

**నవతెలంగాణ-ఖమ్మం**

వర్షాకాలం కారణంగా సీజనల్ వ్యాధులు విస్తరిస్తాయి.. వాటిపట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని పల్స్ హాస్పిటల్ డాక్టర్ అన్వర్ అన్నారు. తమ పల్స్ హాస్పిటల్‌లో అత్యాధునిక వైద్య పరికరాలతో వైద్య సేవలు అందిస్తున్నాం. వర్షాకాలం సీజన్ కావడంతో వ్యాధులు ప్రభలే అవకాశం ఉంది. తమ హాస్పిటల్లో మలేరియా, డెంగ్యూ, విషజ్వరాలు, ప్లెట్లెట్స్ పడిపోవడం, తలనొప్పి, కళ్లుతిగరడం, మోకాళ్ల, కీళ్ల నొప్పులు, బీపీ, షుగర్, ఆస్తమా, పాయిజన్ అండ్ ఎమర్జెన్సీ టీబీ, కామర్లు అండ్ హైపెటైటీస్, తైరాయిడ్, పక్షవాతం, చాతినొప్పి, కిడ్నీలో రాళ్లు, కిడ్నీ ఫెయిల్యూర్స్, హెచ్ఐవి, ఎయిడ్స్ రోగులకు అత్యాదునిక సధుపాయాలతో వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. తమ హాస్పిటల్లో అత్యాదునిక వెంటిలేటర్ సౌకర్యం అత్యాధునిక సామర్థ్యం గల అత్యవసర సంరక్షణ ఐసియూ కేంద్రం సెంట్రల్ ఆక్సీజన్, ఎంయంసీ, క్యాజువాటీ, జనరల్వార్డు, 24 గంటలు పార్మసీ, ల్యాబ్ అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉన్నాయిని తెలిపారు. అంతే కాకుండా అపెండిక్స్, పిత్తాశయం, గర్భాశయం, అండాశయాలను ల్యాప్రాస్రోఫి సర్జరీలు, ఉబ్బిన నరాలకు, ఫైల్, ఫిస్టులాలకు లేజర్ సర్జరీలు, వాస్క్యులర్ సర్జరీ, డయబెటీ ఫుడ్కేర్, మగవారిలో సంతాన సమస్యలు, కాలిన గాయాలకు ప్రత్యేక చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు.

## కలుషిత నీరుతోనే 90శాతం రోగాలు

- **సీజనల్ వ్యాధులతోనే ఛాతీ జబ్బులు**
- **కన్సల్టెంట్ ఫిజిషియన్ డాక్టర్ జి.వాసవి ఎంబీబీఎస్ ఎండీ**

**నవతెలంగాణ-సత్తుపల్లి**

శరీరం మానసిక ఒత్తిడికి గురైనా, ఆందోళన చెందినా అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని సత్తుపల్లి ఓల్డ్ యూపీఎస్ రోడ్డులోని శ్రీకృష్ణ హాస్పిటల్ వైద్యురాలు ఎంబీబీఎస్, ఎండీ, కన్సల్టెంట్ ఫిజిషియన్ డాక్టర్ జి.వాసవి అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆమె 'నవతెలంగాణ' ప్రతినిధితో ముచ్చటించారు. మానసిక ఒత్తిడి, ఆందోళనలు అలాగే కొనసాగితే ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. మానసిక సమస్యలకు గురైన వారు సరిగా నిద్ర పోకుండా ఉండటం, అతిగా ఆలోచించడం, ప్రాణభయం, శుభ్రత కోసం అతిగా చేతులు కడుక్కోవడం వంటి లక్షణాలు కనపడతాయన్నారు. శరీర ఒత్తిడిని తగ్గించుకోవడానికి కనీసం 8గంటల పాటు నిద్ర పోయినట్లయితే ఒత్తిడి తగ్గుతుందన్నారు. దీంతో పాటు ప్రతిరోజూ ఓ 20 నిమిషాల పాటు వ్యాయామం చేయడం, కుటుంబ సభ్యులతో ఎక్కువగా గడపడం లాంటివి చేయడం ద్వారా మానసిక, శారీరక ఒత్తిడిని తగ్గించుకోవచ్చని డాక్టర్ వాసవి సూచించారు.

**90 శాతం రోగాలు కలుషిత నీరుతోనే**

కలుషితమైన నీరు తాగడం వల్ల అనేక శరీర రుగ్మతలు తలెత్తుతాయని డాక్టర్ వాసవి చెప్పారు. 90శాతం వ్యాధులు నీరు కలుషితం ద్వారానే సంక్రమిస్తాయన్నారు. శుద్ధజలం శరీరానికి దివ్యైషధంలా శరీరాన్ని కాపాడుతుందన్నారు. ప్రతిరోజూ 5 నుంచి 6 లీటర్ల వరకు నీరు తాగడం వల్ల శరీరంలోని మలినాలన్నీ బయటకు పోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు అవకాశం ఉంటుందని డాక్టర్ వాసవి స్పష్టం చేశారు. ఓసరిగా నీరు తాగక పోయినా కిడ్నీలో రాళ్లు ఏర్పడతాయన్నారు.

**సీజనల్ వ్యాధులతో ఛాతీ జబ్బులు తీవ్రతరం**

సీజనల్ వ్యాధులు ఛాతీ జబ్బులను తీవ్రతరం చేస్తాయని డాక్టర్ వాసవి అంటున్నారు. సీజనల్ వ్యాధులకు కారణాలు వర్షాకాలంలో పరిసరాల్లో నీరు నిల్వలు చేరడం, ఇంటి ఆవరణలో ఉన్న పాత టైర్లు తాగి పారేసిన కొబ్బరి బోండాలు, మురుగునీటి గుంటలు దోమలకు ఆవాసంగా మారి అవి వృద్ధి చెందటానికి ఆ నీటి నిల్వలే కారణమన్నారు. దోమల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.



## వర్షాకాలంలో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

- **జాబిల్లి తల్లి పిల్లల హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మోపర్తి సురేష్ బాబు, డాక్టర్ పూర్ణిమ**

**నవతెలంగాణ-గాంధీచౌక్**

వర్షాకాలంలో చిన్నారుల ఆరోగ్యం విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఖమ్మంలోని జాబిల్లి తల్లి పిల్లల హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మోపర్తి సురేష్ బాబు, డాక్టర్ పూర్ణిమ సూచించారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో వారు మాట్లాడుతూ వర్షాకాలంలో పిల్లలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వర్షాకాలంలో ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఖాళీ స్థలాలు, ఇంటి ఆవరణలో నిల్వ నీరు ఉంటే దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉంటుందని తెలిపారు. ఈ కాలంలో ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గులు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున పిల్లలకు పూర్తిగా శరీరాన్ని కప్పే కాటన్ దుస్తులు వేయాలని సూచించారు. పిల్లల శరీర ఉష్ణోగ్రతను ఎప్పటికప్పుడు గమనిస్తూ జ్వరం, దగ్గు, జలుబు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. వర్షాకాలంలో బయట ఆహారం తీసుకోవడం సాధ్యమైనంత వరకు నివారించాలని, ఇంట్లో తాజాగా వండిన వేడి ఆహారాన్ని మాత్రమే పిల్లలకు ఇవ్వాలని సూచించారు. తాగునీటిని తప్పనిసరిగా కాచి, వడబోసి చల్లార్చి ఇవ్వడం వల్ల నీటి ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించవచ్చన్నారు. పిల్లలను దోమల కాటు నుంచి రక్షించేందుకు దోమతెరలు, దోమల నివారణ పరికరాలను ఉపయోగించాలని సూచించారు. అలాగే రద్దీ ప్రాంతాలకు చిన్నారులను తీసుకెళ్లడాన్ని వీలైనంత వరకు నివారించాలని, ఎందుకంటే వర్షాకాలంలో వైరల్, శ్వాసకోశ సంబంధిత అంటువ్యాధులు వేగంగా వ్యాపించే అవకాశం ఉంటుందని వివరించారు. పిల్లలు ఉపయోగించే బొమ్మలు, ఆహార పాత్రలు పరిశుభ్రంగా ఉంచాలని, బయట నుంచి ఇంటికి వచ్చిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం అలవాటు చేయాలని సూచించారు. పిల్లల ఆహారం నుంచి నిద్రించే మంచం వరకు ప్రతి విషయంలో పరిశుభ్రత పాటించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని డాక్టర్ మోపర్తి సురేష్ బాబు, డాక్టర్ పూర్ణిమ తెలిపారు.

## సాయిరాం హాస్పిటల్‌లో అత్యాధునిక ఎండోస్కోపిక్ అల్ట్రాసౌండ్ సేవలు

- **ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్టు డాక్టర్ సునీల్ కుమార్ జంగాల**

**నవతెలంగాణ-గాంధీచౌక్**



ఖమ్మంలోని సాయిరాం హాస్పిటల్‌లో అత్యాధునిక ఎండోస్కోపిక్ అల్ట్రాసౌండ్ (జుఖా) సేవలను ప్రారంభించినట్లు ఆ ఆస్పత్రి వ్యవస్థాపకులు, ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్టు డాక్టర్ సునీల్ కుమార్ జంగాల తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడుతూ ఈ సేవల ప్రత్యేకతలను వివరించారు. జీర్ణాశయం, కాలేయం, పిత్తనాళాలు, పిత్తాశయం, ప్యాంక్రియాస్‌కు సంబంధించిన వ్యాధులను అత్యంత ఖచ్చితత్వంతో నిర్ధారించేందుకు ఈ అత్యాధునిక సాంకేతికత ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రపంచ స్థాయి వైద్య సాంకేతికతను ఖమ్మం ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ఈ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. జీర్ణాశయ, ప్యాంక్రియాస్ వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి, సరైన చికిత్స అందించడంలో ఎండోస్కోపిక్ అల్ట్రాసౌండ్ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. సాధారణ అల్ట్రాసౌండ్, సీటీ స్కాన్, ఎంఆర్ఐలో స్పష్టంగా కనిపించని చిన్న గడ్డలు, ప్యాంక్రియాస్ కణితులు, పిత్తనాళాల్లో రాళ్లు, క్యాన్సర్ ప్రారంభ దశలో ఏర్పడే మార్పులను కూడా ఈయూఎస్ ద్వారా ఖచ్చితంగా గుర్తించవచ్చని తెలిపారు. అలాగే ఈయూఎస్ గైడెడ్ బయాప్సీ ద్వారా అనుమానాస్పద గడ్డల నుంచి సూక్ష్మ కణజాల నమూనాలను సేకరించి వ్యాధిని ఖచ్చితంగా నిర్ధారించే అవకాశం ఉంటుందని చెప్పారు.

**ఈయూఎస్ ద్వారా లభించే ప్రయోజనాలు**

ప్యాంక్రియాస్ క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించే అవకాశం. పిత్తనాళాల్లో రాళ్లు, అడ్డంకులను ఖచ్చితంగా నిర్ధారించడం. జీర్ణాశయ గోడల్లో ఏర్పడిన గడ్డలను పరిశీలించడం. కాలేయం, పిత్తాశయం, లింఫ్ గ్రంథుల సమగ్ర మూల్యాంకనం. ఈయూఎస్ గైడెడ్ బయాప్సీ ద్వారా ఖచ్చితమైన నిర్ధారణ. అవసరం లేని శస్త్రచికిత్సలను నివారించే అవకాశం. ఇప్పటి వరకు ఇలాంటి ఆధునిక పరీక్షల కోసం ఖమ్మం జిల్లా ప్రజలు హైదరాబాద్ తదితర మహానగరాలకు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం అదే స్థాయి వైద్య సేవలు సాయిరాం హాస్పిటల్‌లోనే అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. అత్యాధునిక వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు, నాణ్యమైన వైద్య సేవలతో సాయిరాం హాస్పిటల్ ప్రాంతీయ ఆరోగ్య రంగంలో మరో కీలక మైలురాయిని చేరుకుందని డాక్టర్ సునీల్ కుమార్ జంగాల పేర్కొన్నారు.










# అనుమానం పెనుభూతం

- న్యూరో సైకియాట్రిస్ట్ డాక్టర్ కంభంపాటి నారాయణరావ్ మ్యాక్స్ కేర్ హాస్పిటల్



**నవతెలంగాణ -ఖమ్మం**

చాలా మందికి అనుమానం అంటే భయం అనుకుంటారు కానీ మా భాషలో అనుమానం అంటే లేని దాన్ని ఊహించుకోవటం, ఆలా కాదు అని ఎన్ని సాక్ష్యాలు చూపించినా నమ్మకపోవటం దీన్ని డెల్యూషనల్ డిజార్డర్ అంటారని డాక్టర్ కంభంపాటి నారాయణరావ్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణ తో మాట్లాడుతూ డెల్యూషనల్ డిజార్డర్ ,ఇందులో రకాలు ఉంటాయి అంటే కొంతమందికి సహచరుల మీద అనుమానం భర్తకు భార్య మీద, భార్యకు భర్తమీద ఆలా ఎక్కడికి వెళ్లినా పదే పదే ఫోన్లు చెయ్యటం, చెప్పిన టైం కి రాకపోయినా వెంటనే రియాక్ట్ కావడం, చొక్కా లు ఫాంట్ లు వెతకడం, ఏమైనా వెంట్రుకలు ఉన్నాయా అని ఆలా, మగవారు అయితే ఆడవారి లోదుస్తులు వెదకటం తడి ఉంది ఏంటి అనటం, బయటకు వెళ్ళేటప్పుడు తలుపుకు తాళం వెయ్యటం, సీల్ వేసి వెళ్ళటం లాంటివి చేస్తారు. ఇది ఎక్కువ త్రాగుడులాంటి వ్యసానాలకు బానిస అయినవారిలో ఉండే అవకాశం ఉంటుంది. అలానే అవి లేని వారిలో కూడా చూస్తాము. ఇంకా తనని ఎవరో ఏదో చెయ్యటానికి ప్రయత్నిస్తున్నారని, తినేదాంట్లో ఏదో కలిపారని ఆలా ఇంట్లో వాళ్ళు పెట్టింది కూడా తినని వాళ్ళు ఉంటారు. వసీకరణ, పసరు పెట్టారు అనటం లాంటివి ఉంటాయి. ఇవి మన చుట్టూ ఉండేవారిలో కూడా ఉండటం వలన మనం దాన్ని జబ్బు అనుకోము మనం సరిగా ఆలోచిస్తే పసరు పెట్టారు అనుకుంటే మనం తిన్నది అరిగి పనికి రానిది ప్రొద్దున్నే బయటకు వస్తుంది. ఒకవేళ రూపాయి బిళ్ళ మింగితే అరగదు కనుక అలాగే బయటకు వస్తుంది. అరిగింది రూపం మార్చుకుని పనికిరానిది బయటకు పంపుతుంది. శరీరం మరి ఎప్పుడో పెట్టిన పసరు ఇప్పుడు ఎలా బయటకు వస్తుంది ఆలోచించాలి. అది కుదరదు కనుక దాన్ని కూడా అనుమానం జబ్బు అనొచ్చు. కాకపోతే చుట్టుపక్కల వాళ్ళు కూడా నమ్ముతారు కాబట్టి ఇలాంటివి కల్చర్ బౌండ్ సిండ్రూమ్స్ అని చెప్తారు. ఇలాంటిదే ఇంకొకటి ఇంద్రియం పొతే వీక్ అవుతామా ఇది కూడా ఒక అపోహే ఎక్కువ మన దేశంలో కనపడుతుంది. సిగ్గు, భయం అపోహ వల్ల చాలా మంది ఇది జబ్బు అని నమ్మి చాలా డబ్బులు ఖర్చుచేసుకుంటారు. డిప్రెషన్ అనేది ఒక మానసిక సమస్య. ఈ సమస్య కొంత మందికి జీవితంలో ఒకసారి సంభవించవచ్చు. కొంతమందికి కొన్ని మార్లు కూడా రావచ్చు ఎపిసోడ్లు రూపంలో డిప్రెషన్ వలన ఆలోచనలు అంటే భావాలు అంటే ఎమోషన్ తర్వాత దిన చర్యలు అంటే (డే టుడే యాక్టివిటీస్)ని ప్రతికూలంగా ప్రభావితం చేయవచ్చు అంటే (ఇంపార్టెంట్) అన్నమాట. ఇదివరకు ఆసక్తి చూపించిన కార్యకలాపాలపై ఆసక్తి లేకపోవడం విచారము, బాధ అనే అనుభూతి అంటే (ఫీలింగ్) కలిగిస్తుంది. వారి వృత్తిపరమైన బాధ్యతలు నిర్వర్తించటం లో కూడా సరిగ్గా చేసుకోలేకపోతారు. అయితే ఈ మానసిక సమస్య ని చికిత్స చేస్తే చాలా వరకు నివారించవచ్చు. ఒక అధ్యయనం ప్రకారం ప్రతి 15 మందిలో ఒకరు డిప్రెషన్‌తో బాధపడుతున్నారని తెలుస్తోంది. డిప్రెషన్ ఎప్పుడైనా రావచ్చు, ఏ ఏజ్ గ్రూప్ వాళ్ళకైనా కానీ చాలా మటుకు 20-25 ఇయర్స్ వాళ్ళల్లో ఏజ్ గ్రూపులో మొదటిసారిగా మొదలవుతుందని అంచనాలు చెప్తున్నాయి. ఈ సమస్య స్త్రీలలో ఎక్కువగా సంభవిస్తుంది, ఒక అధ్యయనం ప్రకారం మూడింట ఒక వంతు అంటే వన్ థర్డ్ స్త్రీలు జీవితకాలంలో, డిప్రెషన్ ఎపిసోడ్ ఒకసారి ఫేస్ చేస్తారని తెలుస్తోంది. ఈ మానసిక సమస్య ఆత్మహత్యలకు దారి తీసే అవకాశం ఎక్కువగా ఉన్నది అందుకని దీన్ని మనము గుర్తించి ట్రీట్మెంట్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. డిప్రెషన్ తో బాధపడుతున్న వారిలో చాలామందిలో కొన్ని లక్షణాలు ఉంటాయి. మనం జీవితంలో ఏదైనా(ఉద్యోగం, ఆస్తులు) కోల్పోయినప్పుడు, కానీ, మనకు చాలా కావలసిన వాళ్ళ చనిపోయినప్పుడు, మనం అనుకున్నది జరగనప్పుడు మనము చాలా నిరాశకు, నిస్పృహకు గురవుతూ ఉంటాం. కానీ అది కొన్ని రోజులు పాటు మాత్రమే ఉంటుంది, మళ్ళీ మనము మామూలు ఐపోతాం. కానీ ఎవరైతే డిప్రెషన్ కు గురి అవుతారో వారికి, ఎటువంటి సమస్య లేకున్నా కానీ, ఈ నిరాశ నిస్పృహ రోజంతా, కొన్ని రోజుల తరబడి ఉంటుంది. ఇంకా దిగులు, బాధ, నిద్రలేమి, ఆకలి లేకపోవడం, ఏ పని మీద ధ్యాస లేకపోవడం (వాళ్లకు ఏ సమస్య లేకున్నా,) ఎక్కువగా తీవ్రతరంగా, ఎక్కువ రోజులు కూడా ఉంటుంది. అంతేకాకుండా వారి డైనం దిన చర్యలు, ఇంకా వారి వృత్తిపరమైన బాధ్యతలు నిర్వర్తించలేక పోతారు. అంటే పనికి (ఉద్యోగానికి ) ఆలస్యంగా వెళ్ళటం, తరచూ కారణంలేకుండా సెలవులు తీసుకోవటం, పూర్తిగా వెళ్లకపోవటం లాంటివి జరుగుతూ ఉంటాయి. ఎప్పుడూ ఆలోచిస్తూ, దిగులుపడుతూ, వాళ్ళలో వాళ్ళే బాధపడుతూ కూర్చోవడం లాంటివి చేస్తూ ఉంటారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఈ వ్యాధులు చిన్నపిల్లలపై ఎక్కువ ప్రభావం చూపుతాయి
- తరచుగా పిల్లల శరీర ఉష్ణోగ్రతలు పరిశీలిస్తూ ఉండాలి
- వర్షాకాలంలో పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి ఉండాలి
- రక్తం చిక్కపడితే గుండెకు ముప్పు వాటిల్లుతుంది
- ఆయాసం, కళ్లు తిరగడం గుండెజబ్బు లక్షణాలు
- 'నవతెలంగాణ'తో షేక్ ఖాసీం, ఎండీ (జనరల్ మెడిసిన్)



**నవతెలంగాణ-సత్తుపల్లి**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఈ వ్యాధులు చిన్న పిల్లల ఆరోగ్యంపై ఎక్కువ ప్రభావం చూపుతాయని, తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తతతో ఉండాలని డాక్టర్ షేక్ ఖాసీం, ఎండీ (జనరల్ మెడిసిన్) అన్నారు. 'డాక్టర్స్ డే' సందర్భంగా ఆయన 'నవతెలంగాణ' ప్రతినిధితో ముచ్చటించారు. సీజనల్ వ్యాధుల ప్రభావం చిన్నపిల్లలపై ఎక్కువగా ఉంటుందన్నారు. వర్షాకాలం సీజన్లో పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకోవాలన్నారు. తరచుగా తడవడం మూలంగా ఫంగల్ ఇన్ఫెక్షన్లు సోకుతాయన్నారు. వీటితో పాటు సీజనల్ గా వచ్చే వ్యాధులు జ్వరం, శ్వాసకోశ, స్టమక్ అలర్జీలు సమస్యలు వస్తూ ఉంటాయన్నారు. వర్షాకాలంలో పిల్లలకు ఫంగల్ ఇన్ఫెక్షన్లు సోకకుండా ఉండటానికి తడిబట్టలు వేయరాదన్నారు. షఉస్ తడిలేకుండా పొడిగా ఉండటానికి ఆరుబయట ఆరబెట్టాలన్నారు. పసిపిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంటుందన్నారు. వాళ్లకి కడుపునొప్పి వచ్చినా, ఇతరత్రా శరీరంలో ఉన్న ఇబ్బందులను చెప్పుకోలేని పరిస్థితిలో ఉంటారు కాబట్టి నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని డాక్టర్ ఖాసీం, ఎండీ సూచించారు. ఆలస్యం అయిన కొద్దీ పిల్లల ఆరోగ్య పరిస్థితి జఠిలమవుతుందన్నారు. సీజనల్ వ్యాధులు ఎక్కువ శాతం దోమల కారణంగా, ఆహారం కలుషితం ద్వారా సంక్రమిస్తాయన్నారు. నివసిస్తున్న పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులు సోకకుండా దోమల నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రభలకుండా చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు వారి ఆరోగ్య విషయాలపై ప్రత్యేకంగా శ్రద్ధ చూపాలని, శరీర ఉష్ణోగ్రతలను పరిశీలిస్తూ ఉండాలన్నారు. వర్షాకాలం గాలిలోనే ఇన్ఫెక్షన్లు ఉంటాయని, కాస్తంతా నలతగా కనిపించినా వైద్యుని సంప్రదించాలన్నారు. పిల్లలపై సొంత వైద్యం చేయవద్దన్నారు. జంక్ ఫుడ్స్‌కు పిల్లలను దూరంగా ఉంచాలన్నారు.

**రక్తం చిక్కపడితే గుండెకు ముప్పు**

రక్తం చిక్కపడితే గుండెకు ముప్పు వాటిల్లుతుందని, గుండె అనారోగ్యం మనిషి మనుడకు ప్రమాదకరంగా మారుతుందని డాక్టర్ ఖాసీం ఎండీ స్పష్టం చేశారు. ఆయానం, కళ్లు తిరగడం గుండెజబ్బు లక్షణాలుగా ఆయన చెప్పుకొచ్చారు. ఇదిలా ఉంటే వివిధ రకాల మందుల వాడకం పెరిగి డీ హైడ్రేషన్ కారణంగా కిడ్నీ సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని డాక్టర్ ఖాసీం తెలిపారు. కిడ్నీ పేషంట్లు బీపీ, షుగర్, బరువు నియంత్రణను అదుపులో ఉంచుకోవాలన్నారు. మూత్రంలో ప్రొటీన్లు పోవడం అనేది కిడ్నీ సమస్యలకు సూచికగా ఆయన చెప్పారు. కిడ్నీలో నీటి బుడగలు, క్రియాటిన్ పెరగడం, విపరీతమైన వాంతులు, ఆకలి లేకపోవడం, చిన్న వయసులోనే రక్తహీనత లోపించడం, ఉబ్బు కామెర్లు ఇవన్నీ కిడ్నీ సంబంధిత వ్యాధిగా గుర్తించాలన్నారు. ఆకుకూరలు ఎక్కువగాను, మాంసాహారం తక్కువగాను తీసుకోవాలన్నారు. తీసుకొనే ఆహారంలో పొటాషియం, సోడియం శాతం తక్కువగా ఉండేలా చూసుకోవాలని డాక్టర్ ఖాసీం జనరల్ మెడిసిన్ తెలిపారు.

# సామాన్యులకు అందుబాటులో.. దివ్య డయాగ్నస్టిక్ సెంటర్

- పాథాలజిస్టు డాక్టర్ వాసుదేవ్



**నవతెలంగాణ-గాంధీచౌక్**

అత్యాధునిక వైద్య పరీక్షలను సామాన్యులకు అందుబాటు ధరల్లో అందించడమే లక్ష్యంగా దివ్య డయాగ్నస్టిక్ సెంటర్ సేవలందిస్తోందని ప్రముఖ పాథాలజిస్టు డాక్టర్ వాసుదేవ్ తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడుతూ డయాగ్నస్టిక్ సెంటర్‌లో అందుబాటులో ఉన్న సేవలను వివరించారు. అత్యాధునిక పరికరాలతో మైక్రోబయాలజీ, పాథాలజీ, హీమటాలజీ, బయోకెమిస్ట్రీ తదితర అన్ని రకాల ప్రయోగశాల పరీక్షలను నిర్వహిస్తున్నామని తెలిపారు. సామాన్య ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన పరీక్షలు అందించడం తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు.అల్ట్రాసౌండ్ స్కానింగ్, సీటీ స్కాన్, ఎంఆర్ఐ స్కాన్, రొటీన్ ఎక్స్‌రే, ఓపీజీ ఎక్స్‌రే వంటి ఆధునిక నిర్ధారణ సేవలు కూడా ఒకే చోట అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అర్హత కలిగిన పాథాలజిస్టులు, రేడియాలజిస్టుల పర్యవేక్షణలో గత 17 సంవత్సరాలుగా విశ్వసనీయమైన వైద్య నిర్ధారణ సేవలు అందిస్తున్నామని తెలిపారు. రోగుల సౌకర్యార్థం ప్రత్యేక హెల్త్ కార్డు సదుపాయం కల్పించామని, హెల్త్ కార్డు కలిగిన వారికి అన్ని పరీక్షలపై 30 శాతం వరకు రాయితీ అందిస్తున్నామని చెప్పారు. అదనంగా హెల్త్ ప్రొఫైల్ ప్యాకేజీలపై 40 నుంచి 50 శాతం వరకు ప్రత్యేక డిస్కౌంట్ అందిస్తున్నామని డాక్టర్ వాసుదేవ్ తెలిపారు. నాణ్యమైన, వేగవంతమైన వైద్య నిర్ధారణ సేవలను అందిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందుతున్నామని ఆయన పేర్కొన్నారు.

# అధిక వ్యాయామం కూడా ఆరోగ్యానికి ముప్పే

- తేలికపాటి వ్యాయామంతోనే మంచి ఆరోగ్యం సాధ్యం
- ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ కొలికొండ మహేంద్ర కుమార్



**నవతెలంగాణ-గాంధీచౌక్**

అధికంగా, శరీర సామర్థ్యానికి మించి వ్యాయామం చేయడం ఆరోగ్యానికి మేలు కంటే హానినే ఎక్కువ చేస్తుందని ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ కొలికొండ మహేంద్ర కుమార్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ, ఎముకల ఆరోగ్యంపై పలు సూచనలు చేశారు. అవసరానికి మించి హెవీ ఎక్సర్‌సైజ్‌లు చేయడం వల్ల ఎముకలు, కండరాలపై అధిక ఒత్తిడి పడుతుందని, ఫలితంగా కండరాలు బలహీనపడడం, ఎముకల సాంద్రత తగ్గడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. కరోనా రెండో దశ అనంతరం ఇలాంటి సమస్యలతో ఆస్పత్రికి వచ్చే వారి సంఖ్య పెరిగిందని పేర్కొన్నారు. ప్రతిరోజూ శరీరానికి తగినంత వ్యాయామం చేయడం మంచిదేనని, అయితే హెవీ వర్కౌట్లకు బదులుగా వాకింగ్, జాగింగ్, తేలికపాటి వ్యాయామాలు చేయడం ఆరోగ్యానికి మరింత మేలు చేస్తుందని సూచించారు. వర్షాకాలంలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే అవకాశం ఉన్నందున వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని చెప్పారు. విద్య, వైద్యం సమాజ అభివద్ధికి అత్యంత కీలకమైన రంగాలని పేర్కొన్న ఆయన, ఈ రెండు రంగాలపై ప్రభుత్వాలు మరింత బాధ్యతతో వ్యవహరించాలని అభిప్రాయపడ్డారు. నాణ్యమైన విద్య, వైద్యం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు తమ ఆరోగ్యంపై స్వయంగా శ్రద్ధ చూపాలని, సమతుల్య ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, పరిశుభ్రమైన జీవనశైలి ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని సూచించారు. అనుకోని ప్రమాదాలు, అత్యవసర వైద్య అవసరాల సమయంలో ఆర్థిక భారం తగ్గించుకోవడానికి ప్రతి కుటుంబం ఆరోగ్య బీమా (హెల్త్ ఇన్సూరెన్స్) తీసుకోవడం మంచిదని డాక్టర్ కొలికొండ మహేంద్ర కుమార్ సూచించారు.




# చిన్నారులకు వైద్య వరం డాక్టర్ రవికుమార్

- ఈ ప్రాంతలో వైద్య సేవలతోనే ఆత్మసంతృప్తి
- డాక్టర్ కాపుల రవికుమార్ రేవతి నర్సింగ్ హోమ్ భద్రాచలం

## రామయ్య పట్నంలో చిన్నారుల శ్రీరామరక్ష "రేవతి నర్సింగ్ హోమ్"

నవతెలంగాణ-భద్రాచలం

మహానగరంలోని చిన్నారుల కార్పొరేట్ ఆసుపత్రి వైద్యులకు కూడా సాధ్యం కానీ కష్టతరమైన కేసుని బాధ్యతగ స్వీకరించి కేవలం 900 గ్రాములతో పుట్టిన నవజాత శిశువుకి 25 రోజులపాటు అత్యవసర చికిత్స అందించి ప్రాణాలను కాపాడి చిన్నారుల వైద్య వరంగా నిలిచారు డాక్టర్ కాపుల రవికుమార్. తల్లి బిడ్డలకు ఏకకాలంలో బ్రెయిన్ మలేరియా సోకి తల్లి మృతి చెందగా మూడు సంవత్సరాల చిన్నారి సైతం రక్తపు వాంతులతో కోమా స్థితిలో ఆ చిన్నారిని హయ్యర్ సెంటర్‌కి తీసుకు వెళ్లలేని కుటుంబ పరిస్థితిని అర్థం చేసుకొని తనకున్న అనుభవంతో ఇక్కడే చికిత్స అందించి చిన్నారి ప్రాణాలను కాపాడి "రామయ్య పట్నం"లో చిన్నారులకు శ్రీరామరక్షగ నిలిచింది "రేవతి నర్సింగ్ హోమ్". 2డి ఎకో లో కూడా గుర్తించలేని గుండె బలహీనతను చటస్కోపు ద్వారా గుర్తించి రాబోయే హృదయ ముంపు నుండి ఇరువురు చిన్నారులను కాపాడి అధునాతన కార్పొరేట్ వైద్యానికే సవాల్ విసిరారు డాక్టర్ కాపుల రవికుమార్. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో వందల చిన్నారులకు తన 30 ఏళ్ల అనుభవంతో మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యాధునిక వైద్యాన్ని అందిస్తూ ఏజెన్సీ ప్రాంత





చిన్నారులతో విడదీయలేని అనుబంధాన్ని ఏర్పరచుకున్నారు డాక్టర్ కాపుల రవికుమార్. ఇంటర్మీడియట్ వరకు ఇక్కడే విద్యను అభ్యసించి ఎంబిబిఎస్ డిగ్రీ వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో పూర్తి చేసుకున్నారు డాక్టర్ రవికుమార్. ప్రసిద్ధిగాంచిన గాంధీ మెడికల్ కళాశాలలో 1996లోనే పీజీ పూర్తి చేసిన డాక్టర్ రవికుమార్ గాంధీ ఆసుపత్రితో పాటు కార్పొరేట్ యశోద ఆసుపత్రిలోనూ చిన్నారులకు వైద్య సేవలను అందించారు. తాను చదివిన చదువుకి యశోద ఆసుపత్రిలో సేవలు చేసే అవకాశం ఉన్నప్పటికీ ఈ ప్రాంతం పై ఉన్న మమకారంతో 19/01/1999 నాడు భద్రాచలం పట్టణంలో రేవతి నర్సింగ్ హోమ్‌ని ప్రారంభించారు. రేవతి నర్సింగ్ హోమ్ ప్రారంభించిన అతి కొద్ది కాలంలోనే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే చిన్నారుల సంరక్షణకు కేరాఫ్‌గా రేవతి నర్సింగ్ హోమ్ నిలిచింది అనటంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం నియోజకవర్గంలో వర్షాకాలం సీజన్లో వచ్చే డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వంటి సీజనల్ వ్యాధులకు అత్యుత్తమ వైద్యాన్ని అందిస్తూ చిన్నారుల ప్రాణాలకు శ్రీరామరక్షణగా పిలుస్తుంది రేవతి నర్సింగ్ హోమ్. ప్రధానంగా 2023 సంవత్సరంలో డెంగ్యూ విజరంబన ఏజెన్సీ అతలాకుతలమవుతున్న సమయంలో 8000 నుండి 15 వేల లోపు ప్లేట్లెట్స్‌తో అత్యంత ప్రమాదకర పరిస్థితిలో ఉన్న చిన్నారులకు సైతం ఇక్కడే వైద్య సేవలను అందించి డెంగ్యూ పై విజయం సాధించారు డాక్టర్ రవికుమార్. విష జ్వరాలతో కోమా స్థాయిలో ఉన్న చిన్నారులకు సైతం వైద్యం అందించి ప్రాణాలను కాపాడగలిగారు డాక్టర్ రవి కుమార్.

### ఈ ప్రాంతంలో వైద్య సేవలతోనే సంతృప్తి
### డాక్టర్ రవికుమార్ రేవతి నర్సింగ్ హోమ్

ఏజెన్సీ ప్రాంత చిన్నారులకు వైద్య సేవలు అందించడంతోనే వైద్య వృత్తిలో పూర్తి సంతృప్తి చెందాను. ఈ ప్రాంత ప్రజలతో 27 సంవత్సరాల విడదీయలేని బంధాన్ని ఏర్పరచుకున్నాను. ఈ 27 సంవత్సరాల కాలంలో ఈ ప్రాంత ప్రజలు అధికారులు రాజకీయ పక్ష నాయకులు ప్రజాప్రతినిధులు పూర్తి సహకారంతోనే స్వేచ్ఛగా వైద్య సేవలను అందించగలుగుతున్నాము. నిరక్షరాస్యత అవగాహన లోపంతోనే ఏజెన్సీ గ్రామాలలో విష జ్వరాలు సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చే చిన్నారులకు వైద్యాన్ని అందించటంతో పాటు తల్లిదండ్రులకు పరిసరాల శుభ్రత పై దోమల నివారణ పై అవగాహన కల్పించడం కూడా బాధ్యతగా నివర్తిస్తున్నాం. చిన్నారులకు తల్లి పాలు ఎంత శ్రేష్టమో తెలియజేయడంతో పాటు చిన్న పిల్లల తల్లులు పౌష్టికాహారాన్ని తీసుకోకపోవటం వల్ల చిన్నారులపై పడే రక్తహీనత ప్రభావం పై కూడా అవగాహన కల్పిస్తున్నాం. వైద్యరంగం ఎంతో అభివృద్ధి చెందుతున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికీ చిన్నారులపై సొంత వైద్య ప్రయోగాలు చేస్తున్నారు ఇది మంచిది కాదు. ఖచ్చితంగా నిపుణులైన వైద్యుల సూచనలతోనే చిన్నారులకు వైద్యాన్ని అందించాలి. వైద్యుల దినోత్సవం సందర్భంగా నా తోటి వైద్యులకు నవతెలంగాణ పత్రిక ద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

# నమ్మకమైన వైద్యానికి శ్రీ క్రాంతి హాస్పిటల్స్

- డాక్టర్ రమేష్ కుమార్, డాక్టర్ బీఎన్ చైతన్య

నవతెలంగాణ-పాల్వంచ

నమ్మకమైన నాణ్యత వైద్యానికి పాల్వంచలోని ధమ్మపేట రోడ్, శివనగర్, భారత్ పెట్రోలియం బంక్ ఎదురుగా శ్రీ క్రాంతి హాస్పిటల్స్ చిరునామాగా నిలుస్తుందని డాక్టర్ రమేష్ కుమార్, డాక్టర్ బీఎన్ చైతన్య తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా తోటి వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు. తమ హాస్పిటల్‌లో ఎమర్జెన్సీ, ట్రామా క్రిటికల్ కేర్ డెంటల్ మల్టీ స్పెషాలిటీ మధుమేహం (డయాబెటీస్) సమస్యలుకు తమ ఆసుపత్రిలో ప్రత్యేక వైద్యం అందిస్తున్నామని తెలిపారు. డయాబెటిస్ నియంత్రణలో ఉంచండి...ఆరోగ్యంగా జీవించండి చెప్పారు. ఈ లక్షణాలు ఉంటే జాగ్రత్త తరచుగా మూత్రానికి వెళ్లడం, ఎక్కువ దాహం వేయడం, ఎక్కువ ఆకలి వేయడం, బలహీనంగా అనిపించడం, కాళ్లలో తిమ్మిర్లు లేదా మొద్దుబారడం, మసకగా కనిపించడం, బరువు తగ్గడం ,గాయాలు త్వరగా మానకపోవడం జరుగుతుందన్నారు.





#### తినకూడని ఆహారాలు

తీపి పదార్థాలు, కూల్ డ్రింక్స్, కేకులు, ఐస్ క్రీమ్, బర్గర్, పిజ్జా, వైట్ బ్రెడ్, నూడుల్స్, చిప్స్, వేయించిన పదార్థాలు

#### తినవచ్చే పండ్లు (పరిమిత మోతాదులో)

ఆపిల్, జామ, బత్తాయి, నారింజ, పియర్, పుచ్చకాయ, దానిమ్మ బొప్పాయి, ఉసిరికాయ, నేరేడు పండ్లు రోజుకు ఒకటి లేదా రెండు సర్వింగ్స్ మాత్రమే తీసుకోవాలి. ప్రతి 3 నెలలకు ఒకసారి హెచ్‌బీఏవన్‌సీ పరీక్ష చేయించుకోవాలని చెప్పారు.

#### షుగర్ తగ్గినప్పుడు కనిపించే లక్షణాలు

తల తిరగడం, చెమటలు పట్టడం, బలహీనత, చేతులు వణకడం, తలనొప్పి, గుండె వేగంగా కొట్టుకోవడం ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలన్నారు. మా డయాబెటిస్ సేవలు, బ్లడ్ షుగర్ పరీక్ష, హెచ్‌బీఏవన్‌సీ పరీక్ష, డైట్ అండ్ లైఫ్ స్టైల్ కౌన్సిలింగ్, డయాబెటిస్ మందుల నిర్వహణ, డయాబెటిక్ ఫుట్ కేర్, డయాబెటిస్ వల్ల వచ్చే సమస్యల నివారణ అపాయింట్‌మెంట్ కోసం సంప్రదించండి 9849746032, 9642074785 తెలిపారు.

### అన్ని రకాల దంత వైద్య సేవలు

#### డా.బీఎన్ చైతన్య, రూట్ కెనాల్ స్పెషలిస్ట్

పిల్లల నుండి పెద్దల వరకు అన్ని రకాల దంత వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని డా.బీఎన్ చైతన్య తెలిపారు. డెంటల్ సేవలు డెంటల్ క్లీనింగ్ ,ఇప్పుడు డెంటల్ క్లీనింగ్ పూర్తిగా ఉచితం చెప్పారు.

#### మా వద్ద అందుబాటులో ఉన్న దంత వైద్య సేవలు

దంతాల పరీక్ష డెంటల్ క్లీనింగ్ (స్కేలింగ్), రూట్ కెనాల్ చికిత్స పళ్ల తొలగింపు, దంత పూరణలు కృత్రిమ దంతాలు, క్యాప్స్ అండ్ బ్రిడ్జెస్ క్రౌన్స్ కాస్మెటిక్ డెంటిస్ట్రీ, పిల్లల దంత వైద్యం చిగుళ్ల వ్యాధుల చికిత్స, దంత నొప్పి చికిత్స నోటి దుర్వాసన నివారణ, మా హాస్పిటల్లో ప్రత్యేకతలు అనుభవజ్ఞులైన దంత వైద్యులు ఆధునిక పరికరాలతో చికిత్స, పరిశుభ్రమైన క్లినిక్, నాణ్యమైన చికిత్స, అత్యవసర దంత సేవలు 24/7 అత్యవసర సేవలు అత్యవసర దంత వైద్య సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయి. అపాయింట్‌మెంట్ కోసం 98497 46032, 9642074785 సంప్రదించాలని చెప్పారు.













అనుదినం... జనస్వరం Advt Spl. Feature నవతెలంగాణ ప్రత్యేక అనుబంధం |01 బుధవారం, జులై 2026

# వైద్యరంగంలో నూతన వరవడిని సృష్టిస్తున్న నీరజ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

- భద్రగిరిలో మొట్టమొదటి మహిళా సర్జన్...ఏకైక మహిళ జనరల్ మెడిసిన్
- అన్ని రకాల వైద్యం ఒకే చోట


డా॥ నీరజా రెడ్డి
MBBS, DNB జనరల్ ఫిజీషియన్


డా॥ శ్రీకాంత్ రెడ్డి
MBBS, DCH పిడియాట్రిక్స్


డా॥ సబిత రెడ్డి
MBBS, M.S (Gandhi) జనరల్ సర్జన్

**నవతెలంగాణ-భద్రాచలం**

ఏజెన్సీ వైద్య చరిత్రలోనే మొట్టమొదటి మహిళా సర్జన్‌గా డాక్టర్ సబితా రెడ్డి ఏకైక మహిళ జనరల్ మెడిసిన్‌గా డాక్టర్ నీరజారెడ్డిలు నీరజ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ద్వారా ఈ ప్రాంత ప్రజలకు మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలను అందిస్తూ వైద్యరంగంలో నూతన వరవడిని సృష్టిస్తున్నారు. చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి నేతృత్వంలో భద్రాచలం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఔట్ గేట్ ఎదురుగా 2022 ఆగస్టు 20న ప్రారంభించిన నీరజ మల్టీస్పెషల్టి హాస్పిటల్ నాలుగేళ్ల కాలంలోనే ఎన్నో అసాధారణమైన వైద్య చికిత్సలను సాధారణ ఫీజులకే అందించి భద్రగిరిలో మెడికల్ హబ్‌గా నిలబెట్టింది. 65 సంవత్సరాల వృద్ధుడికి మెదడులో రక్తం గడ్డ కట్టడంతో 14 రోజులపాటు ఐసీయూలో చికిత్సను అందించి సాధారణ స్థితికి తీసుకువచ్చిన డాక్టర్ నీరజారెడ్డి చక్కెర, రక్తపోటు, పక్షవాతం, మూర్ఛ అన్ని రకాల విష జ్వరాలకు అధునాతన పద్ధతిలో వైద్య సేవలను అందిస్తూ తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. సాధారణంగా భద్రాచలం వంటి ఏజెన్సీలో వర్షాకాలంలో వ్యాపించే సీజనల్ జ్వరాలకు నీరజారెడ్డి వైద్య సేవలను అందిస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు. ప్లేట్లెట్స్ రక్తహీనత బ్రెయిన్, మలేరియా సమస్యలకు సైతం నీరజారెడ్డి నేతృత్వంలో అధునాతన పద్ధతిలో వైద్య సేవలను నిరజ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో అందుబాటులో ఉంచారు. పాయిజన్ తీసుకున్న వ్యక్తిని కాపాడేందుకు సుమారు 100 పాయిజన్ యాంటీ డోస్ ఇంజక్షన్ అందించి ప్రాణాలను కాపాడి వైద్యరంగంలోనే అద్భుతాన్ని సృష్టించారు. సాధారణంగా పాయిజన్ తీసుకున్న కేసులకు 10 నుండి 15 వరకే యాంటీడోస్ వినియోగించాల్సి ఉండగా రోగి పరిస్థితి తీసుకున్న పాయిజన్ పరిమితిని అంచనా వేసి మృత్యువు చెంతకు చేరిన రోగికి పునర్జన్మను అందించారు నీరజ మల్టీ స్పెషాలిటీ వైద్యులు. ఏజెన్సీ చరిత్రలోనే మొట్టమొదటి మహిళా సర్జన్‌గా గుర్తింపు పొందిన సబితా రెడ్డి అతి తక్కువ ఫీజులకే క్లిష్టమైన ఆపరేషన్లను నిర్వహిస్తూ ఏజెన్సీ సంజీవినిగా నిలుస్తున్నారు. 40 సంవత్సరాలు పైబడిన మహిళలకు సంభవించే గర్భకోశ సమస్యలకు గర్భంలో ఏర్పడే కనితులను తొలగించేందుకు అత్యాధునికమైన పద్ధతిలో ఆపరేషన్లు నిర్వహించి మహిళలకు భరోసాగా నిలుస్తున్నారు. మహిళలకు పురుషులకు చిన్నారులకు సైతం అన్ని రకాల ఆపరేషన్లు సమర్థవంతంగా నిర్వహిస్తున్న సబితా రెడ్డి కార్పొరేట్ వైద్యులకు సైతం సాధ్యం కానీ కష్టతరమైన ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. రోగులకు వ్యాధులను బట్టి చికిత్సను అందించడమే కాకుండా మానసిక ధైర్యం పెంపొందించేందుకు మానసిక సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కౌన్సిలింగ్ సైతం నీరజ మల్టీ స్పెషాలిటీ వైద్యులు అందిస్తున్నారు.

డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి నేతృత్వంలో అప్పుడే పుట్టిన నవజాత శిశువుల నుండి 16 సంవత్సరాల బాల బాలికల వరకు అన్ని రకాల వైద్య సేవలను అందిస్తున్నారు. ప్రత్యేకించి ఏజెన్సీ ప్రాంతంలో చిన్నారులలో నెలకొనే రక్తహీనత సమస్యలకు వైద్య పరిష్కారాన్ని చూపుతున్నారు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి. చింతూరు మండలానికి చెందిన 11 సంవత్సరాల బాలుడికి 12 శాతం ఉండాల్సిన రక్త శాతం రెండు శాతానికే పడిపోగా కోమా స్థితిలో ఉన్న బాలుడిని యథాస్థితికి తీసుకురావడంలో శ్రీకాంత్ రెడ్డి వైద్య అనుభవం ప్రత్యేకంగా నిలుస్తుందని చెప్పాలి.

## ఏజెన్సీలో విస్తృతంగా వైద్య శిబిరాలు

నీరజ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ స్థాపించిన నాటినుండి జిల్లా వ్యాప్తంగా మారుమూల గ్రామాలలో ప్రతినెల ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తూ మందులను సైతం ఉచితంగా అందిస్తున్నారు. ఏజెన్సీ గ్రామాలలో ప్రభల్లే సీజనల్ వ్యాధుల సమయంలో వైద్య శిబిరాల ద్వారా రక్త పరీక్షలు సైతం నిర్వహించి కావలసిన మందులను అందిస్తున్నారు.

అంతేకాకుండా ప్రతి బుధవారం ఉచిత ఓపి ప్రతి సోమవారం ఉచిత చెక్కర పరీక్షలు నిర్వహిస్తున్నారు నీరజ మల్టీస్పెషల్టి హాస్పిటల్. 24 గంటలు అత్యవసర వైద్య సేవలను అందుబాటులో ఉంచడంతోపాటు అధునాతన మిషనరీలతో రక్త పరీక్షలు ఎక్స్రే ఈసీజీ తదితర అవకాశాలను అందుబాటులో ఉంచారు. ఏజెన్సీ వైద్య చరిత్రలోనే మొట్టమొదటి మహిళా జనరల్ మెడిసిన్ మహిళా సర్జన్ సేవలతో నిరజ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ జిల్లాలోనే ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందని చెప్పాలి.

# సామాన్యులకు అందుబాటులో అన్ని రకాల వైద్య సేవలు

- రామకృష్ణ నర్సింగ్ హోమ్ వైద్యులు ముదిగొండ రామకృష్ణ



**నవతెలంగాణ-భద్రాచలం**

సామాన్య ప్రజలకు అందుబాటులో జనరల్ వైద్య సేవలు సర్జికల్, లాప్రోస్కోపీ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చామని రామకృష్ణ నర్సింగ్ హోమ్, వైద్యులు డాక్టర్ ముదిగొండ రామకృష్ణ నవతెలంగాణకు తెలిపారు. ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలంలో సాధారణ ఫీజులకే కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో పట్టణంలోని చందమామ హోటల్ పక్క సందులో సొంత భవన సముదాయంలో రామకృష్ణ నర్సింగ్ హోమ్‌ని నెలకొల్పామని తెలిపారు. అన్ని రకాల జ్వరాలకు వైద్య సేవలను అందించటంతో పాటు అపెండిక్స్ గాల్ బ్లాడర్ రాళ్లు కిడ్నీలో రాళ్లు, పేగు పగలటం, హైడ్రోసెల్, అన్ని రకాల హెర్నియా సర్జరీలు నిర్వహించడంతోపాటు క్లిష్టతరమైన గర్భసంచి అండాశయ కణితిలు తొలగింపుకు శత్ర చికిత్సలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు థైరాయిడ్ నిర్ధారణ పరీక్షలను సైతం నిర్వహిస్తున్నామని అన్నారు. కాలిన గాయాలకు అత్యాధునికమైన వైద్య సదుపాయాన్ని రామకృష్ణ నర్సింగ్ హోమ్‌లో అందుబాటులోకి తీసుకొచ్చామని డాక్టర్ ముదిగొండ రామకృష్ణ తెలిపారు. ఐసీయూ వెంటిలేటర్ సౌకర్యంతో పాటు అధునాతన లేబరేటరీతో అన్ని రకాల మూత్ర రక్త పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈసీజీ ఎక్స్రే అవకాశం ఉన్న రామకృష్ణ నర్సింగ్ హోమ్ అర్హాత అంకితభావం కలిగిన నర్సింగ్ సిబ్బందితో రోగులకు సేవలను అందిస్తున్నామని అన్నారు. సాధారణంగా భద్రాచలం వంటి ఏజెన్సీ ప్రాంతంలో వర్షాకాలంలో విస్తరించే అన్ని రకాల విష జ్వరాలకు జ్వరాలతో సంభవించే రక్త కణాల సమస్యకు అత్యాధునిక పద్ధతిలో వైద్య సేవలను అందిస్తున్నామని అన్నారు. సాధారణ ఫీజులతో కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో రామకృష్ణ నర్సింగ్ హోమ్, వైద్య సేవలను అందిస్తుందని డాక్టర్ ముదిగొండ రామకృష్ణ నవతెలంగాణకు స్పష్టం చేశారు.






# ఎనిమిది పదుల నిరంతర సేవకుడు, శ్రామికుడు

## రెడ్ క్రాస్ ద్వారా 2500 మందికి నేత్ర చికిత్సలు చేపించిన జిల్లా కో ఆర్డినేటర్

- తల సేమియా వంటి ప్రాణాత్మక వ్యాధిపై పోరాటాన్ని కొనసాగిస్తున్న మొదటి తరం వైద్యులు
- గిరి బిడ్డలకు నర్సింగ్ విద్యను అందుబాటులోకి తీసుకొచ్చిన డాక్టర్ ఎస్.ఎల్ కాంతారావు

**నవతెలంగాణ-భద్రాచలం**

నాలుగు రాష్ట్రాల సరిహద్దు కేంద్రమైన భద్రాచలం పట్టణంలో మొట్టమొదటిసారిగా నర్సింగ్ విద్యను అందుబాటులోకి తీసుకువచ్చి మారుతి పారా మెడికల్ నర్సింగ్ కళాశాలను స్థాపించి ఎనిమిది పదుల వయసులోనూ నిరంతరాయంగా శ్రమిస్తూ సేవలను కొనసాగిస్తున్న డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు పై వైద్యుల దినోత్సవం సందర్భంగా నవతెలంగాణ అందిస్తున్న ప్రత్యేక కథనం.

భద్రాచలం మొదటి తరం వైద్యులలో ఒకరైన డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యుడిగా సేవలందించారు. కనీస సౌకర్యాలు కూడా లేని రోజులలో భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్‌గా బాధ్యతలు చేపట్టి ఆసుపత్రి అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు. ప్రభుత్వ వైద్యునిగా పదవీ విరమణ పొందిన అనంతరం సైతం వైద్యరంగంలోని కొనసాగిస్తూ ఈ ప్రాంత ప్రజలకు అనేక రూపాలలో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ వైద్య నారాయణ హరి అనే పదానికి నిర్వచనంగా నిలుస్తున్నారు.


### ఏజెన్సీకి నర్సింగ్ విద్యను పరిచయం చేసిన డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు

నర్సింగ్ విద్య కావాలంటే ఖమ్మం వంటి పట్టణాలకు తరలి వెళ్లే పరిస్థితుల నుండి పట్టణంలోని తోటి వైద్యుల సహకారం భాగస్వామ్యంతో మారుతి పర మెడికల్ నర్సింగ్ కళాశాలను స్థాపించారు డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు. స్థాపించిన నాటి నుండి వందలాదిమంది నర్సింగ్ విద్యార్థినీ, విద్యార్థులకు విద్యను అందించి ప్రభుత్వ కొలువులతో పాటు హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు ముంబై వంటి మహా నగరాలలో కార్పొరేట్ హాస్పిటల్‌లో కొలువులు సాధించేలా విద్యార్థినీ, విద్యార్థులను తీర్చిదిద్దారు. విశాలమైన తరగతి గదులు లేబరేటరీలు అనుభవం అర్హత కలిగిన అధ్యాపకులతో నర్సింగ్ విద్యను అందిస్తున్నారు మారుతి పారామెడికల్ కళాశాల అధినేత డాక్టర్ ఎస్.ఎల్.కాంత రావు.

### తలసేమియా, సికిల్ సిల్‌ఎనీమియ పై కొనసాగిస్తున్న పోరాటం

ఏజెన్సీ ప్రాంతంలో ప్రాణాలను హరిస్తున్న తల సేమియా, సికిల్ సిల్ ఎనీమియ వ్యాధులపై డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు పెద్ద పోరాటాన్ని కొనసాగిస్తున్నారని చెప్పాలి. ఇండియన్ సొసైటీ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని రెడ్ క్రాస్ బిల్డింగ్ ఆవరణలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హాస్పిటల్‌ని ఏర్పాటు చేపించి నిరంతరాయంగా తల సేమియా సికిల్ సిల్ ఎనీమియా వ్యాధి బాధితులకు రక్త మార్పిడి చికిత్స చేస్తూ మందులను సైతం ఉచితంగా అందిస్తున్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి అధ్యక్ష బాధ్యతలో ఉన్న రాష్ట్ర గవర్నర్ సౌందర్య రాజన్ చేతుల మీదుగా శంకుస్థాపన చేపించి అతి తక్కువ కాలంలోనే అందరి సహకారంతో ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేపించారు. నిర్మాణ పనులు పూర్తి అయిన వెంటనే మరో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ప్రారంభించి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హాస్పిటల్‌లో వందలాదిమంది తల సేమియా వ్యాధి బాధితులు చికిత్సలు పొందటంతో పొందుతున్నారు.




అంతేకాకుండా ఎనిమిది లక్షల 50 వేల రూపాయలు విలువ చేసే క్లియర్ 181 మిషనరీతో రక్త పరీక్షలు నిర్వహిస్తూ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రితో పాటు ఇతర వైద్యశాలలకు కావాల్సిన రక్తాన్ని శుద్ధిచేసి అందిస్తున్నారు.

### 2500 మందికి ఉచిత నేత్ర శస్త్ర చికిత్సలు చేపించిన డిస్టిక్ కో ఆర్డినేటర్

గడిచిన మూడేళ్ల కాలంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డిస్టిక్ కోఆర్డినేటర్‌గా డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు చొరవతో సుమారు 2500 మందికి ఉచితంగా నేత్ర శస్త్ర చికిత్సలు చేపించి దృష్టి ప్రసాదించారు. దపతఫాలుగా బాధితులను ఎంపిక చేసి సొంత వాహనాలలో ఆసుపత్రికి తరలించి కంటి ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించారు. అంతేకాకుండా మూడు సంవత్సరాల కాలంలో 98 మెగా హెల్త్ క్యాంపులను మారుమూల గిరిజన ప్రాంతాలలో నిర్వహించి వేలాది మంది పేద ప్రజలకు ఉచిత పరీక్షలు నిర్వహించడంతోపాటు మందులను సైతం అందించారు. కొండ రెడ్డి గ్రామాలలో పౌష్టిక లోపంతో వచ్చే వ్యాధులను గుర్తించి ఆ ప్రజలకు పౌష్టిక ఆహార కిట్లను సైతం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అందించారు డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు. స్థానిక శాసన సభ్యుల నుండి మంత్రులు ఉన్నత అధికారులతో ఎస్ఎల్ కాంతారావుకి ఉన్న సస్య సంబంధాలను ఆసరాగా చేసుకుని ఈ ప్రాంత ప్రజలకు నిరంతరాయంగా సేవలు అందిస్తూ 80 సంవత్సరాల పైబడిన వయసులో కూడా నిరంతరాయంగా సేవలను కొనసాగిస్తున్న శ్రామికుడు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డిస్టిక్ కోఆర్డినేటర్ కాంతారావుకి వైద్యుల దినోత్సవం సందర్భంగా నవతెలంగాణ శుభాకాంక్షలు తెలియజేస్తుంది.

# ప్రయివేట్ కన్నా ప్రభుత్వా ఆసుపత్రులే ప్రాధాన్యం

- సాధారణ సిబ్బంది నుండి డాక్టర్ల వరకూ
- మెరుగైన వైద్య సేవలకు నిలువెత్తు నిదర్శనం

**నవతెలంగాణ-పాల్వంచ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు మెరుగైన వైద్య సేవలను అందిస్తూ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటున్నాయి. ఈ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్య సిబ్బందే తాము సేవలందిస్తున్న అదే ఆసుపత్రుల్లో చికిత్స పొందడం విశేషంగా నిలుస్తోంది. నర్సింగ్ ఆఫీసర్లు, ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్, ఆఫీస్ సిబ్బంది నుండి డాక్టర్ల వరకు ఇదే తరహాలో తమ ఆసుపత్రుల్లోనే వైద్య సేవలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగులు తమకు లభించే రీయింబర్స్‌మెంట్, హెల్త్ కార్డ్ వంటి సదుపాయాల కారణంగా పెద్ద ప్రైవేట్ ఆసుపత్రులు లేదా కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయించే పరిస్థితి ఉండగా, భద్రాద్రి జిల్లాలో మాత్రం వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో పనిచేసే సిబ్బంది ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. తాము పనిచేస్తున్న ప్రభుత్వ ఆసుపత్రులపైనే నమ్మకం ఉంచుతూ తమకు, తమ కుటుంబ సభ్యులకు అక్కడే చికిత్స చేయించుకుంటున్నారు. ఇటీవల పలువురు మహిళా సిబ్బంది తాము పనిచేస్తున్న ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకుని ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. కొద్ది నెలల క్రితం పాల్వంచ సామాజిక ఆరోగ్య కేంద్రంలో నర్సింగ్ ఆఫీసర్ మమత సిజేరియన్ ద్వారా పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. వారం క్రితం అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రిలో నర్సింగ్ ఆఫీసర్ తగరం గణేష్ తన భార్యకు సుఖప్రసవం నిర్వహించి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. అలాగే ఇల్లందు ఆసుపత్రిలో ఫార్మసిస్ట్‌గా పనిచేస్తున్న రజని సిజేరియన్ ద్వారా ఆడబిడ్డకు జన్మనిచ్చారు. భద్రాచలం ఆసుప్రతిలో పనిచేస్తున్న డాక్టర్ ఆశా పర్వీన్‌కి అదే ఆసుపత్రిలో సుఖప్రసవం జరిగింది. భద్రాచలం నర్సింగ్ సూపరింటెండెంట్ యశోద కూతురికి డెలివరీ తర్వాత పుట్టిన శిశువు వెంటనే ఏడుపు రాకపోతే కొన ఊపిరితో ఉన్న శిశువును సైతం ఆ ఆసుపత్రిలోని పిల్లల ఇంటెన్సివ్ కేర్ యూనిట్లో చికిత్స చేసి ఊపిరి పోసారు. అలాగే గడిచిన ఒక సంవత్సరం కాలంలో పదుల సంఖ్యలో సిబ్బంది భద్రాచలం, మణుగూర్ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగాయి. ప్రసవాలే కాకుండా సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు కంటి ఆపరేషన్లు, ఎముకల ఆపరేషన్లు, గర్భసంచి ఆపరేషన్లు, ఇతర సేవలు సైతం తాము పనిచేస్తున్న ఆసుపత్రులలో చికిత్స పొందారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని, ఆసుపత్రులలో వసతులు వైద్య ప్రమాణాలు గణనీయంగా పెరిగాయని ఈ సంఘటనలు స్పష్టంగా తెలియజేస్తున్నాయని డీసీహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు తెలిపారు. అన్ని ఆసుపత్రుల్లో 24 గంటల వైద్య సేవలు, ఉచిత రక్త పరీక్షలు, టీఫా స్కానింగ్, ఏసీ వార్డులు, పరిశుభ్రమైన వాతావరణం, అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, రోగులకు అనుకూల సౌకర్యాలు, సదుపాయాలు అందుబాటులో ఉండటం వల్ల స్థానికంగానే చికిత్స పొందేలా ఆసుపత్రి ఉద్యోగుల్లో నమ్మకం పెరుగుతోందన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కుటుంబ సభ్యులకు అన్ని రకాలుగా సౌకర్యంగా ఉండటంతో ఉద్యోగులు కూడా తాము పనిచేస్తున్న ఆసుపత్రులకే ప్రాధాన్యం ఇస్తున్నట్లు సిబ్బంది పేర్కొన్నారు. ఉచిత చికిత్సకి కార్పొరేట్ ఆసుపత్రులలో అవకాశాలు ఉన్నప్పటికీ ఉద్యోగులు తాము పనిచేస్తున్న ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వైనం ఇటీవల ఏజెన్సీ ప్రాంతాల్లో మెరుగైన నాణ్యమైన ఆధునిక వైద్య సేవలకు నిదర్శనంగా చెప్పవచ్చు.








## జీర్ణకోశ ఆరోగ్యంపై అవగాహనతో..

# క్యాన్సర్‌ను నివారించవచ్చు

**కలుషిత నీటితో కాలేయ వ్యాధుల ముప్పు**

**ప్రముఖ జీర్ణకోశ వ్యాధి నిపుణులు డాక్టర్ సి.భారవి**

**నవతెలంగాణ-గాంధీచౌక్**



జీర్ణకోశ సంబంధిత వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంపొందితే అనేక వ్యాధులతో పాటు జీర్ణకోశ క్యాన్సర్లను కూడా ప్రారంభ దశలోనే గుర్తించి నివారించే అవకాశం ఉంటుందని ప్రముఖ జీర్ణకోశ వ్యాధి నిపుణులు డాక్టర్ సి.భారవి తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడుతూ జీర్ణకోశ ఆరోగ్యానికి సంబంధించిన పలు సూచనలు చేశారు. పరిశుభ్రమైన ఆహారం, సురక్షితమైన తాగునీరు ఆరోగ్యానికి అత్యంత అవసరమని తెలిపారు. కలుషిత నీటిని తాగడం వల్ల కాలేయానికి హైపటైటిస్-ఏ, హైపటైటిస్-ఈ వంటి వైరల్ కామెర్లు వచ్చే ప్రమాదం ఉందన్నారు. తాగునీటిని తప్పనిసరిగా మరిగించి, చల్లార్చి తీసుకోవడం ఉత్తమమని సూచించారు. మినరల్ వాటర్ లేదా అతిశుద్ధి చేసిన నీరు అన్నీ సందర్భాల్లో ఆరోగ్యానికి మేలు చేస్తాయని భావించడం సరికాదన్నారు. అతిగా శుద్ధి చేసిన నీటిలో శరీరానికి అవసరమైన కొన్ని ఖనిజ లవణాలు తగ్గిపోయే అవకాశం ఉంటుందని తెలిపారు. తగిన ప్రమాణాలతో శుద్ధి చేసిన తాగునీటిని వినియోగించడం మంచిదని సూచించారు. వర్షాకాలం, సీజన్ మార్పుల సమయంలో టైఫాయిడ్, కలరా, డయేరియా వంటి నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు ఎక్కువగా వస్తాయని, కాచి చల్లార్చిన నీటిని తాగడం ద్వారా వీటిని చాలా వరకు నివారించవచ్చని పేర్కొన్నారు. ఆహారనాళం, గాల్‌బ్లాడర్, చిన్నపేగు క్యాన్సర్లను ప్రారంభ దశలో గుర్తిస్తే సమర్థవంతంగా చికిత్స చేయవచ్చని తెలిపారు. ఎండోస్కోపీ, కొలనోస్కోపీ వంటి పరీక్షల ద్వారా ఈ వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించే అవకాశం ఉందన్నారు. ఆకలి తగ్గడం, ఆహారం మింగడానికి ఇబ్బంది, ముద్ద గొంతులో దిగకపోవడం, కొద్దిగా తిన్నా కడుపు నిండిన భావన, తరచూ కడుపునొప్పి, తక్కువ సమయంలో అధిక బరువు తగ్గిపోవడం, మలంలో రక్తం కనిపించడం, తరచూ విరేచనాలు లేదా మలబద్ధకం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. జీర్ణవ్యవస్థలో కాలేయం, పిత్తాశయం, ప్యాంక్రియాస్ కీలకమైన అవయవాలని పేర్కొన్న ఆయన, హైపటైటిస్-బి, హైపటైటిస్-సి వైరస్‌లు ప్రధానంగా రక్తం ద్వారా వ్యాపిస్తాయని తెలిపారు. కలుషిత సూదులు, పరీక్షించని రక్తం ఎక్కించడం వంటి కారణాల వల్ల ఈ వైరస్‌లు సంక్రమించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. హైపటైటిస్-బి నుంచి రక్షణ కోసం చిన్న వయస్సులోనే వ్యాక్సిన్ తీసుకోవడం అత్యంత అవసరమని, ఇప్పటివరకు వ్యాక్సిన్ వేయించుకోని పెద్దలు కూడా వైద్యుల సలహా మేరకు టీకా తీసుకోవాలని డాక్టర్ సి. భారవి సూచించారు.







